Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. సంప్రదించవలసిన

ఫోన్ నెంబర్ : 9398191920.

సంపుటి : 01 సంచిక : 150 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్ ఆదివారం 08-06-2025 పేజీలు :12 వెల :2/-

## బీరప్ప జాతరలో అన్నదానం కోసం తన వంతుగా 25 వేల రూపాయలు అందించిన

# బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు పడమటి అనంత్ రెడ్డి






**సత్యమేవ జయతే- కొండాపూర్ :** కొండాపూర్ మండల పరిధిలోని గిర్మాపూర్‌లో నేడు జరగనున్న బీరప్ప జాతరలో అన్నదానం చేసెందుకు గాను తన వంతు గా సంగారెడ్డి జిల్లాకు చెందిన బి ఆర్ ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు, యువ నాయకుడు జన హృదయ నేత , కొండాపూర్ మండలం గుంతపల్లి గ్రామంలో జన్మించిన ఆ గ్రామ మాజీ సర్పంచ్ కుమారుడు పడమటి అనంత్ రెడ్డి కరోనా కష్టంలో కూడా నేనున్నాను అంటూ మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలకు తనవంతు సేవలు ఎన్నో చేసి , మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ఎవరు చనిపోయిన వారి ఇంటికి వెళ్లి 25వేల రూపాయల వరకు సహాయం అందించి వారి కండగా ఎల్లప్పుడూ నేనుంటాను అంటూ మాట ఇస్తూ, అలాగే శుభకార్యాలకు కూడా ఎప్పటికప్పుడు యాక్టివ్ గా పాల్గొంటూ అందరి మనసులు దోచుకుంటూ నిత్యం సమాజంలో ఎన్నో సేవలు చేస్తూ అందరి దీవెనలు పొందుతూ వృద్ధులకు వికలాంగులకు మీ చేతిలో చేతి కర్ర నై మీకు అండగా ఉంటానంటూ వారికి చేతి కర్రలను అందించిన మనసున్న మహారాజు, ఎవరికి వారి ఆరోగ్యం బాగా లేకున్నా హాస్పిటల్ కి వెళ్లి వారిని పరామర్శించి వారికి తనకు తోచినంత సహాయం డబ్బు రూపంలో అందజేసి వారి ప్రాణాలను కాపాడిన ఒక సూపర్ స్టార్, యువకులకు వినాయక చవితికి యువకులు ఎవరు వినాయక




విగ్రహాలను కొనుక్కోవడానికి వేరే వాళ్ళు ఎవరిని డబ్బులు అడగొద్దు ఇబ్బంది.
కూడా పడవద్దు అని సాక్షాత్తు అనంత పద్మనాభ స్వామి రూపంలో వచ్చి కొండాపూర్ మండల వ్యాప్తంగా ఉన్నటువంటి అన్ని మండపాలకు ఒక్కొక్క గ్రామానికి 10 నుంచి 25 వేల రూపాయల వరకు సుమారు 25 లక్షల వరకు సహాయం అందించిన యంగ్ డైనమిక్ లీడర్, ప్లాస్టిక్ కవర్లు వాడే ప్రకృతికి విఘాతం కలిగించొద్దంటూ గోన సంచులు వాడాలని మండల వ్యాప్తంగా ప్రతి ఇంటికి నాలుగు బ్యాగుల వరకు పంపిణీ చేసిన జ్ఞానశీలి, విద్యార్థులు కాలినడకన బస్సులు సమయంలో లేకపోతె ఆటోలకు వెళ్తున్న విద్యార్థులను పలు గ్రామాలలో గ్రహించి ఆయా గ్రామాలకు విద్యార్థులందరికీ సైకిళ్లను అందజేసి సంగారెడ్డి జిల్లాలోని చరిత్ర తనదైన శైలిలో సృష్టించాడు. ప్రతి గ్రామంలో చెట్ల కింద ప్రశాంతమైన వాతావరణం లో వికలాంగులు గాని వృద్ధులు గాని ఎవరైనా కూర్చున్న విధంగా టేబుల్ లను అనగా బెంచులను ఏర్పాటు చేయించి సుమారు ప్రతి గ్రామానికి 12, 15 ,25 వరకు బెంచ్ లను వేయించాడు. అదేవిధంగా ఏ పేదింటి ఇంట్లో పెళ్లి జరిగిన ఆ పేదింటి కుటుంబానికి పుస్తె మెట్టెలు అందించిన మహర్షి గా సరిలేరు నీకెవ్వరు అంటూ మండలంలో దమ్మున్న లీడర్ గా పేరు తెచ్చుకున్న ఇలాంటి మనసున్న మహారాజుకి సాక్షాత్తు భగవంతుడు రూపంలో మా కొండాపూర్ మండలం కి పడమటి అనంతరెడ్డి గారు ఉండడం మేం చేసుకున్న అదృష్టం అంటూ కొండాపూర్ మండల వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రామాల్లో ప్రజలు అతని ఎప్పటికీ గుర్తు చేసుకుంటూనే ఉంటారు. అయితే ఈరోజు గిర్మాపూర్ గ్రామంలో బీరప్ప జాతరకు మరొకసారి తన వంతుగా జాతరలో అన్నదానం కోసం 25 వేల రూపాయలు అందజేయడం జరిగింది. నీ మనసున్న మహారాజును యువకులకు మాస్ మహారాజును చేసిన ఈ యువ నాయకుడిని ఆ దేవుడు తనని తన కుటుంబాన్నిచల్లగా చూడాలని కొండాపూర్ మండల ప్రజలు మరియు మా సత్యమేవ జయతే దినపత్రిక యంత్రంగం తరఫున ఆ భగవంతుడిని కోరుకుంటున్నాం. సత్యమేవ జయతే, ధర్మం నిలబడాలి సత్యం గెలవాలి సత్యం మాత్రమే గెలవాలి జైహింద్. మళ్లీ ప్రతి సంక్రాంతి పండుగకు తన సొంత గ్రామంలో ప్రతి కుటుంబం ఎవరూ కూడా ఇబ్బంది పడకూడదని ప్రతి గడపగడపకు ఒక కిలో మటన్ మళ్లీ మూడు నెలలకు సరిపడా నిత్యవసర సరుకులు కూడా అందించిన దానశీలి పిడుగుపాటుతో కొండాపూర్ మండలంలో ఎక్కడ ఏ గ్రామంలో అయినా పశువులు గాని మరణిస్తే వారి కుటుంబానికి వెళ్లి 30 నుంచి 50 వేల వరకు వారికి ఆర్థిక భరోసా అందించిన త్యాగశీలి.

# నేడే విస్తరణ?

- మాదిగ, మాల, బిసి సామాజిక వర్గాలకు బెర్తులు దాదాపు ఖరారు
- వాకిటి శ్రీహరి,వివేక్ వెంకటస్వామిలతోపాటు కవ్వంపల్లి సత్యనారాయణ లేదా అడ్లూరి లక్ష్మణ్‌లలోఒకరికి ఛాన్స్
- సుదర్శన్‌రెడ్డి కోసం జోరుగా లాబీయింగ్
- గడ్డం ప్రసాద్‌ను కేబినెట్‌లోకి తీసుకుంటే వివేక్‌కు స్పీకర్ పదవి?
- ఆశావహుల్లో ఒకరికి డిప్యూటీ స్పీకర్ పదవిదక్కే అవకాశం
- రాజ్‌భవన్‌కు సమాచారం
- ఢిల్లీ పర్యటనలో ఉన్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ
- నేడు హైదరాబాద్ రాక విస్తరణలో తమకు అవకాశం ఇవ్వాలని
- ముఖ్యమంత్రి రేవంత్‌ను కలిసిన మాదిగ సామాజికవర్గ ఎంఎల్‌ఏలు

హైదరాబాద్ : మంత్రివర్గ విస్తరణకు కాంగ్రెస్ అధిష్టానం నుంచి ఎట్టకేలకు గ్రీన్ సిగ్నల్ రావడంతో ప్రమాణ స్వీకార కార్యక్రమం జరగనున్నట్లు అధికార పార్టీ వర్గాల్లో ఒక్కసారిగా గుప్పుమంది. మంత్రివర్గంలో తమ వర్గం నుంచి కూడా అవకాశం కల్పించాలని శనివారం సాయంత్రం ఆరుగురు మాదిగ సామాజిక వర్గం ఎమ్మెల్యేలు హడావుడిగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి తమకు అవకాశం ఇ వ్వాలని కోరడంతో ఈ ప్రచారానికి బలం చేకూరినట్లయింది. అయితే గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రస్తుతం ఢిల్లీ పర్యటనలో ఉన్నారు. విస్తరణపై రాష్ట్ర ప్రభుత్వం గవర్నర్‌కు సమాచారం ఇచ్చినట్లు తెలిసింది. గవర్నర్ నుంచి ఇంకా ఎలాంటి సమాచారం రాకపోవడంతో ఆయన స్పందన కోసం ప్రభుత్వం వేచి చూస్తున్నట్లు అధికార వ ర్గాల సమాచారం. ఇలా ఉండగా ఆదివారం ఉదయం గ వర్నర్ హైదరాబాద్‌కు చేరుకోనున్నట్లు రాజ్‌భవన్ వ ర్గాలు వెల్లడించాయి.



శనివారం రాత్రికి కానీ, ఆదివారం ఉదయం కానీ గవర్నర్ నుంచి అపాయింట్‌మెంట్ లభించిన వెంటనే ప్రమాణ స్వీకారానికి ముహూర్తం ఖరారవుతుందని అధికార పార్టీకి చెందిన కీలక నేత ఒకరు అ భిప్రాయపడ్డారు. మంత్రివర్గ విస్తరణలో ఈసారి ము గ్గురు లేదా నలుగురికి అవకాశం కల్పించేందుకు అధిష్టానం గ్రీన్‌సిగ్నల్ ఇ చ్చినట్లు అధికార పార్టీ వర్గాల స మాచారం. ప్రస్తుతం మంత్రివర్గంలో ఆరు ఖాళీలు ఉం డగా మూడు, లేక నా లుగు పదవులు భర్తీ చేసి రెండింటిని పెండింగ్‌లో పెట్టాల్సిందిగా అధిష్టానం సూచించిన ట్లు సమాచారం. ఈ మే రకు ముగ్గురికి అవకాశం కల్పిం చే పక్షంలో బీసీ, మా దిగ, మాల సామాజిక వర్గాల నుంచి ఒక్కొక్కరి చొప్పున అవకాశం దక్కనుంది. వీరిలో బీసీ సామాజిక

మిగితా 2లో



## ఐదేళ్లలో ఎత్తిపోసింది

# 162 టిఎంసిలే

- అందులో 63 టిఎంసిలు మళ్లీ సముద్రంలోకి వదిలిపెట్టారు
- మిగతా 99 టిఎంసిలతో 22 లక్షల ఎకరాలకు నీళ్లు ఎలా ఇచ్చారో హరీశ్‌రావు చెప్పాలి
- బిఆర్ఎస్ కమీషన్ల కక్కుర్తి వల్లేకాళేశ్వరానికి తీరని నష్టం
- మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ధ్వజం

**హైదరాబాద్ :** నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణంలో బిఆర్ఎస్ ప్రభుత్వం తీసుకున్న తప్పుడు నిర్ణయాలు, కమిషన్ల కక్కుర్తితో తెలంగాణకు శాశ్వత నష్టం జరిగిందని నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్ రెడ్డి మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై బిఆర్ఎస్ ఎమ్మెల్యే టి.హరీష్‌రావు అవాస్తవిక ప్రచారం చేస్తున్నారని మంత్రి ఉత్తమ్ తీవ్రస్థాయిలో స్పందించారు. ప్రధానంగా కాళేశ్వరం ప్రాజెక్టపై బిఆర్ఎస్ ప్రచారానికి అంశాలవారీగా కౌంటర్ ఇచ్చారు.ఐదేళ్ళలో మేడిగడ్డలో ఎత్తిపోసిన నీళ్లు 162 టిఎంసీలేనని మంత్రి ఉత్తమ్ తెలిపారు. కాళేశ్వరం ప్రా జెక్టుకు మేడిగడ్డ గుండెకాయ అని చెప్పింది మీరేనని, ఆ బ్యారేజి నుంచి ఎత్తిపోసిన నీరే కాళేశ్వరం నీటిగా పరిగణలోకి తీసుకోవాల్సి ఉంటుందన్నారు. 2019లో

మిగతా 2లో

# నేడే విస్తరణ?

వర్గం నుంచి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, మాల సామాజిక వర్గం నుంచి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి, మాదిగ సామాజిక వర్గం నుంచి ఉమ్మడి కరీంనగర్ జిల్లా మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ లేక ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ పేర్లు దాదాపు ఖరారయినట్లు తెలిసింది. ప్రస్తుతానికి మాత్రం రెడ్డి సామాజిక వర్గానికి మంత్రి పదవి ఇచ్చే అంశంపై ఏకాభిప్రాయం కుదరక పోవడంతో మరి కొంతకాలం పెండింగ్‌లో ఉంచాలని భావిస్తున్నట్లు తెలిసింది. అయితే ఈ సామాజిక వర్గం నుంచి మొదటి నుంచి మంత్రి వర్గం రేసులో ముందంజలో ఉన్న ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు చెందిన సీనియర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి పేరు ఈ జాబితాలో చేర్చే పక్షంలో నలుగురికి స్థానం లభించనుంది. చివరి నిమిషంలో మంత్రివర్గ విస్తరణలో సుదర్శన్‌రెడ్డి పేరు చేర్చడానికి ఢిల్లీ స్థాయిలో పెద్ద ఎత్తున లాబీయింగ్ జరుగుతున్నట్లు సమాచారం. ఇదే సామాజిక వర్గం నుంచి మంత్రి పదవులను ఆశిస్తున్న వారిలో నల్గొండ జిల్లాకు చెందిన కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు చెందిన మల్‌రెడ్డి రంగారెడ్డి కూడా తమ ప్రయత్నాలను ముమ్మరం చేసినట్లు సమాచారం. అయితే ఇప్పటికే రెడ్డి సామాజిక వర్గం నుంచి ముఖ్యమంత్రితో పాటు నలుగురు ఉండడంతో వీరిలో మరొకరికి అవకాశం దక్కుతుందా ? లేదా ? అనేది చర్చనీయాంశంగా మారింది. అయితే మంత్రి పదవులను ఆశిస్తున్న ముఖ్యుల్లో ఒకరికి డిప్యూటీ స్పీకర్ పదవికి ఒప్పించేందుకు అధిష్టానం పెద్దలు ముఖ్యమంత్రి ద్వారా సమాలోచనలు జరుపుతున్నట్లు తెలిసింది. ఇదిలా ఉండగా డిప్యూటీ స్పీకర్ పదవికి వివేక్ వెంకటస్వామిని ప్రతిపాదించగా ఆయన తిరస్కరించినట్లు సమాచారం. దీంతో ఆయనకు స్పీకర్ పదవి ఇచ్చి ఆ స్థానంలో ఉన్న గడ్డం ప్రసాద్ కుమార్‌ను మంత్రి వర్గంలోకి తీసుకునే అవకాశం కూడా లేకపోలేదని అధికార పార్టీ వర్గాల్లో జోరుగా చర్చ జరుగుతోంది.

# ఐదేళ్లలో ఎత్తిపోసింది 162 టిఎంసిలే

బ్యారేజి నిర్మాణం పూర్తి అయ్యింది, 2019-20 సంవత్సరంలో 61 టిఎంసిలు, 2020-21 సంవత్సరంలో 31.82 టిఎంసిలు, 2021-22 సంవత్సరంలో 33 టిఎంసిలు, 2022-23 సంవత్సరంలో 25.97 టిఎంసిలు, 2023-24 సంవత్సరంలో 8.91 టిఎంసిల నీరు కలిపి 162 టిఎంసిలు మేడిగడ్డ నుంచి ఎత్తిపోశారని తెలిపా రు. ఇందులో మళ్ళీ వరదలు రాగానే స ముద్రంలోకి వదిలిని నీరు 63 టిఎంసిలు కాగా, ఐదేళ్ళలో 99 టిఎంసీలతో 22 లక్షల ఎకరాలకు నీళ్లు ఎలా ఇచ్చారో చెప్పాలని మంత్రి ఉత్తమ్ ప్రశ్నించారు.

2022 జులైలో వరదలకు సిరిపురం(అన్నారం) పంప్‌హౌస్ నీట మునిగింది. అదే సంవత్సరం కన్నెపల్లి(మేడిగడ్డ) పంప్ హౌస్ బ్రెస్ట్ వాల్ కూలి పంప్‌హౌస్‌లోని మోటార్లన్నీ దెబ్బతిన్నాయని, ఆ సంవత్సరం 25 టిఎంసిలే నీటిని ఎత్తిపోశారని తెలిపారు. 2023 అక్టోబర్ 21వ తేదీన మేడిగడ్డ బ్యారేజి కుంగిందని తెలిపారు.బ్యారేజీలు నీటి మళ్లింపు కోసమే కట్టేది. ఫరక్కా బ్యారేజి కట్టింది నీటి మళ్ళింపు కోసమే రాక్ (రాతి) పునాది వల్లే ఆ బ్యారేజి మనగడ సాగిస్తోందన్నారు. 1975లో ఫరక్కా బ్యారేజి కట్టినా ఇప్పటికీ చెక్కు చెదరలేదని, మేడిగడ్డ, అన్నారం, సుం దిళ్ల బ్యారేజిలు ప్రతిపాదించింది బిఆర్ఎస్ హ యాంలోనే, నిర్మాణం జరిగింది కూడా బిఆర్ఎస్ హాయంలోనే, మేడిగడ్డ కుంగింది కూడా బిఆర్ఎస్ హాయంలోనే అని గుర్తుచేశారు. ఫరక్కా బ్యారేజిని నీటి మళ్ళింపు కోసం కడితే కాళేశ్వరం బ్యారేజిలు కట్టింది నిధుల మళ్లింపు కోసం అని, కెసిఆర్ కుటుంబం అవినీతికి కాళేశ్వరం బ్యారేజిలే ప్రత్యక్ష సాక్ష్యం అని మంత్రి ఉత్తమ్ వివరించారు.

తుమ్మిడి హట్టి వద్ద బ్యారేజిని కడతామని మహారాష్ట్రతో ఒప్పందం చేసుకుని ఎనుగులతో ర్యాలీలు తీయలేదా..? బ్యారేజి కట్టకుండా ఎందుకు పక్కన పెట్టారు ? తుమ్మిడిహట్టి కడితే కాంగ్రెస్ పార్టీకి పేరు వస్తుందని, మీకు పైసలు రావనే ప్రధాన కారణ కాదా అని మంత్రి ఉత్తమ్ ప్రశ్నించారు. తుమ్మిడిహట్టి నుంచి ఎల్లంపల్లి దాకా నీటిని గ్రావిటీతో తరలించడానికి వంద కిలోమీటర్ల ఓపెన్ కెనాల్ నిర్మాణం జరిగింది. తుమ్మిడిహట్టి బ్యారేజి కడితే వంద కిలోమీటర్ల దాకా గ్రావిటీతో నీళ్లు వచ్చేది. మేడిగడ్డ వల్ల వంద కిలోమీటర్ల కిందికి వెళ్లి నీటిని ఎత్తిపోయడం, వరదలు రాగానే మళ్లీ నీటిని సముద్రంలోకి వదిలేదయం కాళేశ్వరం ఎత్తిపోతల పథకం కాదు.. తిప్పి పోతల పథకం అని విమర్శించారు.

ఐదేళ్లలో 162 టిఎంసి నీటిని ఎత్తిపోసి 62 టిఎంసిలను తిరిగి సముద్రంలోకి వదిలేయడానికి కట్టిన పథకం అని ఎద్దేవచేశారు.శ్రీరాంసాగర్, శ్రీపాద ఎల్లంపల్లి, లోయర్ మా నేరు, అప్పర్ మానేరు, సింగూరు రిజర్వాయర్లు మీ హాయంలోనే కట్టలేదు. ఆ ప్రాఎక్టులు కట్టింది కాంగ్రెస్ పార్టీ అని మంత్రి ఉత్తమ్ తెలిపారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడే నాటికి ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు కింద రూ.6,156 కోట్లను వెచ్చించడం జరిగిందని, 2016 నాటికి రూ.11,679 కోట్లను వెచ్చించారని తెలిపారు.కాళేశ్వరం బ్యారేజి వైఫల్యానికి ప్రధాన కారకులు కెసిఆర్, హరీష్‌రావులేనని మంత్రి ఉత్తమ్ ఆరోపించారు. నీటిపారుదల శాఖ మంత్రిగా ఉండి నాసిరకం పనులు చేపట్టి, ప్రజాధనం దుర్వినియోగం చేసినందుకు ప్రజలకు భేషరతుగా క్షమాపణ చెప్పాల్సిందిపోయి ఎదురుదాడిగి దిగడం అవివేకమన్నారు. మీ కమీషన్ల కక్కుర్తికి కాళేశ్వరం ప్రాజెక్టు బలయిందన్నారు. తుమ్మిడిహట్టి వద్ద నీటి లభ్యత లేదని ఏరోజు కూడా సిడబ్లుసి చెప్పలేదని, పైసల కక్కుర్తి కోసమే తుమ్మిడిహట్టి నుంచి మేడిగడ్డకు ప్రాజెక్టును మార్చారని మంత్రి ఉత్తమ్ ఆరోపించారు. తుమ్మిడిహట్టి వద్ద బ్యారేజి ప్రాజెక్టు రూ.38వేల కోట్లతో పూర్తి అయితే ఇప్పటికే తమ్మిడిహట్టి నుంచి చేవెళ్ల దాకా 17 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టుకు నీరు అందేదన్నారు.

దాదాపు రూ.62వేల కోట్లు ఆదా అయ్యేవని, వాటితో పాలమూరు రంగారెడ్డి, కల్వకుర్తి, నెట్టంపాడు, భీమా, ఎస్ఎల్‌బిసజి, డిండి, సీతారామ ప్రాజెక్టు, దేవాదుల ప్రాజెక్టు, ఇందిరమ్మ ఫ్లడ్ ఫ్లో కెనాల్ పూర్తి అయ్యేవన్నారు.

బిఆర్ఎస్ తప్పుడు నిర్ణయాలు, కక్కుర్తి వల్ల తెలంగాణ రాష్ట్రానికి, రైతాంగానికి శాశ్వత నష్టం వాటిల్లిందని, ప్రజలపై ఏటా రూ.16వేల కోట్ల వడ్డీల భారం పడుతుందని, బిఆర్ఎస్ కట్టిన కాళేశ్వరం అన్ని పంపులు నడిచినప్పుడు విద్యుత్ భారమే ఏడాదికి రూ.10వేల కోట్లు అయ్యేవని, అన్ని విధాలుగా మీ తప్పుడు నిర్ణయాలకు తెలంగాణపై ఆర్థిక భారం శాశ్వతంగా నిలిచిపోయిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు.

# కాళేశ్వరంపై సిబిఐ దర్యాప్తు జరగాలి:మంత్రి కిషన్ రెడ్డి

చిట్ చాట్‌లో మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టుపై జరిగిన అవినీతి, నిర్మాణ లోపాలపై విచారణ చేపట్టిన జస్టిస్ ఘోష్ కమిషన్ ముందు మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్ తనకు తెలిసిందే చెప్పారని అన్నారు. కమిషన్ ముందు ఏదైతే చెప్పారో, బయట కూడా ఈటల ఒకటే చెప్పారని తెలిపారు. కేసీఆర్ మీద చర్యలు తీసుకోవాలని ఈటెల చెప్పినట్లు కిషన్‌రెడ్డి వెల్లడించారు.

తప్పు చేయలేదు కాబట్టే ఈటల రాజేందర్ కాళేశ్వరం కమిషన్ ఎదుట విచారణకు హాజరు అయ్యారని తెలిపారు. చిత్తశుద్ధి ఉంటే కేసీఆర్ విచారణకు హాజరై చూపించాలని సవాల్ చేశారు. కేవలం మాజీ ఆర్థికమంత్రిగానే ఈటల విచారణకు వెళ్లారని అన్నారు. విచారణలో బీజేపీ స్టాండ్ ఏమిటని కమిషన్ అడగలేదని, అడగదు కూడా అని చెప్పారు. బీఆర్ఎస్ హయాంలో ఏం జరిగిందో ఈటల కమిషన్ ముందు వివరించారని కిషన్‌రెడ్డి తెలిపారు. ఎన్నికలకు ముందు ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు రేవంత్ రెడ్డి అవినీతికి పాల్పడిన మంత్రులు, ఎమ్మెల్యేలను వదిలేది లేదని చెప్పారని గుర్తు చేశారు. మరి ఇప్పుడు అధికారంలోకి వచ్చాక కాళేశ్వరం సహా ఇతర అన్ని ఆర్థిక అవకతవకలు, కుంభకోణాలపై ఏం చర్యలు తీసుకున్నారని ప్రశ్నించారు. ఎవరిపై చర్యలు తీసుకున్నారో వెల్లడించాలని డిమాండ్ చేశారు. కాగా తుమ్మల నాగేశ్వర రావు ఆల్ పార్టీ మంత్రి అని చెప్పారు. టీడీపీ హయాంలో, బీఆర్ఎస్ హయాంలో, ఇప్పుడు కాంగ్రెస్ హయాంలోనూ మంత్రిగా పనిచేస్తున్నారని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు.

**ఈవీఎంల ట్యాంపరింగ్ జరిగితే తెలంగాణలో కాంగ్రెస్ ఎలా గెలిచింది.**

గత ఎన్నికల్లో ఈవీఎంల ట్యాంపరింగ్ చేసి ఎన్డీఏ పక్షం అధికారంలోకి వచ్చిందని ఏఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఈవీఎంల ట్యాంపరింగ్ జరిగింది నిజమైతే తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఎలా గెలిచిందని ప్రశ్నించారు. ఎన్డీఏ 11 సంవత్సరాల పాలనపై కాంగ్రెస్ విమర్శలు చేస్తోందని ఆరోపించారు. ఆ విమర్శలను తిప్పికొట్టాల్సిన అవసరం ఉందని అన్నారు. రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా ఈ సారి శాసనసభపై ఎగిరేది బిజెపి జెండానే అని కిషన్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. పాకిస్థాన్ ఉగ్రవాదుల చేతుల్లో వందల మంది చనిపోతే కాంగ్రెస్ ఏనాడు స్పందించలేదని, కానీ ఇప్పుడు ఈ అంశంపై విమర్శలు చేస్తున్నారని తప్పుపట్టారు. పాకిస్తాన్ సైన్యం మన దేశ సైనికులను చంపితే ఉగ్రవాద స్థావరాలను సర్జికల్ స్ట్రైక్ పేరుతో ధ్వంసం చేశామని తెలిపారు. అలాగే పహల్గాంలో ఉగ్రవాదులు టూరిస్టులని చంపితే ఆపరేషన్ సింధూర్ పేరుతో దాడులు చేశామని చెప్పారు. రాహుల్ గాంధీకి దమ్ముంటే తమను విమర్శించాలని, సైనికులని కాదని కిషన్‌రెడ్డి హితవు పలికారు.

**అసలైన వార్ చేస్తోంది బీజేపీ సోషల్ మీడియానే**

ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్రంలోని ఎన్‌డిఏ ప్రభుత్వం దేశాన్ని అద్భుతమైన ప్రగతిలో నడిపిస్తోందని, ఎన్నో పథకాలను అమలు చేస్తోందని కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి అన్నారు. ప్రధాని మోడీ చేపట్టిన కార్యక్రమాలను ప్రసార మాధ్యమాల ద్వారా ప్రజలకు వివరించాలని, వ్యతిరేక ప్రచారాలను ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలని ఆయన బిజెపి సోషల్ మీడియా బృందానికి పిలుపునిచ్చారు.

బిజెపి రాష్ట్ర కార్యాలయంలో శనివారం నిర్వహించిన ‘ బిజెపి సోషల్ మీడియా వర్క్ షాప్’లో ముఖ్య అతిథిగా పాల్గొన్న కిషన్‌రెడ్డి మాట్లాడుతూ అసలైన వార్ చేస్తోంది బిజెపి సోషల్ మీడియానేనని అభినందించారు. బీజేపీ సోషల్ మీడియా పనితీరు చాలా బాగుందని కిషన్ రెడ్డి ప్రశంసించారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు ప్రజలకు ఇచ్చినా హామీలను అమలు చేయడంలో విఫలమయ్యాయని ఆయన విమర్శించారు.

దేశంలో గత 11 ఏళ్లుగా సుపరిపాలన సాగుతోందని, అందుకే యావత్ ప్రపంచం భారత్ వైపు చూస్తోందని అన్నారు. తెలంగాణకు కేంద్రం అన్ని రంగాల్లో నిధులిచ్చిందని తెలిపారు. ఈ విషయంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రోజుకో రకంగా బుకాయిస్తోందని విమర్శించారు.

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నిక అతి త్వరలో ఉంటుందని అన్నారు. సేవ్ తెలంగాణ నినాదంతో తాము ముందుకు వెళ్లబోతున్నట్లు చెప్పారు. వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో మేయర్ పీఠం దక్కించుకోవడమే తమ లక్ష్యమన్నారు. రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రావాలని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణను రక్షించే పార్టీ బీజేపీయేనని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లాల అధ్యక్షులు, ముఖ్య నేతలు తదితరులు పాల్గొన్నారు.

# కుంగితే కూలినట్లా?

**హైదరాబాద్ :** కాళేశ్వరం ప్రాజెక్టుతోనే తెలంగాణ సస్యశ్యామలం అవుతుందని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎంఎల్ఎ హరీష్‌రావు వ్యాఖ్యానించారు. తమ రాజకీయాల కంటే రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యమన్నారు. కానీ కాంగ్రెస్‌కు రాష్ట్ర ప్రయోజనాల కంటే..రాజకీయ ప్రయోజనాలే ముఖ్యమని విమర్శించారు. కాళేశ్వరం కూ లిందంటూ కాంగ్రెస్ దుష్ప్రచార చే స్తోందని మండిపడ్డారు. కాళేశ్వరం కమిషన్ నో టీసులు, ప్రాజెక్టులపై విపక్షాల విమర్శల నేపథ్యంలో మాజీ నీటి పారుదల శాఖ మంత్రి, బిఆర్ఎస్ ఎంఎల్ఎ హరీష్‌రావు తెలంగాణ భవన్‌లో శనివారం కాళేశ్వరం ప్రాజెక్టుపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ, కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రజలకు వాస్తవాలు తెలియాలని అన్నారు. కాళేశ్వరం అంటే 3 బ్యారేజీలు, 15 రిజర్వాయర్లు, 19 సబ్ స్టేషన్లు, 21 పంప్‌హౌస్‌లు, 203 కి.మీ. సొరంగాలు, 1531 కిలోమీటర్ల గ్రావిటీ కాల్వలు, 98 కిలోమీటర్ల ప్రెజర్ మెయిన్స్.. 141 టిఎంసిల స్టోరేజ్ కెపాసిటీ, 530 మీటర్ల ఎత్తు ఎత్తిపోతలు అని వివరించారు.

కాళేశ్వరం ద్వారా 240 టిఎంసిల నీటి వినియోగం జరుగుతోందని స్పష్టం చేశారు. మేడిగడ్డలో రెండు పిల్లర్లు మాత్రమే కుంగాయని, అంతమాత్రాన మొత్తం ప్రాజెక్టు కూలినట్లు చెబుతూ అసత్య ప్రచారం చేస్తున్నారని విరుచుకుపడ్డారు. పిల్లర్ కుంగితే 2 రోజుల్లో ఎన్‌డిఎస్‌ఎ వచ్చిందని.. మూడు రోజుల్లోనే నివేదిక ఇచ్చిందని వెల్లడించారు. కాళేశ్వరంపై కాంగ్రెస్ దుష్ప్రచారాన్ని పటాపంచలు చేస్తామని చెప్పారు. కాళేశ్వరం లేకుండా యాసంగిలో పంటలు పండాయని ప్రభుత్వం అసత్య ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. కాళేశ్వరం వల్లనే యాసంగిలోనూ పంటలు పండాయని ఉద్ఘాటించారు. ఈ ప్రాజెక్టుకు 3 వనరుల ద్వారా నీటి లభ్యత ఉందని, ఆ నీటితో వేలాది చెరువులు నింపొచ్చు అని పేర్కొన్నారు. మేడిగడ్డ నుంచి మల్లన్న సాగర్ వరకు నిర్మించినవన్నీ వాడకంలోనే ఉన్నాయని తెలిపారు. కాళేశ్వరం కింద కాలువ ద్వారానే 90 వేల ఎకరాలకు నీరు అందించొచ్చని అన్నారు. 2014లో తెలంగాణలో కోటి 31 లక్షల 34 వేల ఎకరాల సాగు విస్తీర్ణం ఉంటే, 2023 నాటికి కాళేశ్వరం ద్వారా సాగు విస్తీర్ణం 2 కోట్ల 20 లక్షల ఎకరాలకు చేరిందని తెలిపారు.

**వాప్కోస్ ఎంపిక చేసిన స్థలమే మేడిగడ్డ...** ప్రాణహిత- చేవేళ్ల ప్రాజెక్టుకు కాంగ్రెస్ ప్రభుత్వం నాలుగేళ్లలో అనుమతులు కూడా సాధించలేదని హరీష్ రావు విమర్శించారు. తమ్మిడిహట్టి వద్ద సరైన నీటి లభ్యత లేకపోవటం, ప్రాజెక్టుకు మహారాష్ట్ర ఒప్పుకోకపోవటం వల్లనే కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ ప్రాంతాన్ని మేడిగడ్డకు మార్చామని తెలిపారు. తమ్మిడిహట్టి వద్ద ప్రతిపాదించిన బ్యారేజీ నిర్మాణం కోసం ప్రభుత్వ పరంగా, రాజకీయంగా అన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ అవేమి ఫలించకపోవడంతో ప్రత్యామ్నాయ స్థలం కోసం ఆలోచన చేశామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సంస్థ వాప్కోస్ ఎంపిక చేసిన స్థలమే మేడిగడ్డ అని పేర్కొన్నారు. అంతర్రాష్ట్ర సమస్యలు ఉన్నచోట ప్రాణహిత- చేవెళ్ల ప్రాజెక్టును నాటి కాంగ్రెస్ సర్కారు డిజైన్ చేసిందని, కాళేశ్వరం ప్రాజెక్టుకు మహారాష్ట్ర అభ్యంతరం చెప్పకుండా చర్చలు జరిపినట్లు వెల్లడించారు. భూము ల ధరలు పెరగడం, పరిహారం పెంపు వల్ల కాళేశ్వరం ప్రాజెక్టు అంచనా వ్యయం రూ.80 వేల కోట్ల నుంచి రూ.94 వేల కోట్లకు పెరిగిందని వివరించారు. కానీ కాంగ్రెస్ పార్టీ కక్షపూరితంగానే తమపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నాయని మండిపడ్డారు. అన్ని అనుమతులతోనే కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించామని చెప్పారు. రూ.లక్ష కోట్ల అవినీతి జరిగిందని కాంగ్రెస్ అసత్య ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. రూ.94 వేల కోట్లు ఖర్చు అయిన ప్రాజెక్టుకు రూ.లక్ష కోట్ల అవినీతి ఎలా అవుతుందని సిఎం రేవంత్‌రెడ్డికి పిల్లనిచ్చిన మామ సూదిని పద్మారెడ్డి చెప్పిన మాటలకు సంబంధించిన వీడియోను ప్రదర్శిస్తూ వివరించారు. ఇప్పుడు దుష్ప్రచారం చేస్తున్న ప్రతిపక్ష నాయకులే తెలంగాణ నీళ్ల కష్టాలు కాళేశ్వరం ద్వారానే తీరాయని గతంలో కొనియాడారని గుర్తు చేశారు.

**కాళేశ్వరం నీరు ద్వారా పంటలను కాపాడింది కెసిఆరే..** కాళేశ్వరం నీరు ద్వారా పంటలను కాపాడింది మాజీ సిఎం కెసిఆరే అని హరీష్‌రావు ఉద్ఘాటించారు. రాష్ట్ర విభజన సమయంలో తెలంగాణకు గోదావరి జలాల్లో 940 టిఎంసిలు కేటాయించారని, తెలంగాణ గోదావరి జలాలను ఏనాడూ 400 టిఎంసిలకు మించి వాడుకోలేదని చెప్పారు. 2007లో ప్రాణహిత- చేవెళ్లకు శంకుస్థాపన జరిగిందని గుర్తుచేశారు. తెలంగాణ ఏర్పడక ముందు గోదావరి జలాల సద్వినియోగానికి ఎవరూ కృషి చేయలేదని అన్నారు. గోదావరి నది 1465 కిలోమీటర్లు ప్రవహిస్తుంటే, అందులో 750 కిలోమీటర్లు తెలంగాణలోనే ప్రవహిస్తున్నదని, ఉమ్మడి ఎపి రాష్ట్రంలో 1480 టిఎంసిల కేటాయింపులుంటే, తెలంగాణ వాటా 969 టిఎంసిలు అని చెప్పారు. కానీ, వాస్తవంగా అందులో తెలంగాణ వాడకం ఏనాడూ 400 టిఎంసిలు మించలేదని తెలిపారు. 2014 వరకు తెలంగాణలో గోదావరిపై కట్టిన ప్రాజెక్టులు ఎస్సారెస్పీ, దేవాదుల మాత్రమే అని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమం ఉప్పెనలా వస్తే, తలొగ్గిన కాంగ్రెస్ ప్రభుత్వం.. తుమ్మిడిహెట్టి వద్ద ప్రాణహిత - చేవెళ్ల ప్రాజెక్టుకు రూపకల్పన చేసిందని గుర్తు చేశారు. ప్రాణహిత-చేవెళ్ల నీటి నిల్వ సామర్థ్యం కేవలం 11 టిఎంసిలు మాత్రమే అని, కాళేశ్వరం ప్రాజెక్టు నీటి నిల్వ సామర్థ్యం 141 టిఎంసిలు అని తెలిపారు. రెండింటి మధ్య ఎంత తేడా.. 2014 వరకు కాంగ్రెస్ నాయకులు సర్వే, మొబిలైజేషన్ అడ్వాన్సుల కింద రూ.2328 కోట్లు కాంట్రాక్టర్లకు ఇస్తే, పనులు జరగనేలేదని విమర్శించారు. ఇందులో తట్టెడు మట్టి కూడా ఎత్తకుండా మొబిలైజేషన్ అడ్వాన్సుల పేరిట రూ.1052 కోట్లు కాంగ్రెస్ ప్రభుత్వం స్వాహా చేసిందని స్వయంగా కాగ్ తన రిపోర్టులో వెల్లడించిందని తెలిపారు.

**ఏడేండ్లలో ప్రాణహిత చేవెళ్లకు కాంగ్రెస్ ఒక్క అనుమతి సాధించలేదు...** ప్రాణహిత -చేవెళ్ల ప్రాజెక్టు నాలుగేళ్లలో ఆ ప్రాజెక్టు పూర్తి చేస్తామని అప్పటి కాంగ్రెస్ నాయకులు ప్రగల్భాలు పలికారని.. కనీసం ప్రాజెక్టు అనుమతులు కూడా తీసుకురాలేదని హరీష్‌రావు విమర్శించారు. కేంద్రంలో, మహారాష్ట్రలో, ఎపిలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండి కూడా ఏడేండ్లలో ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టుకు ఒక్క అనుమతి సాధించలేదని చెప్పారు. కానీ కెసిఆర్ ప్రభుత్వం ఒకే ఏడాదిలో కాళేశ్వరం ప్రాజెక్టుకు అవసరమైన అన్ని అనుమతులు సాధించిందని తెలిపారు. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు నిర్మాణం ప్రారంభించకుండానే.. కాల్వల తవ్వకం పనులు చేపట్టారని తెలిపారు. ప్రాణహిత %-% చేవెళ్ల ప్రాజెక్టు ద్వారా కేవలం 11 టిఎంసిల నీటి మాత్రమే నిల్వ చేసే అవకాశం ఉండేదని, కానీ కెసిఆర్ ముందుచూపుతో కాళేశ్వరం ద్వారా 141 టిఎంసిల నీరు నిల్వ ఉండేలా 16 రిజర్వాయర్ల నిర్మాణం జరిగిందని తెలిపారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల, మేడారం, మల్కపేట, అనంతగిరి, రంగనాయక సాగర్, మల్లన్న సాగర్, కొండ పోచమ్మ సాగర్, బస్వాపూర్, గంధమల్ల, కొండం చెరువు, భూంపల్లి, మోతె, ధర్మారావుపేట, కాటేవాడి, ముద్దోజివాడి, తిమ్మక్కపల్లి రిజర్వాయర్లలో 141 నీటి నిల్వ సామర్థ్యం ఉందని తెలిపారు. ఒక్క మల్లన్న సాగర్‌లోనే 50 టిఎంసిల నీటి నిల్వ ఉంటుందని చెప్పారు. ఎస్సారెస్పీకి నీళ్లు రానప్పుడు, కడెం నిండకుండా ఎల్లంపల్లికి కూడా నీళ్లు రానపుడు, మేడిగడ్డలో నీళ్లు ఉంటాయని, ఎక్కడా నీళ్లు లేనపుడు కూడా నీళ్లు లభ్యమయ్యే పాయింట్ మేడిగడ్డ అని పేర్కొన్నారు.

**కాళేశ్వరం ప్రాజెక్టు రాష్ట్రానికి కల్పతరువు..** కాళేశ్వరం ప్రాజెక్టు రాష్ట్రానికి కల్పతరువని హరీష్ రావు వ్యాఖ్యానించారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా మొత్తం 20 లక్షల 33 వేల 572 ఎకరాలకు సాగునీరు అందిస్తే, ఒక్క ఎకరాకు నీళ్లు ఇవ్వలేదని కాంగ్రెస్ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. కాళేశ్వరం కింద ఒక్క ఎకరా పారలేదని సిఎం రేవంత్ రెడ్డి అంటే, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి 50 వేల ఎకరాలు మాత్రమే సాగు అయిందని అంటారని, ఇంకో కాంగ్రెస్ నాయకుడేమో లక్ష ఎకరాలే పారిందని అన్నారని చెప్పారు.

# మూడు రోజుల్లో ఏడుగురు హతం

మూడు రోజుల్లో ఎదురుకాల్పుల్లో మరణించిన ఏడుగురి లో ఇద్దరిని గుర్తించగా మరో ఐదుగురి గుర్తింపు ప్రక్రియ కొనసాగుతున్నట్లు బీజాపూర్ జిల్లా ఎస్‌పి జితేంద్ర యాదవ్ తెలిపారు. ఎన్‌కౌంటర్ మృతుల్లో ఇద్దరు మహిళా మావోయిస్టులు ఉన్నారు. ఎదురుకాల్పుల ఘటనపై బస్తర్ ఐజి సుం ద ర్ రాజ్ ఎప్పటికప్పుడు ఆరాతీస్తున్నారు. ప్రాథమికంగా అందిన సమాచారం ప్రకారం. ఎన్‌కౌంటర్‌లో చనిపోయిన సుధాకర్‌పై రూ. కోటి, తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు ఆదేలు అలియాస్ భాస్కర్‌పై రూ.25 లక్షల రివార్డు ఉంది. వీరిద్దరూ మొదటి రెండు రోజుల్లోనే మరణించారు.

మూడవ రోజు శనివారం జరిగిన ఆపరేషన్‌లో భద్రతా దళాలు మరో ఐదుగురు నక్సలైట్లను హతమార్చాయి. అయితే మరణించిన నక్సలైట్ల సంఖ్య దీని కంటే ఎక్కువగా ఉండవచ్చని అంచనా, ఈ సెర్చింగ్ ఆపరేషన్ కొనసాగుతోంది. నేషనల్ పార్క్ ప్రాంతంలో శుక్రవారం రాత్రంతా కాల్పులు కొనసాగాయి. భద్రతా దళాల బృందాలు మొత్తం ప్రాంతంలో కూంబింగ్ ఆపరేషన్లు నిర్వహిస్తున్నాయి. అడవిలో దాక్కున్న నక్సలైట్ల కోసం అన్వేషణ కొనసాగుతోంది. ఇప్పటివరకు జరిగిన ఆపరేషనల్‌లో ఆటోమెటిక్ రైఫిల్స్, పేలుడు పదార్థాలు, వైర్‌లెస్‌సెట్‌లు, బుల్లెట్ బెల్టులు, పెద్ద మొత్తంలో వివిధ పత్రాలను స్వాధీనం చేసుకున్నాయి.

# ఆరు గ్యారెంటీలతో ప్రజలను.. ఆశపెట్టి ఉద్యోగులను ప్రభుత్వం మోసం చేసింది

ఎప్పటికప్పుడు చెల్లిస్తామని, పిఆర్‌సి ద్వారా మెరుగైన ఫిట్‌మెంట్ ఇస్తామనే హామీలతో పాటు ఉద్యోగులకు ఎన్నో వాగ్దానాలు చేసిందని గుర్తు చేశారు. ఏ ఒక్క హామీని నిలబెట్టుకోకపోగా ఐదు డి.ఎలను పెండింగ్‌లో పెట్టి ప్రభుత్వం ఉద్యోగులను ఇబ్బంది పెడుతోందని పేర్కొన్నారు. జులై ఒకటిన చెల్లించాల్సిన మరో డి.ఎను కలువుకుంటే మొత్తం ఆరు డి.ఎలను ఈ ప్రభుత్వం ఉద్యోగులకు బాకీ పడిందని చెప్పారు. ఇప్పుడు ఒక జి.ఒ ఆరు నెలల తర్వాత ఇంకో జి.ఒ ఇస్తామని ప్రభుత్వం కేబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకోవడం అంటే ఉద్యోగులను వంచించడమే అని ఆరోపించారు. ఆరు గ్యారెంటీలతో సామాన్య ప్రజలకు దగా చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం.. ఉద్యోగులను అలాగే మోసం చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర అవుతున్నా పిఆర్‌సి వేయలేదన్నారు. కనీసం మధ్యంతర భృతి ఇచ్చే ప్రయత్నం చేయకపోగా ఉద్యోగులను నిందించేలా ప్రభుత్వం మాట్లాడుతోందని చెప్పారు. దసరా పండగలోపు పెండింగ్‌లో ఉన్న ఆరు డి.ఎల్లో మూడు డి.ఎలు ఇవ్వకపోతే ఉద్యోగుల పక్షాన ఉద్యమిస్తామని హెచ్చరించారు. వెంటనే పిఆర్‌సి నియమించి ఉద్యోగులకు మెరుగైన ఫిట్‌మెంట్ ఇవ్వాలని, పిఆర్‌సి అమలు చేసే వరకు ఉద్యోగులకు ఐఆర్ చెల్లించాలని డిమాండ్ చేశారు. ఎంఎల్‌సి కవితను కలిసిన వారిలో తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల అధ్యక్షులు నాగరాజు, రేవంత్ తదితరులు ఉన్నారు.

# కాళేశ్వరానికి, సబ్ కమిటీకి సంబంధమే లేదు

**హైదరాబాద్ :** కాళేశ్వరం ప్రాజెక్టు కు అప్పటి మంత్రివర్గం ఆమోదం లేదని మంత్రి తు మ్మల నాగేశ్వరరావు సంచలన వ్యాఖ్యలు చేశారు. దీ నికి మంత్రివర్గం ఆమోదం ఉన్నట్టు అప్పటి ఆర్థికశా ఖ మంత్రి, ప్రస్తుత ఎంపీ ఈటల రాజేందర్ కాళేశ్వ రం కమిషన్‌కు చెప్పిన మాట పచ్చి అబద్ధమని తు మ్మల ఖండించారు. దీంతో ఈ అంశం రాజకీయవర్గాలలో ప్రకంపనలు సృష్టిస్తోంది. ‘కాళేశ్వరం ప్రాజెక్టు మంజూరు అంశం ఎప్పుడూ కేబినెట్ ముందు కు రాలేదు%ఔ% క్యాబినెట్ అప్రూవల్ లభించలేదు..కాళేశ్వరం ప్రాజెక్టు కు సంబంధించి తాము సబ్ కమిటీ గా ప్రభుత్వానికి రిపోర్టు ఇవ్వలేదు..కాళేశ్వరం డైరెక్ట్‌గా ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌తో కార్యరూపం దాల్చింది. మూడేళ్ళ తర్వాత కేవలం సవరించిన అంచనాలు మాత్రమే క్యాబినెట్‌కు ముందుకు వచ్చాయి’ అని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. శనివారం మధ్యాహ్నం సచివాలయంలో ఆయన మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేసి మాజీ ఆర్థిక మంత్రి, ప్రస్తుత మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్ కాళేశ్వరం కమిషన్ ముందు తన పేరును ప్రస్తావించడంతో స్పందించినట్లు ఆయన స్పష్టం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కేబినెట్ సబ్ కమిటీ రిపోర్టు ఇచ్చిందని, కేబినెట్ ఆమోదించిందంటూ ఈటల రాజేందర్ అబద్ధాలు మాట్లాడారని మంత్రి తుమ్మల తెలిపారు. ముందు మేడిగడ్డ మంజూరు జీవో వచ్చిందని, అది 2016 మార్చి ఒకటో తేదీన జీవో(నెం.231), ఆ తర్వాత పదిహేను రోజుల తర్వాత రీ ఇంజినీరింగ్ జీవో వచ్చిందని మంత్రి వివరించారు. అది 2016 మార్చి 15న సబ్ కమిటీ జీవో (నెం.655) అని, తాను అందులో సభ్యుడిగా ఉన్నానని, అయితే కేబినెట్ సబ్ కమిటీకి, మేడిగడ్డ మంజూరుకు సంబంధం లేదని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు. ఆన్‌గోయింగ్ ప్రాజెక్టుల స్థితిగతుల మీదనే కేబినేట్ సబ్ కమిటీ ఏర్పాటైందని, తనకు అబద్ధం ఆడాల్సిన అవసరం లేదని ఆయన అన్నారు. మధ్యలో మిగిలిపోయిన నాలుగు ప్రాజెక్టులను త్వరగా పూర్తిచేసుకోవడానికి, వాటి స్థితిగతులు, ఆ ఇంజినీరింగ్ వర్క్ ఏరకంగా ముందుకు తీసుకువెళ్లాలనే దానిపై డిపార్ట్‌మెంట్‌ను సంప్రదించి మంత్రివర్గ ఉపసంఘం రిపోర్టు ఇచ్చిందని తెలిపారు. ఆ రిపోర్టు తనవద్ద ఉందని, అందులో కాళేశ్వరం బ్యారేజీలకు సంబంధించిన అంశాలు ఏవీ లేవని మంత్రి తుమ్మల వివరించారు.

**కాళేశ్వరానికి లెంకపెట్టడం తగదు :** ప్రాణహిత, దేవాదుల, కాంతనపల్లి, తుపాకుల గూడెం, సమ్మక్క సారక్క ప్రాజెక్టుల మీద సబ్ కమిటీ వేసి వాటిల్లో మిగిలిపోయిన పనులు ఏవిధంగా చేస్తే బాగుంటుందని ఆ శాఖతో సంప్రదించి తాము రిపోర్టు ఇచ్చామన్నారు. దానికి, కాళేశ్వరానికి లంకెపెట్టి ఆనాడు తుమ్మల నాగేశ్వరరావు కూడా సంతకం పెట్టారని ఈటల రాజేందర్ చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. రాజకీయాలు వేరు%ఔ%రాష్ట్ర అభివృద్ధి వేరు అనే విషయాన్ని బిజెపి పార్టీ పెద్దలు గుర్తించాలని ఆయన హితవు పలికారు. తనకు ఉన్న చిన్నపాటి పరిజ్ఞానానికి రాష్ట్ర అభివృద్ధి కోసం సూచనలు చేశానని, అయితే జరగనిది జరిగినట్లుగా చెప్పి కాళేశ్వరం కమిషన్‌ను, ప్రజలను తప్పుదోవ పట్టించడం ఈటెల రాజేందర్‌కే చెల్లిందని దుయ్యబట్టారు.

# కాంగ్రెస్ పాలనలో అన్నీనిందలు, దందాలు, చందాలే

ప్రస్తుతం నిందలు, దందాలు, చందాలు.. అనే విధానం కొనసాగుతోందని విమర్శించారు. బిఆర్ఎస్ మీద నిందలు, బిల్డర్లు కాంట్రాక్టర్లతో దందాలు, రాహుల్ గాంధీకి చందాలు.. ఇదే కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న పని అని ఆరోపించారు. కాళేశ్వరంలో ప్రాజెక్టులో మేడిగడ్డ బ్యారేజీలో రెండు పిల్లర్లలో ఒక దగ్గర పగుళ్లు వస్తే దాన్ని పట్టుకొని దున్నపోతు ఈనిందని కాంగ్రెస్ వాళ్లు అంటే.. దాన్ని పట్టుకొని దుడ్డెని కట్టేయమని బిజెపి వాళ్లు అంటున్నారని మండిపడ్డారు. తెలంగాణ ఉద్యమానికి శీర్షిక నీళ్లు, నిధులు, నియామకాలు అని, అందుకే పదేండ్ల కెసిఆర్ ప్రభుత్వం ఈ మూడు రంగాల్లో సంపూర్ణమైన న్యాయం చేసిందని తెలిపారు. నీళ్ల విషయంలో కృష్ణా, గోదావరిలో ప్రతినీటి బొట్టును ఒడిసిపట్టి చుక్క నీటిని వదలకుండా కాళేశ్వరం లాంటి ప్రాజెక్టును కాలంతో పోటీపడి కట్టినా, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని దాదాపు 90 శాతం పూర్తిచేసినా, సీతారామ ప్రాజెక్టును కూడా 90 శాతం పూర్తిచేసి తెలంగాణ రైతాంగం ప్రయోజనం కోసం కెసిఆర్ సర్కార్ నిరంతరం పనిచేసిందని చెప్పారు. గుజరాత్లో మార్బీ అనే ప్రాంతంలో ఒక పెద్ద బ్రిడ్జి కూలి పోయి 140 మంది చనిపోయినా ఎన్‌డిఎస్‌ఎ గానీ, మరో ఏజెన్సీ గానీ వెళ్లలేదని మండిపడ్డారు. 140 మంది చావులకు ఫలానావాడు బాధ్యుడని ఏ ఏజెన్సీ గానీ, కేంద్ర ప్రభుత్వం గానీ మాట్లాడదు అని, బీహార్‌లో నాలుగు రోజులకి ఒక బ్రిడ్జి కూలిపోతున్నా అడిగే నాథుడు లేదని అగ్రహం వ్యక్తం చేశారు. కానీ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నా సుంకిశాల రిటైనింగ్ వాల్ కూలిపోయి రూ.100 కోట్లు నష్టం జరిగితే ఎన్‌డిఎస్‌ఎ రాలేదని, అలానే అవినీతి, కమీషన్ల కక్కుర్తితో ఎస్ఎల్బీసీ టన్నెల్ కుప్పకూలిపోయి 8 మంది చనిపోయినా.. ప్రమాదం జరిగి 100 రోజులు గడుస్తున్నా ఇప్పటికీ ఉత్తమ్ కుమార్ రెడ్డి, రేవంత్ రెడ్డి, కేంద్రంలో ఉండే ఒక్క మంత్రి ఒక్క మాట కూడా మాట్లాడరు అని విమర్శించారు. అలాగే వట్టెం పంప్ హౌస్ మునిగిపోతే దాని గురించి మాట్లాడే వాళ్ళు లేరని, పెద్ద వాగు ప్రాజెక్ట్ రెండు సార్లు కొట్టుకు పోయినా అడిగేవాడు లేరని పేర్కొన్నారు. కానీ కాళేశ్వరంలో 100 కాంపోనెంట్లు ఉంటే ఒక్క మేడిగడ్డ బ్యారేజీలో రెండు పిల్లర్లలో ఒక దగ్గర పగుళ్లు వస్తే బిజెపి వాళ్లు రెండు రోజుల్లో ఎన్డీఎస్ఏ రిపోర్టును వారి పార్టీ ఆఫీసులో తయారు చేసి ప్రజలను భ్రమింపచేసే ప్రయత్నం చేశారని అన్నారు. దానికి తిరుగులేని విధంగా ఎల్ అండ్ టీ సంస్థ ఎన్డీఎస్ఏ నివేదికను తిరస్కరిస్తున్నామని స్పష్టం చెప్పిందని చెప్పారు. ఆ రిపోర్టు చెత్తబుట్టలో పడేయడానికి తప్ప ఎందుకు పనికిరాదని ఎల్ అండ్ టి సంస్థ చెప్పిందని పేర్కొన్నారు. మేడిగడ్డ బ్యారేజీని కట్టిన సంస్థ పనికిరానిదైతే కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని అదే సంస్థతో ఎందుకు కట్టించారని సిఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. కాంగ్రెస్ కార్యాలయాన్ని కూడా తెలంగాణ నుంచి పోయిన మూటలతో కట్టారని ఆరోపించారు. కాంగ్రెస్, బిజెపి పార్టీలు కుమ్మక్కై కెసిఆర్‌పై అభాండాలు వేస్తున్నారని ఆరోపించారు. కాళేశ్వరం కమిషన్ పేరిట రేవంత్ ప్రభుత్వం నాటకాలాడుతోందని మండిపడ్డారు. మేడిగడ్డ బ్యారేజ్‌కు వెంటనే రిపేర్లు చేసి నీళ్లివ్వాలని తాము గతంలో కోరినా కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. గోదావరి, కృష్ణా జలాల విషయంలో రాష్ట్ర రైతాంగానికి, రైతాంగ ప్రయోజనాలకు ఏనాటికైనా కెసిఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష అని కెటిఆర్ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ -బిజెపి కలిసి తెలంగాణ రైతుల బొండిగె పిసికే కుట్ర చేస్తున్న నేపథ్యంలో జిల్లాల వరకూ వెళ్లి వాస్తవాలు చెబుతామని తెలిపారు. మేడిగడ్డ పిల్లర్లకు మరమ్మత్తు చేసి రైతులకు నీళ్ళు ఇచ్చే అవకాశం ఉన్నా.. కుంటిసాకులతో కాలయాపన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

సత్యమేవ జయతే



## మహిళా ఎస్ఐపై చేయి చేసుకున్న కాంగ్రెస్ నేత..



సత్యమేవ జయతే – ఖమ్మం ఖమ్మం : ఖమ్మం జిల్లా కల్లూరులో కాంగ్రెస్ నేతలు రెచ్చిపోయారు. విధి నిర్వహణలో ఉన్న మహిళా ఎస్ఐపై దాడి చేశారు. ఆమె ఛాతీపై చేయి వేసి పక్కకు తోసేశారు. శుక్రవారం రాత్రి తల్లాడకు చెందిన కాంగ్రెస్ నేత రాయల రాము కల్లూరు ఎన్ఎస్పీలోని ఓ హొటల్‌కు వచ్చాడు. మద్యం మత్తులో ఉన్న రాము.. పరోటా విషయంలో హొటల్ సిబ్బందితో వాగ్వాదం పెట్టుకున్నాడు. గొడవ ముదరడంతో రాము తన అనుచరులకు సమాచారం ఇచ్చాడు. తల్లాడ నుంచి కల్లూరుకు భారీగా చేరుకుని హల్‌చల్ చేశారు.

దీంతో హొటల్ సిబ్బంది పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటనాస్థలికి చేరుకున్న కల్లూరు ఎస్ఐ హరిత.. పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చేందుకు ప్రయత్నించారు. కానీ వారు వినకపోవడంతోపాటు మరింత రెచ్చిపోయారు. కాంగ్రెస్ నేత రాయలు రాము సహా అతని అనుచరులు పోలీసులను దూషిస్తూ మహిళా ఎస్ఐతో వాగ్వాదానికి దిగారు. పరుష పదజాలంతో ఆమెను దూషించారు. దీంతో ఎస్ఐ హరిత.. రాముపై చేయి చేసుకున్నారు. నన్నే కొడతావా అంటూ మహిళ అనికూడా చూడకుండా ఆమె ఛాతీపై చేసివేసి తోసేశాడు. అప్రమత్తమైన పోలీసులు రాముతోపాటు మరో ఐదుగురిని అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. మొత్తం ఆరుగురిపై కేసు నమోదుచేశారు. దీనికి సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నది. అధికారం మదంతో రెచ్చిపోయిన కాంగ్రెస్ నాయకులు మహిళా ఎస్ఐపై దాడిచేయడం పట్ల నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

డ్రగ్స్ వాడుతున్న డాక్టర్లు

## డ్రగ్స్ వాడుతున్న డాక్టర్లు

**ఆరోగ్య వ్యవస్థకు ముప్పు**

**డాక్టర్ల వ్యక్తిగత జీవిత సమస్యలు**

**రోగులపై ప్రభావం**

**డాక్టర్లపై ఉన్నతాధికారుల పర్యవేక్షణ కరువు**

**జిల్లాలో వైద్యులు విచ్చలవిడిగా డ్రగ్స్ వాడుతున్నట్లు సమాచారం ....**



.సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా వికారాబాద్ జిల్లాలో వైద్యం అందించే డాక్టర్ విచ్చలవిడిగా డ్రగ్స్ వాడుతున్నట్లు జిల్లాలో గుసగుసలు వినిపిస్తున్నాయి. ప్రజల జీవితాన్ని కాపాడే దేవుళ్ళుగా కనిపించే వైద్యులు స్వయంగా జీవితాన్ని నాశనం చేసుకునే దారిలో నడుస్తున్నారంటే ఇది భయానకమైన సత్యం. జిల్లాలో ఆరోగ్యాన్ని బలోపేతం చేయాల్సిన వైద్యులు స్వయంగా మత్తులో మునిగిపోతున్నారని వైద్యం చేయించుకోవడానికి వచ్చిన రోగులు వాపోతున్నారు. వైద్యులు డ్రగ్స్ వాడకం వల్ల రోగుల్లో కలవరం పెడుతున్నాయి. డ్రగ్స్ కు బానిసలుగా మారి జీవితాలు నాశనం చేసుకుంటూ వైద్యం కోసం వచ్చిన రోగులకు ఇష్టాను సారంగ వైద్యం అందిస్తున్నారని రోగులు మండిపడుతున్నారు. వైద్యులు మనకు ఆరోగ్య కాపలదారులు, వారు బలహీనపడితే సమాజం బలహీనమవుతుంది, మత్తు పదార్థాల బానిసత్వం నుంచి వారిని బయటపడే వలసిన అవసరం ఉన్నతాధికారులపై ఉందని ఉన్నత అధికారులు వైద్యులపై పకడ్బందీ పర్యవేక్షణ నిర్వహించి డాక్టర్లు డ్రగ్స్ వాడకుండా చూడాలని జిల్లా ప్రజలు జిల్లా వైద్య అధికారులను కోరుతున్నారు్లా ప్రజలు జిల్లా వైద్య అధికారులను కోరుతున్నారు.

## ఖమ్మంలో ముగ్గురు విలేకరులపై కేసు నమోదు



సత్యమేవ జయతే –ఖమ్మం ఖమ్మం కు చెందిన ముగ్గురు విలేకరులపై నగర పోలీసులు కేసు నమోదు చేశారు. నగరంలోని ద్వారకానగర్ కు చెందిన మీగడ వెంకటకృష్ణప్రసాద్ అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు %ఎ%6 న్యూస్ ఛానల్ , దిశ, నవ తెలంగాణా పత్రికల ప్రతినిధులు ఖదీర్, సాగర్, శ్రీనివాసరెడ్డిలపై ఖమ్మం టూ టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. నిన్న 11 గంటల ప్రాంతంలో ఖదీర్ అనే వ్యక్తి తన ఇంటి ముందు కారును అడ్డంగా పెట్టి వెళ్లారని, దీంతో తన కారు బయటకు రాలేని పరిస్థితిలో రెండు గంటలపాటు ఇబ్బంది పడినట్లు ఫిర్యాదుదారుడు పేర్కొన్నారు. అనారోగ్యంతో గల తన బంధువులు ఆసుపత్రిలో ఉండగా వెళ్లడానికి చాలా ఇబ్బంది పడినట్లు వెంకటకృష్ణప్రసాద్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.

ఇదే అంశంలో తనను ఆయా ముగ్గురు వ్యక్తులు బూతులతో దూషించి దౌర్జన్యకరంగా ప్రవర్తించినట్లు ఆరోపించారు. తాము ప్రెస్ వాళ్లమని, తమను పోలీసులు కూడా ఏమీ చేయలేరని పేర్కొంటూ భయభ్రాంతులు కలిగేవిధంగా వీధి రౌడీల్లాగా ప్రవర్తించారని ఆయన పేర్కొన్నారు. వెంకటకృష్ణప్రసాద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ముగ్గురు విలేకరులు ఖదీర్, సాగర్, శ్రీనివాసరెడ్డిలపై బీఎన్ఎస్ చట్టంలోని 296(బి), 115 (2), 351(2) రెడ్ విత్ 3(5) సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు. అదేవిధంగా ఇదే అంశంలో ఆయా ముగ్గురు విలేకరులు ఇచ్చిన ఫిర్యాదుపై వెంకటకృష్ణప్రసాద్ పైనా పోలీసులు కేసు నమోదు చేసినట్లు సమాచారం.

# సన్నాలకు బోనస్ ఏది?

**- నేటికీ అందని బోనస్ డబ్బులు**

**- నిర్మల్ జిల్లాలో రూ.12.50 కోట్ల బకాయిలు**

**- ఎదురు చూస్తున్న 4,170 మంది రైతులు**

సత్యమేవ జయతే – నిర్మల్ నిర్మల్ : నిర్మల్ జిల్లాలో యాసంగి ధాన్యం కొనుగోళ్లు చివరి దశకు చేరుకున్నాయి. మరికొన్ని రోజులు కొనుగోలు కేంద్రాలు కూడా మూతపడనున్నాయి. సన్న ధాన్యానికి క్వింటాలుకు రూ.500 చొప్పున బోనస్ ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికీ విడుదల చేయకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఎప్పుడిస్తారో కూడా తెలియకపోవడంతో ఎదురు చూపులు తప్పడం లేదు.

నిర్మల్ జిల్లా వ్యాప్తంగా మొత్తం 260 కొనుగోలు కేంద్రా ల ద్వారా ధాన్యాన్ని కొనుగోలు చేశారు. ఇందులో నుంచి 171 సెంటర్లను ఇప్పటికే మూసేశారు. సన్నరకం ధాన్యాన్ని విక్రయించిన రైతులకు ఇప్పటి వరకు బోనస్ డబ్బులు అందలేదు. ధాన్యం డబ్బులు వారం, పది రోజుల్లో రైతుల ఖాతాల్లో జమ అయినప్పటికీ బోనస్ డబ్బుల కోసం మాత్రం ఎదురుచూపులు తప్పడం లేదు. నిర్మల్ జిల్లాలో ఇప్పటి వరకు యాసంగి సీజన్‌కు సంబంధించి 25 వేల మెట్రిక్ టన్నుల సన్నరకం వడ్లను కొన్నారు. సన్నాలపై ప్రభుత్వం క్వింటాలుకు రూ.500 బోనస్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ మేరకు జిల్లా రైతులకు రూ.12.50 కోట్లను చెల్లించాల్సి ఉన్నది. ఇప్పటి వరకు కాంగ్రెస్ ప్రభుత్వం బోనస్ చెల్లింపుల విషయంలో ఎలాంటి ప్రకటన చేయలేదు. ఇందుకు సంబంధించి డబ్బులు కూడా విడుదల చేయకపోవడంతో ఈ సారి రైతులకు బోనస్ కూడా అందే పరిస్థితి కనిపించడం లేదు. జిల్లా వ్యాప్తంగా ఈ యాసంగి సీజన్‌లో 1,17,085 ఎకరాల్లో రైతులు వరిసాగు చేశారు. ఈ సీజన్‌లో 1.83 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడులు వస్తాయని వ్యవసాయ అధికారులు అంచనా వేశారు. ఇందులో 1.38లక్షల మెట్రిక్ టన్నులు దొడ్డురకం వడ్లు, 24వేల మెట్రిక్ టన్నులు సన్నరకం వడ్ల దిగుబడులు వస్తాయని పంటల ప్రణాళికలో పేర్కొన్నారు. ఇందులో నుంచి కొంతవరకు స్థానిక అవసరాలకు పోను 1,62,414 మెట్రిక్ టన్నుల ధాన్యం



విక్రయానికి వస్తుందని అధికారులు లక్ష్యంగా నిర్ణయించారు. అందుకనుగుణంగా జిల్లాలో మొత్తం 330 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.

ఇందులో ఐకేపీ సెంటర్లు 171, పీఏసీఎస్ కేంద్రాలు 147, డీసీఎంఎస్ 7, జీసీసీ ఆధ్వర్యంలో 5 సెంటర్లను ఏర్పాటు చేశారు. కాని కొనుగోళ్లు మాత్రం 260 కేంద్రాల ద్వారా చేపట్టారు. వీటిలో 131 ఐకేపీ సెంటర్లు, 112 పీఏసీఎస్, డీసీఎంఎస్ 13, జీసీసీ 4 కేంద్రాలు ఉన్నాయి. కాగా ఈ యాసంగి ధాన్యం సేకరణ మొత్తం లక్ష్యం 1,62,414 మెట్రిక్ టన్నులు కాగా ఈ సారి లక్ష్యానికి మించి ధాన్యం దిగుబడులు వచ్చాయి. ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా 1,76,000 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశారు.ఇందులో దొడ్డురకం 1,51,000 మెట్రిక్ టన్నులు కాగా, సన్నరకం 25 వేల మెట్రిక్ టన్నులుగా ఉన్నది. జిల్లా వ్యాప్తంగా ప్రస్తుతం వరి కొనుగోళ్లు చివరి దశలో ఉన్నాయి. ఖానాపూర్, కడెం, దస్తూరాబాద్, తదితర మండలాల్లో వరి కోతలు ఆలస్యం కావడంతో ఆయా మండలాల్లో మాత్రమే కేంద్రాలు కొనసాగుతున్నాయి. ఇప్పటి వరకు కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించి 38,841 మంది రైతులకు రూ.267 కోట్లను చెల్లించాల్సి ఉండగా, ఇప్పటి వరకు రూ.202 కోట్లు రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేశారు. ఇంకా దాదాపు రూ.67 కోట్ల వరకు ధాన్యం డబ్బులను రైతులకు చెల్లించాల్సి ఉన్నది. వీటితో పాటు సన్నాలు విక్రయించిన రైతులకు చెల్లించాల్సిన రూ.12.50 కోట్ల బోనస్ డబ్బుల గురించి ప్రభుత్వం ఊసే ఎత్తడం లేదు.

– ప్రతిపాదనలు బుట్టదాఖలు

నిర్మల్ జిల్లాలో కొనుగోలు చేసిన సన్నరకం ధాన్యానికి సంబంధించి 4,170 మంది రైతులకు రూ.12.50 కోట్లను రైతులకు బోనస్‌గా చెల్లించాల్సి ఉన్నది. ఈ బోనస్ చెల్లించాలని ఎప్పటికప్పుడు కొనుగోలు వివరాలను తెలుపుతూ ప్రభుత్వానికి ప్రతిపాదనలను పంపించినప్పటికీ ఇందుకు సంబంధించి ఇప్పటి వరకు ఎలాంటి ఉత్తర్వులు వెలువడలేదు. జిల్లాలో ఇప్పటికీ రూ.267 కోట్ల విలువ చేసే దొడ్డు, సన్నరకం ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసింది. ఇందులో నుంచిరూ.202 కోట్ల చెల్లింపులు కూడా పూర్తయ్యాయి. కాని సన్నరకం ధాన్యానికి మాత్రం బోనస్ డబ్బులను చెల్లించక పెండింగ్‌లో ఉన్నాయి. ఇప్పటికే రుతుపవనాలు వచ్చి వానకాలం సాగు కోసం దుక్కులు దున్నుతున్న రైతులకు బోనస్ డబ్బులు వస్తే ఉపయోగకరంగా ఉంటుందని భావిస్తున్నారు. వానకాలంలో పండించిన సన్నాలకు బోనస్ అందడంతో ఈసారి కూడా బోనస్ డబ్బులు వస్తాయని రైతులు గంపెడాశతో మండు వేసవిలో సైతం సన్న వడ్లను సాగు చేశారు. సాగు నీటి ఇబ్బందులను అధిగమించి కేవలం బోనస్ వస్తుందన్న ఆశతో ధైర్యం చేసి సన్నాలను సాగు చేసిన రైతులకు ప్రస్తుతం ఎదురు చూపులు తప్పడం లేదు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే బోనస్ చెల్లించాలని కోరుతున్నారు.

– బోనస్ డబ్బులు రూ.37 వేలు రాలేదు..

నాకున్న 6 ఎకరాల పొలంలో మూడున్నర ఎకరాల్లో సన్నరకం వడ్లు వేసిన. 75 క్వింటాళ్ల వరకు దిగుబడి వచ్చింది. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో అమ్మిన. రూ.37వేల దాకా బోనస్ డబ్బులు బ్యాంకు ఖాతాలో జమ అయితాయని చెప్పిన్రు. పంట అమ్మి దాదాపు నెల రోజులవుతున్నది. ఇప్పటి వరకు బోనస్ డబ్బులు రాలే. యాసంగిలో సాగు నీటికి తిప్పలయినా, బోనస్ వస్తుందన్న ఆశతో కష్టపడి సన్నరకం వడ్లను పండించిన. ప్రతిసారి ఎదురుచూపులు తప్పడం లేదు. రైతులంటే ఈ ప్రభుత్వానికి చిన్నచూపుగా ఉన్నది. కష్టపడి పండించిన పంట పైసలే సక్కగా ఇస్తలేరు. ఇంక రైతుబంధు ఇస్తరో ఇయ్యరో గ్యారెంటీ లేకుంటైంది.

–అశోక్, రైతు, సిద్ధాపూర్

# పేరుకున్న చెత్త కుప్పలు.. పట్టించుకోని అధికారులు

**ఏడి చెత్త అడనే....**

**వికారాబాద్ మున్సిపల్ కేంద్రంలో ఎక్కడ**

**చూసినా చెత్తకుప్పలే**

**విజృంభిస్తున్న మలేరియా, డెంగీ రోగాలు**

**క్షేత్రస్థాయి తనిఖీలు చేపట్టని కమిషనర్**

**మెరుగు పడని చెత్త సేకరణ**

**జిల్లా కేంద్రంలో పడకేసిన పారిశుధ్యం**

సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా. వికారాబాద్ జిల్లా కేంద్రంలో పేరుకున్న చెత్త కుప్పలు పట్టించుకోని సంబంధిత అధికారులు. వికారాబాద్ జిల్లా కేంద్రంలోని రైతు బజార్ సిద్ధార్థ స్కూల్, సెయింట్ జూడ్స్ హై స్కూల్ పరిసర ప్రాంతంలో చెత్త పేరుకుపోయింది. దీంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వీధులలో చెత్త పేరకపోవడంతో స్థానిక ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. కాలువల నుండి వచ్చే దోమలతో డెంగ్యూ, మలేరియా రోగాల బారిన పడుతున్నామని స్థానిక ప్రజలు



ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమను చెత్త నుంచి విముక్తి కల్పించాలని వాపోతున్నారు. రోజు చెత్త బండి వస్తూనే ఉంది కానీ.. సిద్ధార్థ స్కూల్, సెయింట్ జూడ్స్ హై స్కూల్ పక్కన ఉన్న చెత్తను తొలగించడం లేదని ఆ ప్రాంత ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడంలో మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఎక్కడ చూసిన చెత్త పేరుకపోయి ప్లాస్టిక్ బాటిల్, ప్లాస్టిక్ కవర్లు, వంటి చెత్త కుప్పలు దర్శనమిస్తున్నాయని వికారాబాద్ మున్సిపల్ ప్రజలు వాపోతున్నారు.

వికారాబాద్ మున్సిపల్ కు ఏమైంది..? ప్రతి మున్సిపల్ వాసి



మదిలో తొలుస్తున్న ప్రశ్న ఇది. ఎక్కడికక్కడే పేరకపోతున్న వ్యర్థాలు. దాడి చేస్తున్న దోమలు. విజృంభిస్తున్న రోగాలు.. కుక్కల సర్వవిహారం.. తడి పొడి చెత్త సేకరణల వైఫల్యం.. ఇలా చెప్పుకుంటూ పోతే వికారాబాద్ మున్సిపల్ ప్రతి అంశంలోను నిర్లక్ష్యం... అలసత్వం కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. వికారాబాద్ మునిసిపల్ పరిధిలో గాడి తప్పిన పాలన. 50 వేల పైగా ఉన్న ప్రజలకు మున్సిపల్ పరిధిలో సేవలు సకాలంలో అందడం లేదు. క్షేత్రస్థాయి తనిఖీలు చేపట్టి.. పరిస్థితులను చక్కదిద్దాల్సిన అధికార యంత్రాంగం పట్టించుకోవడంలేదని పట్టణ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ప్రైవేటు ఇష్టారాజ్యం !

**- అనుమతి లేకుండానే అడ్మిషన్లు**

**- విద్యాసంస్థల్లో వసతులు, సౌకర్యాలు కరువు**

**- ఆమ్యామ్యాలు ఇస్తే చాలు పర్మిషన్లు**

**- పాలమూరులో భవనాలు పూర్తికాక ముందే**

**అన్ని సర్టిఫికెట్లు ఇచ్చేస్తున్న నగర పాలక సంస్థ**

**- విద్యార్థుల జీవితాలతో యాజమాన్యాల**

**చెలగాటం**

**- మామూళ్ల మత్తులో విద్యాశాఖ**

**- విద్యాహక్కు చట్టానికి తూట్లు**

సత్యమేవ జయతే – మహబూబ్‌నగర్ మహబూబ్‌నగర్ : విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యంతో పాలమూరు జిల్లాలో ప్రతి ఏటా ప్రభుత్వ గుర్తింపులేని ప్రైవేట్ పాఠశాలలు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. ప్రైవేట్ స్కూళ్ల యజమానులు అధికారిక గుర్తింపు తీసుకోకుండా విద్యాసంస్థలను నిర్వహిస్తూ విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారు. వారి తల్లిదండ్రులపై ఆర్థికంగా భారం మోపుతున్నారు. ఆకర్షణీయమైన బ్యానర్స్, పోస్టర్లు వేసి పెద్దఎత్తున అడ్మిషన్లు తీసుకుంటున్నాయి. ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. పాఠశాలలకు గుర్తింపు లేదని ప్రకటనలు ఇచ్చి చేతులు దులుపుకొంటున్నారు. ఇప్పటికే జిల్లాలో ఎన్నో ప్రైవేట్ స్కూళ్లు ప్రభుత్వం గుర్తింపు లేకుండా వెలిసినా.. బయటపడ్డవి కొన్ని మాత్రమే.. అధికారులు తమ చేతివాటం ప్రదర్శించడం తో వెలుగులోకి రావడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి.

– అధికార యంత్రాంగం తిష్టవేసిన చోటే..

మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో నే గుర్తింపు లేని పాఠశాలలు ఎక్కువగా ఉన్నాయంటే అతిశయోక్తి కాదు. కొందరు యజమానులు ఒకటో తరగతి నుంచి 7వ తరగతి వరకు అనుమతి తీసుకొని అనధికారికంగా 8, 9, 10 తరగతులు నిర్వహిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మరికొందరైతే గుర్తింపు కోసం దరఖాస్తు చేసుకొని, అధికారులు నుంచి అనుమతి రాకముందే పాఠశాలల్లో విద్యార్థులను చేర్చుకుంటున్నారు. ఇది ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధం. మామూళ్ల మత్తులో జోగుతున్న విద్యాశాఖ అధికారుల అండదండలతో ప్రైవేట్ యాజమాన్యాల తీరు 'ఆడిందే ఆట.. పాడిందే పాట'గా సాగుతున్నది.

ప్రతి ఏటా విద్యా సంవత్సరం ప్రారంభంలోనే విద్యాశాఖ అధికారులు 8 నుంచి 10వ తరగతి వరకు, ఒకటి నుంచి 7వ తరగతి వరకు ఉన్న ప్రైవేట్ పాఠశాలలను తనిఖీ చేయాలి. అందులో గుర్తింపు లేని విద్యాసంస్థలపై డీఈవోకు నివేదికను అందజేయాలి. అయితే ఈ ప్రక్రియ సక్రమంగా అమలు కావడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటి వరకు జిల్లాలో అనుమతి లేని పాఠశాలలు ఎన్ని ఉన్నాయో? ఏ అధికారి స్పష్టంగా చెప్పలేకపోతున్నారంటే పరిస్థితి ఎలా ఉన్నదో అర్థం చేసుకోవచ్చు. ప్రతి ఏడాది జూన్‌లో అనుమతి లేని పాఠశాలలను గుర్తించి చర్యలు తీసుకోవాల్సిన విద్యాశాఖ అధికారులు అడ్మిషన్ల ప్రక్రియ ముగిసిన తర్వాత జూలై, ఆగస్టు నెలల్లో స్పందిస్తుంటారన్న విమర్శలు ఉన్నాయి.

– ముమ్మందు ఇబ్బందులు, ఆర్థిక భారం

గుర్తింపు లేని పాఠశాలల్లో చదివితే భవిష్యత్‌లో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. అనుమతి ఉన్న స్కూళ్లల్లో చదివితేనే తల్లిదండ్రులు ఇతర ప్రాంతాలకు బదిలీపై వెళ్లినప్పుడు ఆ ప్రాంతాల్లోని పాఠశాలల్లో సులభంగా చేరవచ్చు. అదే గుర్తింపు లేకపోతే అడ్మిషన్ కష్టమవుతోంది. కొన్నిసార్లు గుర్తింపు లేకపోతే నిఖార్సైన అధికారులు మధ్యలో ఆ పాఠశాలను మూసేస్తే అక్కడ చదువుతున్న విద్యార్థులు విద్యా సంవత్సరం నష్టపోయే ప్రమాదం ఉన్నది.గుర్తింపులేని పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులు నేరుగా పబ్లిక్ పరీక్షలకు హాజరు కావడానికి వీలులేదు. అందుకని గుర్తింపు ఉన్న పాఠశాలలతో ఒప్పందం కుదుర్చుకొని, ఆ పాఠశాలల తరఫున పరీక్షలు రాయిస్తుంటారు. దీనికోసం అధికంగా ఫీజులు వసూలు చేస్తారు. తల్లిదండ్రులు కూడా చేసేదేమీలేక రాజీపడుతున్నారు. అడ్మిషన్ సమయంలో గుర్తింపులేని విషయాన్ని చెప్పకుండా గోప్యంగా ఉంచుతున్నారు. చివరిలో అడిగితే తాము గుర్తింపు కోసం దరఖాస్తు చేశామని, అధికారులు అనుమతివ్వలేదని పాఠశాలల యజమానులు వారిపై నెపం మోపుతున్నారు.

– విద్యాహక్కు చట్టానికి తూట్లు..

ప్రైవేట్ పాఠశాలలకు అనుమతి కావాలంటే విద్యార్థులకు పక్కా భవన సముదాయం, క్రీడా ప్రాంగణం, ఫిట్‌నెస్ ఉన్న బస్సులు, ఫైర్ సేఫ్టీ అను మతి పొంది ఉండాలి. కానీ నిబంధనలు, ప్రమాణాలకు విరుద్ధంగా అధికారులు అమ్యామ్యాలకు అలవాటు పడి ప్రైవేట్ పాఠశాలు, వాహనాలకు అనుమతులు ఇస్తున్నారని బాహాటంగానే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇదే అదనుగా యాజమాన్యాలు పాఠశాల భవన నిర్మాణం నుంచి మొదలుకొని ఫీజుల వసూళ్ల వరకు




ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయి. విద్యాహక్కు చట్టం ప్రకారం 25 శాతం పేద విద్యార్థులకు ఉచితంగా బోధన అందించాలి. కానీ అలాంటివి జిల్లాలో చాలా వరకు అమలు కావడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. నూతన పాఠశాలలు మాత్రం పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తూనే ఉన్నాయి. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు, కలెక్టర్ స్పందిం చాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.

– మచ్చుకు రెండు ఇలా..

మహబూబ్‌నగర్ పట్టణం బాలాజీనగర్ ప్రధాన ముఖద్వారం సమీపంలో ఓ బహుళ అంతస్థుల భవనంలో ఓ పాఠశాలను కొత్తగా ఏర్పాటు చేశారు. కానీ ఆ పాఠశాల ప్రచార ఫ్లెక్సీల్లో, ప్రచారంలో మాత్రం తమ పాఠశాలకు ప్రభుత్వ గుర్తింపు 2020లో ఉన్నట్లు పేర్కొంటూ ప్రచారం చేస్తూ అడ్మిషన్లు ఆహ్వానిస్తున్నాయి. అలాగే శేషాద్రినగర్‌లో కొత్తగా నిర్మిస్తున్న ఓ పాఠశాల భవన నిర్మాణం చేపట్టి.. పనులు పూర్తికాకపోయినా.. బడి ప్రారంభోత్సవ కార్యక్రమం పూర్తిచేసి అడ్మిషన్ల ప్రక్రియను ప్రారంభించాయి.

విచిత్రం ఏమిటంటే భవనం ఇంకా పూర్తికాక ముందే మహబూబ్‌నగర్ నగర పాలక సంస్థ ఆ పాఠశాలకు శానిటేషన్ సర్టిఫికెట్, సౌండ్ పొల్యూషన్ సర్టిఫికెట్లు జారీ చేయడం కొసమెరుపు. అయితే ఈ పాఠశాల ఫిజికల్ ప్రపోజల్స్ నాట్ సబ్‌మిటెడ్ అనే కారణంతో ఈ పాఠశాల అనుమతులకు సంబంధించిన దస్త్రం డీఈవో కార్యాలయ అధికారులు తిరస్కరించారు. బాలాజీనగర్‌లో నూతనంగా బహుళ అంతస్థులో ఏర్పాటు చేసిన పాఠశాలకు సంబంధించి అనుమతులు మంజూరు కాలేదని.. దరఖాస్తుకు సంబంధించిన ఫైల్ పరిశీలనలో ఉన్నదని జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం అధికారులు చెబుతుండగా.. మహబూబ్‌నగర్ ఎంఈవో మాత్రం ఆ పాఠశాలకు గతంలోనే అనుమతి ఉండొచ్చు.. లేకుంటే రిజిస్ట్రేషన్ నెంబర్ ఎలా వేసి ప్రచారం చేస్తారని చెప్పడం అధికారుల క్షేత్రస్థాయి పరిశీలన, పనితీరుకు అద్దం పడుతోంది. ఆ పాఠశాల భవనంలో మూడేండ్ల కిందట వేరే పాఠశాలను కొనసాగించి, ప్రస్తుతం పాలకొండ బైపాస్ రహదారి సమీపంలోకి మార్చారనేది జగమెరిగిన సత్యం.

సత్యమేవ జయతే



# సాగు బాటలో యువ ఇంజినీర్..

సత్యమేవ జయతే – పెద్దపల్లి పెద్దపల్లి : యువ ఇంజినీర్ వ్యవసాయపై మక్కువతో సాగు బాట పట్టాడు. హైదరాబాద్‌లోని డీఆర్‌డీవోలో ఏఎస్ఎల్ ఏజెన్సీ తరఫున మిసైల్స్ విభాగంలో కాంట్రాక్ట్ పద్ధతిలో పదేళ్లు పాటు ఇంజినీర్‌గా పని చేశాడు. ఐదేండ్ల క్రితం వ్యవసాయం మీద మక్కువతో నెలకు రూ.లక్ష దాకా వచ్చే జీతాన్ని వదులుకొని సాగు బాటు పట్టాడు. వినూత్న ఆలోచనతో లాభాదాయకమైన వాణిజ్య పంటలు పండిస్తూ, పది మందికి ఉపాధి కల్పిస్తున్నాడు. తన కున్న 12 ఎకరాల్లో లాభాదాయక వాణిజ్య పంటలైన డ్రాగెన్ ఫ్రూట్, జామ, మామిడి, కొబ్బరి, ఆయిల్ పాం, ఖర్జూర తోట వేసి పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం మియాపూర్ గ్రామానికి చెందిన యువ రైతు పెద్దపల్లి శ్రావణ్ ఆదర్శంగా నిలుస్తున్నాడు.

– ఉత్తర తెలంగాణలోనే మొదటి సారిగా..

సాధారణంగా ఎడారి ప్రాంతాల్లో ఖర్జూర తోటలు కన్పిస్తాయి. మూడేళ్ల క్రితం ఉత్తర తెలంగాణలో మొదటి సారిగా బర్హీ రకం 200 ఆడ ఖర్జూర, 25 మగ ఖర్జూర మొక్కలు దుబాయ్ నుంచి తీప్పించి పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం మియాపూర్ గ్రామంలో 4 ఎకరాల్లో మూడేళ్ల క్రితం బర్హీ రకం ఖర్జూర తోట పెట్టాడు. ఆడచెట్టు నుంచి మాత్రమే ఫలాలు వస్తాయి. ఒక మగచెట్టు నుంచి వచ్చే పరాగరేణువులు సుమారు 50 ఆడచెట్లను ఫలవంతం చేస్తాయి. సాధారణంగా 5 –8 ఏళ్ల మధ్య ఖర్జూర చెట్టు కాపుకొస్తుంది. కానీ శ్రావణ్ పెట్టిన ఖర్జూర తోటలో కొన్ని మొక్కలు మూడేళ్లకే కాపు వచ్చాయి. ఉత్తర తెలంగాణలో తొలి సారిగా ఖర్జూరం పండిందని శ్రావణ్ సంతోషం వ్యక్తం చేశాడు.





ఖర్జూర పండ్లలోని తేమ ఆధారంగా మూడు రకాలు ఉంటాయి. అందులో మెత్తనివి, కాస్త ఎండినవి, పూర్తిగా ఎండినవని. మొదటి రకంలో తేమ ఎక్కువ, తీపి తక్కువ, రెండో రకంలో తేమ తక్కువ తీపి ఎక్కువ, మూడో రకంలో తేమ శాతం అతి తక్కువగా ఉండి తీపి చాలా ఎక్కువగా ఉంటాయి. రంగు రుచి ఆధారంగా ఖర్జూరాలు అనేక రకాలుంటాయి. గుండ్రంగా, మృదువుగా తియ్యగా ఉండే బార్హీ రకం ఖర్జూరం.

– పది మందికి ఉపాధి కల్పించాలని.. : పెద్దపల్లి శ్రావణ్, యువరైతు

ఎంటెక్ (ఈఎస్) పూర్తి చేసి హైదరాబాద్‌లోని డీఆర్‌డీవోలో ఏఎస్ఎల్ ఎజేన్సీ తరుపున మిసైల్స్‌విభాగంలో కాంట్రాక్ట్ పద్ధతిలో పదేళ్లు పాటు ఇంజినీర్ పని చేశాను. నెలకు లక్ష రూపాయల జీతం వదులుకోని నాతో పాటు పది మందికి ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో సాగు బాట పట్టా. మాకున్న 12 ఎకరాల్లో వివిధ రకాల పండ్ల మొక్కలు పండిస్తున్నాను. ఎడారి ప్రాంతంలో పండించే ఖర్జూరం తోటను ఇక్కడ పెట్టాలని నిర్ణయించుకోని దుబాయ్ నుంచి ఒక్కో మొక్కకు రూ.5వేలు వెచ్చించి(టిష్యూ కల్చర్ ప్లాంట్) 200 ఆడ, 25 మగ ఖర్జూర మొక్కలను తెప్పించాను.

నాలుగు ఎకరాల్లో పెట్టిన. సాధారణంగా ఐదేండ్ల తర్వాత కాతకు వస్తాయి. కానీ మా తోటలోని 20 చెట్లు మూడేళ్లకే కాతకు వచ్చాయి. చూట్టు ప్రక్కల గ్రామాల రైతులు, వ్యవసాయాధికారులు సందర్శిస్తున్నారు. చాలా ఆనందంగా ఉంది. ఒక్కో చెట్టు నుంచి దాదాపు 200 కేజీ దిగుబడి వస్తుంది. మార్కెట్‌లో కేజీకి రూ.200 దాకా ఉంటుంది. ఒక్కో చెట్టు నుంచి ఏడాదికి రూ.40వేల దాకా ఆదాయం రావచ్చు. మరో రెండేళ్ల తర్వాత 200 చెట్లు ద్వారా ఏడాదికి రూ.8 లక్షల ఆదాయం వచ్చే అవకాశం లేకపోలేదు. ఖర్జూర తోట నిర్వాహణ కోసం పది మందికి కూలీలకు ఏడాది పొడువున ఉపాధి కల్పిస్తున్న.

# ఈ 8 రంగాలకు ఎఐ ముప్పు..!

## మరో ఐదేళ్లలో ఊహించని విధ్వంసం గ్యారెంటీ..?

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ) దూసుకెళ్తోంది. ఇది సమీప భవిష్యత్తులో ఉద్యోగాలకు కూడా ముప్పు కలిగిస్తుంది. ఇటీవలి నివేదిక ప్రకారం.. రాబోయే ఐదు సంవత్సరాలలో ఎఐ ఎనిమిది వేర్వేరు రంగాలలో ఉద్యోగాలను నాశనం చేయగలదు.

ఇది సేవా పరిశ్రమలో తీవ్రమైన ఆందోళనను రేకెత్తిస్తోంది. డ్రైవింగ్ నుండి కోడింగ్ వరకు, ఎఐ విస్తృత శ్రేణి స్థానాలను తొలగించే సామర్థ్యాన్ని కలిగి ఉంది. సరళంగా చెప్పాలంటే, ఏ ఐ ఒక రూపక 'భస్మాసుర'గా మారవచ్చు, దానిని రూపొందించిన వారి ఉద్యోగాలు కూడా డేంజర్‌లో ఉన్నాయి.

–ఎనిమిది రంగాలకు ముప్పు ....

వివిధ నివేదికలలో చెప్పినట్లుగా ఐబీఎం వంటి కంపెనీలు ఇప్పటికే నియామకాల కోసం ఎఐ ఏజెంట్లను నియమించడం ప్రారంభించాయి. హెచ్ ఆర్ రంగం ఎఐ పురోగతికి అతీతం కాదని సూచిస్తుంది. ఐబీఎం అడుగుజాడలను అనుసరిస్తూ, అనేక సంస్థలు తమ నియామక ప్రక్రియల కోసం ఎఐ సాంకేతికతలను స్వీకరించే అవకాశం ఉంది.డ్రైవింగ్ పరిశ్రమలో ఉద్యోగాలను కూడా ఎఐ ప్రమాదంలో పడేస్తుందని పరిశోధకులు సూచిస్తున్నారు. స్వయంప్రతిపత్త వాహనాల అభివృద్ధి కొనసాగుతోంది, అవి పూర్తిగా పనిచేసిన తర్వాత, ఎఐ మీ వ్యక్తిగత డ్రైవర్‌గా పనిచేయగలదు, రాబోయే ఐదు సంవత్సరాలలో చాలా మంది డ్రైవర్ల అవసరం



లేకుండా చేస్తుంది.

కోడింగ్ రంగం తీవ్రంగా దెబ్బతింటుంది. గూగుల్ జెమిని డీప్ రీసెర్చ్ వంటి సాధనాలను ప్రవేశపెట్టడంతో, ఎఐ ఇప్పుడు మీ తరపున కోడింగ్ చేయగలదు. ప్రాథమిక కోడింగ్ పనులను త్వరలో ఎఐ నిర్వహించగలదని నివేదికలు సూచిస్తున్నాయి, ఈ రంగంలోకి ప్రవేశించే కొత్తవారికి గణనీయమైన సవాళ్లు ఎదురవుతున్నాయి.

ఎఐ భద్రతా రంగంలో ఉద్యోగాలకు ముప్పు కలిగిస్తుంది ఎందుకంటే ఇది వ్యక్తిగత సైబర్ సెక్యూరిటీ అసిస్టెంట్‌గా పనిచేయగలదు, వ్యక్తులు పెద్ద ఎత్తున సైబర్ మోసాలను నివారించడంలో సహాయపడుతుంది. ఇమెయిల్ నివేదికలు, రోజువారీ పనులు, మరిన్నింటిని నిర్వహించగల ఎఐ సాంకేతికతల వల్ల వ్యక్తిగత సహాయకులు లేదా కార్యదర్శులు కూడా తమ పాత్రలను తగ్గించుకోవచ్చు.

ఆన్‌లైన్ సందేశాలను పంపడం నుండి విచారణలకు ప్రతిస్పందించడం వరకు ఎఐ ప్రతిదానినీ ఆక్రమించుకుంటుంది కాబట్టి అమ్మకాలలో ఉద్యోగాలు కూడా ప్రమాదంలో ఉన్నాయి. ఉత్పత్తి జాబితాలు, కస్టమర్ కమ్యూనికేషన్‌ల కోసం ఎఐ సాధనాలను ఉపయోగించుకోవడానికి ఇ-కామర్స్ వ్యాపారాలు సిద్ధంగా ఉన్నాయి.అంతేకాకుండా, రాబోయే ఐదు సంవత్సరాలలో రెస్టారెంట్ పరిశ్రమలోకి ఎఐ ప్రవేశించవచ్చు, ఆర్డర్ తీసుకోవడం, రసీదు ఉత్పత్తి, వంటలను వడ్డించడం వంటి పనులను ఆటోమేట్ చేస్తుంది. ముఖ్యంగా, కోల్‌కతా, లండన్ వంటి నగరాలు ఇప్పటికే ఆహారాన్ని అందించడానికి రోబోలను ఉపయోగిస్తున్నాయి.

చివరగా, ఎఐ ప్రభావం సోషల్ మీడియాలో బ్రాండింగ్, కంటెంట్ మేనేజ్‌మెంట్ వరకు విస్తరించింది, అంటే ఎఐ సాంకేతికత మరింత విస్తృతంగా మారుతున్నందున ఈ రంగాలలోని ఉద్యోగాలు కూడా అంతరాయాన్ని ఎదుర్కోవలసి ఉంటుంది.

# బక్రీద్ సందర్భంగా ఈద్గా వద్ద బందోబస్తు.. సీపీ సాయి చైతన్య

- అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు
- ట్రాఫిక్ సమస్యలు లేకుండా చర్యలు చేపట్టాలి
- ప్రార్థన మందిరాల వద్ద ప్రత్యేక పికెటింగ్
- సిబ్బందికి పోలీస్ కమిషనర్ ఆదేశాలు

సత్యమేవ జయతే – నిజామాబాద్ నిజామాబాద్ : బక్రీద్ పండుగ సందర్భంగా ఈద్గాల వద్ద బందోబస్తు ఏర్పాట్లను పోలీస్ కమిషనర్



పీ సాయి చైతన్య పర్యవేక్షించారు. నిజామాబాద్ కమిషనరేట్ పరిధిలోని నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ పరిధిలోని ఈద్గాలు, మసీదు ల వద్ద ప్రత్యేక పికెట్లతో పాటు పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేశారు. ప్రధానంగా నిజామాబాదు లోని శాంతి నగర్ ఈద్గా, బోధన్ పట్టణంలోని నర్సి రోడ్డు ఈద్గాలను పోలీస్ కమిషనర్ స్వయంగా పర్యవేక్షించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిఘా వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ సమస్యలు రాకుండా అవసరమైన చోట ట్రాఫిక్ మళ్లింపు చర్యలు చేపట్టాలని సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా సీపీతో పాటు నిజామాబాద్ ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి, బోధన్ ఏసీపీ పీ శ్రీనివాస్, ఏసీపీ రవీందర్, సీఐలు, ఎస్సైలు ఉన్నారు.

### ఘనంగా బక్రీద్ పండుగ వేడుకలు.. చింతల్ న్యూ ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనలు



సత్యమేవ జయతే – వరంగల్ వరంగల్ : త్యాగానికి, విశ్వాసానికి, మానవతా విలువలకు ప్రాతినిధ్యం వహించి, మత, సామాజిక ఐక్యతను పెంపొందించే బక్రీద్ పండుగను ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. గ్రేటర్ వరంగల్ చింతల్‌లోని న్యూ ఈద్గాలో శనివారం ఉదయం ఈద్ నమాజును నిర్వహించారు. పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొని సమాజ శాంతి కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పండుగ సందర్భంగా ఈద్గాలో ముస్లిం మత పెద్దలు మాట్లాడుతూ.. బక్రీద్ అనేది త్యాగానికి, సమాజ ఐక్యతకు ప్రతీక అన్నారు. మానవత్వాన్ని, సహాయసహకారాన్ని నేర్పే పండుగ అని పేర్కొన్నారు.కుర్బానీ చేసి మాంసాన్ని బంధుమిత్రులతో పాటు పేదలతో పంచుకున్నారు. పండుగకు ప్రత్యేకంగా సిద్ధం చేసిన వంటకాలు బిర్యానీ, శీర్ ఖుర్మా, మటన్ కబాబ్‌లతో ముస్లిం కుటుంబాల్లో ఉత్సాహం నింపాయి. ఈ కార్యక్రమంలో చింతల్ న్యూ ఈద్గా అధ్యక్షుడు ఎండీ షర్ఫోద్దిన్, రహమతుల్లా షరీఫ్, వక్త సుభాన్, అబ్దుల్ బారి, సిరాజోద్దీన్, ఎంఎస్ సలీం సమియోద్దీన్ తజముల్, రహమతుల్లా ఖాన్, అక్రమ్, ఎస్‌కే అజీమ్, అంజద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బక్రీద్ పండుగ వేడుకలు.. చింతల్ న్యూ ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనలు



సత్యమేవ జయతే – వరంగల్ వరంగల్ : త్యాగానికి, విశ్వాసానికి, మానవతా విలువలకు ప్రాతినిధ్యం వహించి, మత, సామాజిక ఐక్యతను పెంపొందించే బక్రీద్ పండుగను ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. గ్రేటర్ వరంగల్ చింతల్‌లోని న్యూ ఈద్గాలో శనివారం ఉదయం ఈద్ నమాజును నిర్వహించారు. పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొని సమాజ శాంతి కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పండుగ సందర్భంగా ఈద్గాలో ముస్లిం మత పెద్దలు మాట్లాడుతూ.. బక్రీద్ అనేది త్యాగానికి, సమాజ ఐక్యతకు ప్రతీక అన్నారు. మానవత్వాన్ని, సహాయసహకారాన్ని నేర్పే పండుగ అని పేర్కొన్నారు.
కుర్బానీ చేసి మాంసాన్ని బంధుమిత్రులతో పాటు పేదలతో పంచుకున్నారు. పండుగకు ప్రత్యేకంగా సిద్ధం చేసిన వంటకాలు బిర్యానీ, శీర్ ఖుర్మా, మటన్ కబాబ్‌లతో ముస్లిం కుటుంబాల్లో ఉత్సాహం నింపాయి. ఈ కార్యక్రమంలో చింతల్ న్యూ ఈద్గా అధ్యక్షుడు ఎండీ షర్ఫోద్దిన్, రహమతుల్లా షరీఫ్, వక్త సుభాన్, అబ్దుల్ బారి, సిరాజోద్దీన్, ఎంఎస్ సలీం సమియోద్దీన్ తజముల్, రహమతుల్లా ఖాన్, అక్రమ్, ఎస్‌కే అజీమ్, అంజద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## గోవాలో తెలంగాణ నార్కోటిక్ బ్యూరో భారీ ఆపరేషన్.



సత్యమేవ జయతే– గోవా డ్రగ్స్ ముఠాలను పట్టుకున్న నార్కోటిక్ బ్యూరో.ఇద్దరు డీజేలతో పాటు పలువురు నిందితుల అరెస్ట్.70 మంది డ్రగ్స్ పెడ్లర్స్ స్థావరాలపై దాడులు.రూ.1.25 కోట్ల విలువైన డ్రగ్స్ స్వాధీనం.హవాలా మార్గంలో డ్రగ్స్ ముఠాకు డబ్బులు.హైదరాబాద్‌లో ఇద్దరు డాక్టర్లకు డ్రగ్స్ సరఫరా.ఇద్దరు డీజేలను అరెస్ట్ చేసిన పోలీసులు.గోవా నుంచి డ్రగ్స్ తెచ్చి హైదరాబాద్‌లో విక్రయం. గోవాలో ఆల్ప్రాజోలం తయారుచేస్తున్న మరో ముఠా.గోవాలోని సూర్యప్రభ ఫార్మా కంపెనీపై దాడులు.భారీగా ఆల్ప్రాజోలం స్వాధీనం.

## ఆపరేషన్ కగార్ ను నిలిపివేయాలి.. సీపీఐ, సీపీఎం డిమాండ్




సత్యమేవ జయతే – కరీంనగర్ కరీంనగర్ : కేంద్ర ప్రభుత్వం చేపట్టిన కగార్ ఆపరేషన్ వెంటనే నిలిపివేసి మావోయిస్టులతో చర్చలు జరపాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి, సీపీఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. నగరంలోని తెలంగాణ చౌక్ లో కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ శనివారం నిరసన ప్రదర్శన చేపట్టారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విలువైన అటవీ ఖనిజ సంపదను కార్పొరేట్ సంస్థలకు అప్పగించడానికి ఆపరేషన్ కగారు పేరుతో మావోయిస్టులను ఎన్కౌంటర్ చేస్తుందని ఆరోపించారు.

మావోయిస్టు సమస్యను రాజకీయ కోణంలో పరిశీలించి మావోయిస్టులతో కేంద్ర ప్రభుత్వం చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. గతంలో పలుమార్లు చర్చలకు సిద్ధమని మావోయిస్టులు లేఖల ద్వారా వెల్లడించినా కూడా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. ప్రజా సంఘాలు మేధావుల మధ్యవర్తిత్వంతో శాంతియుత మార్గం ద్వారా మావోయిస్టుల సమస్యను పరిష్కరించాలని వారు కోరారు . ఉగ్రవాద దేశంగా పాకిస్థాన్ ను పేర్కొన్న కేంద్ర ప్రభుత్వం ఆ దేశంతో చర్చలు జరుపుతుందని కానీ భారతీయులైన మావోయిస్టులతో ఎందుకు చర్చలు జరపటం లేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు ముకుంద రెడ్డి, ఎడ్ల రమేష్, నాగరాణి, సీపీఐ నాయకులు పైడిపల్లి రాజు, బుచ్చన్న యాదవ్, మల్లవ్వ, మంజుల తదితరులు పాల్గొన్నారు.

### పర్యావరణ దినోత్సవ వేడుకల సందర్భంగా జనపనార సంచులు పంపిణీ.. పాల్గొన్న జీఎం లలిత్ కుమార్




సత్యమేవ జయతే – గోదావరిఖని గోదావరిఖని : సింగరేణి కార్పొరేట్ ఆదేశాల మేరకు ఆర్జీ–1 ఏరియా జీఎం కార్యాలయం నందు ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని జీఎం కార్యాలయ ఉద్యోగులకు జనపనారా సంచుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్జీ–1 ఏరియా జీఎం డీ లలిత్ కుమార్ హాజరై జీఎం కార్యాలయ సివిక్ జీఎం ఆఫీస్ సిబ్బందికి జూట్ బ్యాగులను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ కార్పొరేట్ వారి ఆదేశాల మేరకు పర్యావరణ దినోత్సవ వేడుకలను కంపెని వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా జూట్ బ్యాగులను పంపిణీ చేస్తున్నట్లు చేశారు. పర్యావరణాన్ని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని దానికి ప్రతీ ఒక్కరూ తప్పని సరిగా పర్యావరణ పరిరక్షణకు పాటు పాడాలని సూచించారు. ప్రస్తుత పరిస్థితిలో భూతాపం విపరీతముగా పెరిగిపోతున్నదని, పర్యావరణం, ప్రకృతిని కాపాడుకోవాలని సూచించారు.

## యాద్గార్ పూర్ లో ఘనంగా బోనాల పండుగ



సత్యమేవ జయతే – నిజామాబాద్ నిజామాబాద్ : నిజామాబాద్ జిల్లా కోటగిరి మండలం యాద్గార్పూర్ గ్రామంలో శనివారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. గ్రామస్తుల ఆధ్వర్యంలో ఈ బోనాల గంగమ్మ తల్లి పండుగను ఘనంగా నిర్వహించారు. ఆడపడుచులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని బోనాలను ఊరేగింపు తీశారు. భాజా భజంత్రి లతో గ్రామంలో ఈ పండుగను ఘనంగా జరుపుకున్నారు.మహిళలు బోనాలతో గంగమ్మ తల్లి ఆలయం వద్దకు చేరుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ గ్రామంలో అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని, పంటలు బాగా పండాలని, పాడి బాగుండాలని గంగమ్మ తల్లిని కోరుతూ ప్రతీ సంవత్సరం పూజలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సత్యమేవ జయతే

ఆదివారం 08 జూన్ 2025

## ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నుండి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు మంత్రి పదవి .



సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లాతెలంగాణ రాష్ట్ర స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు మంత్రి పదవి వరించనుందా.... ? అంటే అవుననే సమాధానం వినిపిస్తుంది. తెలంగాణ రాష్ట్ర నూతన మంత్రి వర్గంలో ముగ్గురిలో ఒకరూ గడ్డం ప్రసాద్ కుమార్ ఉన్నట్లుగా తెలుస్తోంది. అయితే అధికారికంగా మాత్రం ప్రకటన రావాల్సి ఉంది. గతంలో మంత్రిగా సేవలు అందించిన అనుభవం అధిష్టానం పెద్దలతో స్పీకర్ కు ఉన్న అనుబంధం మంత్రి పదవి తప్పకుండా వస్తుందని అందరూ భావిస్తున్నారు. ప్రస్తుతం వికారాబాద్ జిల్లాలో సీనియర్ గా ఉన్న ప్రసాద్ కుమార్ కు మంత్రి పదవి ఇస్తేనే పార్టీకి అంత అనుకూలంగా ఉంటుందని పార్టీ పెద్దలు భావిస్తున్నట్లుగా తెలుస్తోంది. అయితే ముగ్గురు మంత్రుల పేరు ప్రకటించే వరకు వేచిచూడాల్సిందే.. భావిస్తున్నారు.

## టైగర్ కన్జర్వేషన్‌కు వ్యతిరేకంగా ఆదివాసీల ఆందోళన.. జిల్లా కేంద్రంలో భారీ ర్యాలీ



సత్యమేవ జయతే – కుమ్రంబీమ్ ఆసిఫాబాద్ కుమ్రంబీమ్ ఆసిఫాబాద్ : కాగజ్ నగర్ టైగర్ కన్జర్వేషన్ రిజర్వ్ రద్దు కోసం ఆదివాసీలు జిల్లా కేంద్రంలో ఆందోళన నిర్వహించారు. గత నెల 30న కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాను టైగర్ కన్జర్వేషన్ రిజర్వ్‌గా ప్రకటించి జారీ చేసిన జీవో 49 ను ఉపసంహరించుకోవాలని ఆదివాసీలు శనివారం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రం లో తుడుం దెబ్బ ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ వద్ద బైటాయించి నిరసన వ్యక్తం చేశారు.

టైగర్ జోన్ పేరిట ఆదివాసీలను వెళ్లగొట్టే ప్రయత్నాల్ని అడ్డుకుంటామని, దశాబ్దాలుగా అడవిని నమ్ముకుని బతుకుతున్న ఆదివాసీలకు అన్యాయం చేస్తే సహించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. అడవులను కాపాడడం, పులులను సంరక్షించడం పేరిట ప్రభుత్వం అటవీ శాఖ చేస్తున్న కుటిల ప్రయత్నాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఒప్పుకునేది లేదని స్పష్టం చేశారు.

ఆదివాసీలు, బడుగు బలహీన వర్గాల ప్రజల మీద అటవీ శాఖ అధికారుల దౌర్జన్యాలు వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకుంటున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు ప్రజలంతా ఏకం అవుతున్నారని అన్నారు. జీవో నంబర్ 49 రద్దు చేయకుంటే రాష్ట్ర వ్యాప్తంగా భారీ ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ముందుగా కుమ్రంభీం ,అంబేద్కర్ విగ్రహానికి నివాళి అర్పించి ,అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యే కోవ లక్ష్మి, మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ఆదివాసీల ఆందోళనకు మద్దతు పలికారు.

## రాజన్న ఆలయానికి పోటెత్తిన భక్త జనం.. దర్శనం కోసం క్యూ లైన్ లో భక్తుల పడిగాపులు





సత్యమేవ జయతే – వేములవాడ వేములవాడ : వేములవాడ రాజన్న దర్శించుకునేందుకు భక్తులు శనివారం పోటెత్తారు. సెలవు దినం కావడంతో దాదాపు 30 వేలకు మంది పైగా భక్తులు స్వామివారి దర్శకునేందుకు ఉదయం నుండే క్యూ లైన్ లో బారులు తీరారు. కోడె మొక్కు చెల్లించుకునే భక్తులకు స్వామివారి దర్శనానికి నాలుగు గంటల సమయం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. మళ్లీ వేసవి కాలాన్ని తలపిస్తున్న ఎండలతో క్యూ లైన్ లో గంటలకు కొద్దిగా వేచి ఉండడం ద్వారా మహిళలు చిన్నారులు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

ఎక్కడికక్కడ ఎండకు సేద తీరేందుకు నెత్తిన కొంగు వేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని భక్తులు వాపోయారు. మరోవైపు తాగునీరు కూడా అందకపోవడంతో వృద్ధులు చిన్నారులు అవస్తలపాలయ్యారు. భక్తుల తాకిడి ఎక్కువగా ఉండడంతో ఎప్పటికప్పుడు కోడె ముక్కు చెల్లించుకున్న భక్తులను ఆంజనేయస్వామి గేటు వద్ద నుండి లోనికి అనుమతిస్తుండగా ఒక్కసారిగా భక్తులు తరి రావడంతో తోపులాట జరుగుతుంది. రాజన్న ఆలయం మూసివేస్తారన్న ప్రచారంతో ప్రతినిత్యం 20వేలకు పైగా భక్తులు స్వామివారి సన్నిధి తరలివస్తుండగా ఆలయ పరిసరాలు కూడా కిటకిటలాడుతున్నాయి.

## ఎన్టీఆర్ చౌరస్తాలో కేవీపిఎస్ ఆధ్వర్యంలో ధర్నా ఈ నెల 9 తాండూర్ డిఎస్పీ కార్యాలయం ముట్టడి. కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు ఆర్. నవీన్ కుమార్..



సత్యమే వ జయతే వికారాబాద్ జిల్లా. శనివారం వికారాబాద్ జిల్లా కేంద్రం ఎన్టీఆర్ చౌరస్తాలో కెవిపిఎస్ దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేయడం జరిగిందిలిఈ సందర్భంగా కేవీపీస్,జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆర్ నవీన్ కుమార్ ఉప్పలి మల్కయ్య మాట్లాడుతూ.నిందితులని ఆదివారం లోపు అరెస్ట్ చేయకపోతే జూన్ 9 నాడు ఉదయం 10 గంటలకు తాండూర్ బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం నుండి కెవిపిఎస్ దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీగా వెళ్లి తాండూర్ డీఎస్పీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ గారి సొంత గ్రామం బెల్కటూరు దళితులకు ఆలయ ప్రవేశం లేకపోవడం,దళితులు పెళ్లి చేసుకొని భారత్ నిర్వహిస్తున్న సమయంలో అగ్రకులాస్తులు అడ్డుకోవడం చాలా దుర్మార్గమని హెచ్చరించారు.తెలంగాణ గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సొంత జిల్లాలోనె,కుల వివక్ష అంటరానితనం,దళితులపై దాడులు జరగడం సిగ్గు చేటు అని ఇప్పటికైనా తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ గారు జిల్లా కలెక్టర్ గారికి జిల్లా ఎస్పీ గారికి ఆదేశాలు జారీ చేసి నిందితులు వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తున్నాము.తాండూర్ మండలం,బెల్కటూరు గ్రామానికి చెందిన దళిత యువకుడు వినయ్ కుమార్ మే నెల 18 న వివాహం చేసుకొని అదే రోజు భారత్ ఊరేగింపు చేస్తున్న సందర్భంలో దళిత పెళ్లి కుమారుని పెండ్లి భరత్ ఊరేగింపు

అడ్డుకొని,దళితులపై దాడి చేసిన,

దళిత పెళ్లి కుమారుని పెండ్లి భరత్ ఊరేగింపు అడ్డుకొని,దళితులపై దాడి చేసిన అగ్రకుల కులదూహంకారులు, పెత్తందార్లను వెంటనే అరెస్ట్ చెయ్యాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

దేశానికి స్వాతంత్రం వచ్చి 78 సం రాలు అవుతున్న, మెరిసిపోతున్న తెలంగాణ అని రేవంత్ రెడ్డి ఇంకో వైపు చెబుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రత్యేకంగా మన గౌరవ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ ప్రాతినిధ్యం వహిస్తున్న గడ్డం ప్రసాద్ గారు పుట్టిన సొంత గ్రామంలో దళితులు వివాహం భరత్ ఊరేగింపు చేసుకొని దురదృష్టం ఉంది.దళితులకు రాజ్యాంగం కల్పించిన ఆర్టికల్ 14 ప్రకారం,సమానత్వం,లి

17 ప్రకారం కువివక్ష నిషేద్దాం,

21ప్రకారం కల్పించిన వ్యక్తిగత స్వేచ్ఛ, జీవించే హక్కులను అగ్రకుల పెత్తందార్లు కాలారాస్తున్న ప్రభుత్వం,పోలీస్ అధికారులు పట్టించుకోక పోవడం విడ్డురం అన్నారు.ఘటన జరిగి 12 రోజులు గడుస్తున్నా నేటికీ ఆ గ్రామాన్ని డీఎస్పి,సబ్ కలెక్టర్ సందర్శించక పోవడంపై అధికారులపై పలు అనుమానాలకు తావు ఇస్తుందన్నారు.ఆ గ్రామంలో దళితులకు నేటికీ దేవాలయ ప్రవేశం లేదు.ఆ గ్రామం లో కులవివక్ష,అంటరానితనం, దళితులపై దాడులు, దౌర్జన్యం నిరంతరం కొనసాగుతున్న ఆ దళితులు ఎన్నిసార్లు సంబందిత అధికారులకు పిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదు.ఇప్పటికైనా జిల్లా కలెక్టర్,ఎస్పి ఆ గ్రామాన్ని వెంటనే సందర్శించి బాధితులను పరామర్శించి దళితులను దేవాలయం ప్రవేశం కల్పించి,నిందితులను అరెస్ట్ చెయ్యాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేశార.ఇప్పటికైనా తాండూర్ డిఎస్పి గారు తక్షణమే అరెస్ట్ చేయకపోతే కేవీపీస్,దళిత,ప్రజా సంఘాల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు.ఇట్టి కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆర్ మహిపాల్ జిల్లా సహాయ కార్యదర్శి ఎడ్ల సురేష్,డివిజన్ నాయకులు జోగు.లాలయ్య,శ్రీనివాస్, చందర్ నాయక్, శంకర్ నాయక్ రాజు,జిన్నారం శ్రీశైలం , బర్వాదు కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రేడ్ లైసెన్సులపై రామగుండం బల్దియా అవగాహన ర్యాలీ




సత్యమేవ జయతే – కరీంనగర్ కరీంనగర్ : డీ అండ్ ఓ ట్రేడ్ లైసెన్సు ఫీజులపై రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకటస్వామి అవగాహన కల్పించారు. గోదావరిఖని మార్కండేయ కాలనీలో శనివారం కార్పొరేషన్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. నగర పాలక సంస్థ ఆదాయం పెరిగేందుకు వ్యాపార సంస్థలు నిర్వహిస్తున్న భవనాలను రెసిడెన్షియల్ కేటగిరి నుంచి కమర్షియల్ కేటగిరికి మార్చడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

అలాగే లైసెన్సు ఉన్న షాపుల కొలతలను పరీక్షించి సరిగా నమోదు అయ్యాయో, లేదోనని నిర్ధారించుకుంటున్నామన్నారు. ట్రేడ్ లైసెన్సు ఆన్లైన్లో పొందే విధానంపై వ్యాపారులకు అవగాహన కల్పించారు. అపరిచిత వ్యక్తుల నుంచి ఏలాంటి సందేశాలు వచ్చినా, ఫోన్ కాల్స్ వచ్చినా తక్షణమే స్పందించకుండా తగు విచారణ చేసుకోవాలన్నారు. మున్సిపల్ కార్యాలయంలో సంప్రదించి నిర్ధారించుకోవాలన్నారు. కార్యక్రమంలో నగర పాలక సంస్థ ఆర్ఐ శంకర్ రావు, ట్రేడ్ లైసెన్సు ఇన్చార్జి సంపత్, శానిటరీ ఇన్స్పెక్టర్లు నాగభూషణం, కుమారస్వామి, జూనియర్ అసిస్టెంట్ చంద్రారెడ్డి, శంకర్ స్వామి, వార్డు ఆఫీసర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## శాస్త్రవేత్తల సలహాలు తీసుకొని అధిక దిగుబడి సాధించాలి : కార్పొరేటర్ సువర్ణ



సత్యమేవ జయతే – వరంగల్ రూరల్ వరంగల్ రూరల్ : శాస్త్రవేత్తల సలహాలు, సూచనలు తీసుకొని అధిక దిగుబడిని సాధించాలని గ్రేటర్ వరంగల్ 37వ డివిజన్ కార్పొరేటర్ వేల్పుగొండ సువర్ణ రైతులకు సూచించారు. తూర్పు కోట పోచమ్మ గుడి ఆవరణలో రైతుల కోసం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ పేరుతో ప్రభుత్వం దేశవ్యాప్తంగా శాస్త్రవేత్తలు, రైతులతో సదస్సులు నిర్వాహిస్తోందని చెప్పారు.

కాలానికి అనుగుణంగా భూసార పరీక్షలు నిర్వహిస్తున్నారని తెలిపారు. శాస్త్రవేత్తల సూచనలు, సలహాలు తీసుకొని రైతులు మంచి దిగుబడి సాధించాలని సూచించారు. ఆధునాతన పద్ధతిలో పంటలు పండించి రైతులు సంపన్నులు కావాలని ఆకాంక్షించారు. అనంతరం శాస్త్రవేత్త డాక్టర్ సంజన, రిటైర్ వ్యవసాయ అధికారి సారంగపాణి, ఏఈఓ చంద్రకాంత్.. రైతులకు ఏయే పంటలు వేయాలో, ఎందులో ఎక్కువ దిగుబడి వస్తుందో, నేలల స్వభావం బట్టి ఎలాంటి పంటలు వేసి మంచి ఆదాయం సాధించాలో వివరించారు.ఈ కార్యక్రమంలో స్థానిక రైతులు తోటకూరి నర్సయ్య, బోలుగొడ్డు శ్రీనివాస్, చింతం రమేష్, వనపర్తి కరుణాకర్, శిరబోయిన ఎల్లయ్య, బిల్లా కిషోర్, కొమురయ్య, బేర నరేందర్, చింతం వినయ్, ఆరసం రాంబాబు, ఏసీరెడ్డి రమేష్, కుమార్, దేవేందర్, రాజు, ఐలయ్య, సారంగపాణి, శిరబోయిన శ్రీనివాస్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి : ఎంఈవో అనిల్ గౌడ్



సత్యమేవ జయతే – మహబుబానగర్ మహబుబానగర్ : ప్రభుత్వ బడుల బలోపేతంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై విద్యార్థుల సంఖ్యను పెంచే విధంగా ప్రభుత్వ ఉపాధ్యాయులకు సహకరించాలని మక్తల్ మండల విద్యాధికారి అనిల్ గౌడ్ కోరారు. మక్తల్‌లో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మండలంలోని ప్రతి గ్రామంలో ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీ నాయకులు యువజన సంఘాల నాయకులు, విద్యార్థి సంఘాలు, మహిళా సమైక్య సభ్యులు, అంగన్‌వాడీ టీచర్లు, మధ్యాహ్న భోజన పథకం ఏజెన్సీ సభ్యులు బడిఈడు పిల్లలందరినీ గుర్తించి ప్రభుత్వ బడిలో చేర్పించేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. చదువును మధ్యలో మానేసిన వారిని గుర్తించి పాఠశాలకు వచ్చే విధంగా ఉపాధ్యాయులు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కావలసిన మౌలిక వసతులన్నీ ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రైవేట్ బడుల కన్నా ప్రభుత్వ పాఠశాలలో నేడు విద్యాబోధన ఎంతో నాణ్యతగా అందుతుందని పేర్కొన్నారు. మండలంలోని తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ బడిలో చదివించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

## వివాదాస్పద పోస్టులు పెడితే చట్టరీత్యా చర్యలు : ఎస్పీ శరత్‌చంద్ర పవార్



సత్యమేవ జయతే – నల్గొండ నల్గొండ : సోషల్ మీడియాపై పోలీస్ శాఖ పూర్తిస్థాయి నిఘా ఏర్పాటు చేసిందని, ఎవరైనా వివాదాస్పద పోస్టులు పెడితే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్ అన్నారు. బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకుని శనివారం నల్లగొండ పట్టణంలోని మునుగోడు రోడ్డులో గల ఈద్గా వద్ద పోలీస్ బందోబస్తును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మత సామరస్యానికి ప్రతీక బక్రీద్ అని, పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలన్నారు.ప్రజలంతా మత సామరస్యాన్ని కాపాడుకుంటూ ఇతర మతాలను గౌరవించుకుంటూ పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలన్నారు. సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారాలు చేస్తే సహించేది లేదన్నారు. ప్రజలు సామాజిక మాధ్యమాల్లో వచ్చే వదంతులను నమ్మవద్దన్నారు. ప్రజలు ఆపద సమయంలో డయల్ 100 లేదా సంబదిత పోలీస్ స్టేషన్లను సంప్రదించవ్చని పేర్కొన్నారు.

సత్యమేవ జయతే

ఆదివారం 08 జూన్ 2025

# మోతాదుకు మించి ఎరువులు వాడొద్దు.. రైతులకు వ్యవసాయ నిపుణుల సలహాలు



సత్యమేవ జయతే – రంగారెడ్డి రంగారెడ్డి : వర్షాకాలం పంటల సాగులో రైతులు తగిన మోతాదులో ఎరువులు వాడాలని వ్యవసాయ నిపుణులు, వ్యవసాయాధికారులు సూచిస్తున్నారు. అవసరానికి మించి వినియోగించడం వల్ల పెట్టుబడి పెరగడంతో పాటు భూసారం దెబ్బతింటుందని గ్రామగ్రామాన అవగాహన సదస్సుల్లో వివరిస్తున్నారు. ఈ మేరకు గ్రామాల్లో నిర్వహిస్తున్న వ్యవసాయ సదస్సుల్లో రైతులకు అవగాహన కల్పిస్తూ పంటల సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పెద్ద ఎత్తున సూచనలు, సలహాలు చేస్తున్నారు.

అతివృష్టి, అనావృష్టి కారణంగా గత యాసంగి సీజన్‌లో సరైన దిగుబడులు లేక అన్నదాతలు ఇబ్బందుల్లో కూరుకుపోయారు. దీంతో రైతులు పెద్ద ఎత్తున నష్టాలు చవిచూశారు. ఈ క్రమంలో రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి, పెట్టుబడులు అదుపులో ఉంచుకోవాలని శాస్త్రవేత్తలు, వ్యవసాయశాఖ అధికారులు సూచిస్తున్నారు. భూసార పరీక్షల ఆధారంగా ఎరువులు వాడాలని సలహా ఇస్తున్నారు. తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించే మార్గాలపై దృష్టి సారించాలని అవగాహన కల్పిస్తున్నారు. ముఖ్యంగా రైతులు రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి సేంద్రియ ఎరువులపై మక్కువ పెంచుకోవాలని చెబుతున్నారు.

– రసాయన ఎరువులతో భూసారానికి అధిక నష్టం

చీడపీడల నివారణ కోసం రైతులు పెద్ద ఎత్తున రసాయన

## రాష్ట్రానికి కల్పతరువు కాళేశ్వరం.. సూర్యాపేట, కోదాడ దాకా నీరు అందించాం: హరీశ్ రావు

సత్యమేవ జయతే – హైదరాబాద్

హైదరాబాద్ : కాళేశ్వరం ప్రాజెక్టు రాష్ట్రానికి కల్పతరువని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా మొత్తం 20 లక్షల 33 వేల 572 ఎకరాలకు సాగునీరు అందిస్తే, ఒక్క ఎకరాకు నీళ్లు ఇవ్వలేదని కాంగ్రెస్ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ఒక ఏడాది కరువు వస్తే, ఎస్సారెస్పీకి కూడా నీళ్లను రివర్స్ పంపింగ్ చేశామన్నారు. తెలంగాణ భవన్‌లో కాళేశ్వరం ప్రాజెక్టుపై హరీశ్ రావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మిడ్ మానేర్ నుంచి ఎల్ఎండీకి నీళ్లు తెచ్చి, అక్కడి నుంచి ఎస్సారెస్పీ స్టేజ్ 1కు నీళ్లిచ్చామన్నారు. ఎస్సారెస్పీ స్టేజ్ 2లో తుంగతుర్తి, సూర్యాపేట, కోదాడ దాకా నీరు అందించామని చెప్పారు. కేసీఆర్ ప్రభుత్వం కాళేశ్వరం నీళ్లు పంపించి పంటలు కాపాడిందని తెలిపారు. ఇది వాస్తవమైన రిపోర్టు అని, నీటి పారుదలశాఖ అధికారులిస్తున్న నివేదిక అని వెల్లడించారు. కానీ కాంగ్రెస్ నాయకులు 50 వేల ఎకరాలే పారిందని దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.

'తెలంగాణ ఏర్పడక ముందు గోదావరి జలాల సద్వినియోగానికి ఎవరూ కృషి చేయలేదు. 2007 నుంచి 2014 వరకు కేంద్రంలో, మహారాష్ట్రలో, ఏపీలో కాంగ్రెస్ ప్రభుత్వాలే ఉన్నప్పటికీ తుమ్మడి హట్టి వద్ద ప్రాజెక్టు నిర్మాణం కోసం కేంద్రం నుంచి ఏ అనుమతి సాధించలేదు. బీఆర్ఎస్ పార్టీలో ఆలోచన చేసినం, తెలంగాణ పచ్చబడాలంటే గోదావరి జలాలే కావాలనుకున్నం. గోదావరి నది 1465 కిలోమీటర్లు ప్రవహిస్తుంటే, అందులో 750 కిలోమీటర్లు తెలంగాణలోనే ప్రవహిస్తున్నది. ఉమ్మడి ఏపీ రాష్ట్రంలో 1480 టీఎంసీల కేటాయింపులుంటే, తెలంగాణ వాటా 969 టీఎంసీలు. కానీ, వాస్తవంగా అందులో తెలంగాణ వాడకం ఏనాడూ 400 టీఎంసీలు మించలేదు. 2014 వరకు తెలంగాణలో గోదావరిపై కట్టిన ప్రాజెక్టులు ఎస్సారెస్పీ, దేవాదుల మాత్రమే.

తెలంగాణ ఉద్యమం ఉప్పెనలా వస్తే, తలొగ్గిన కాంగ్రెస్ ప్రభుత్వం.. తుమ్మిడిహెట్టి వద్ద ప్రాణహిత %–% చేవెళ్ల ప్రాజెక్టుకు రూపకల్పన చేసింది. అక్కడ నీటి లభ్యత ఉండదు. ప్రాణహిత–చేవెళ్ల నీటి నిల్వ సామర్థ్యం కేవలం 11 టీఎంసీలు మాత్రమే. కాళేశ్వరం ప్రాజెక్టు నీటి నిల్వ సామర్థ్యం 141 టీఎంసీలు.. రెండింటి మధ్య ఎంత తేడా.. 2014 వరకు కాంగ్రెస్ నాయకులు సర్వే, మొబిలైజేషన్ అడ్వాన్సుల కింద రూ.2328 కోట్లు కాంట్రాక్టర్లకు ఇస్తే, పనులు జరగనేలేదు. ఇందులో తట్టెడు మట్టి కూడా ఎత్తకుండా మొబిలైజేషన్ అడ్వాన్సుల పేరిట రూ.1052 కోట్లు కాంగ్రెస్ ప్రభుత్వం స్వాహా చేసిందని స్వయంగా కాగ్ తన రిపోర్టులో వెల్లడించింది. ఇట్లా ఆ పైసలు కాంగ్రెస్ నాయకులు తీసుకొని జేబులు నింపుకున్నరు.అప్పుడు మంత్రులుగా ఉన్నది కూడా ఇదే కోమటిరెడ్డి, ఉత్తమ్, శ్రీధర్ బాబులే. ఆనాడు రేవంత్ రెడ్డి తెలుగుదేశం పార్టీలో ఉండి విమర్శించిండు. జలయజ్ఞం కాదు.. ధనం యజ్ఞం అన్నడు. కానీ ఈరోజు రేవంత్ రెడ్డే కాంగ్రెస్ అవినీతిని వెనకేసుకొస్తున్నడు. ఈ మధ్య ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడిండు. ప్రాణహిత చేవెళ్ల కోసం మేం రూ.10 వేల కోట్లు ఖర్చు పెట్టినం, ఇంకో రూ.20 వేల కోట్లు పెడితే అయిపోతుండె అన్నడు. నేను లెక్కలన్నీ తీయిస్తే కాంగ్రెస్ ఖర్చు చేసింది రూ.3700



కోట్లు మాత్రమేనని తేలింది. ఎందుకీ గోబెల్స్ ప్రచారం?. ప్రాజెక్టు ఖర్చు పెరిగిందని దుష్ప్రచారం చేస్తున్నరు ఈ కాంగ్రెస్ నాయకులు. 2007లో రూ.17,875 కోట్లకు జీవో ఇచ్చి, ఏ పని చేయకుండానే ప్రాజెక్టు ఖర్చును రూ.38,500 కోట్లకు పెంచింది కూడా వీళ్లే. ఆ తర్వాత కేంద్రానికి పంపినపుడు రూ.40,300 కోట్లకు పెంచారు ఇదే కాంగ్రెస్ నాయకులు. ఇదీ వీళ్ల నిర్వాకం.' అని హరీశ్‌రావు అన్నారు.కాళేశ్వరం కమిషన్ ముందు విచారణకు వెళ్తామని హరీశ్ రావు చెప్పారు. ఇక్కడ ఎవరూ భయపడడం లేదని తెలిపారు. తమకేం భయం లేదని, బాజాప్తా విచారణకు హాజరవుతామని స్పష్టం చేశారు.– నీళ్లిచ్చి కన్నీళ్లు తుడిచిన కేసీఆర్‌పై అభాండాలు: హరీశ్‌రావు రాజకీయ లబ్ధి కోసమే కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. మేడిగడ్డ బ్యారేజీలో రెండు పిల్లర్లు కుంగితే మొత్తం కాళేశ్వర ప్రాజెక్టు కూలినట్లు చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నీళ్లిచ్చి కన్నీళ్లు తుడిచిన కేసీఆర్‌పై అభాండాలు వేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్, బీజేపీ కలిసి తెలంగాణ గొంతు పిసికే ప్రయత్నం చేస్తున్నాయని చెప్పారు. కాళేశ్వరంపై ప్రజలకు వాస్తవాలు తెలియాలని, తాము చెప్పే విషయాలు నూటికి నూరుపాళ్లు నిజమన్నారు. 'కాళేశ్వరం ప్రాజెక్టుపై దుష్ప్రచారాలు–వాస్తవాలు' అనే పేరుతో తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 'కాళేశ్వరం అంటే 3 బ్యారేజీలు, 15 రిజర్వాయర్లు, 19 సబ్‌స్టేషన్లు, 21 పంప్‌హౌస్‌లు, 203 కి.మీ సొరంగాలు, 1,531 కి.మీ గ్రావిటీ కాలువలు, 98 కి.మీ ప్రెజర్ మెయిన్స్, 141 టీఎంసీల స్టోరేజీ కెపాసిటీ, 530 మీటర్ల ఎత్తుకు నీటి ఎత్తిపోతలు. తమ్మిడిహట్టి నుంచి ఎల్లంపల్లికి నీరు ఎత్తిపోసేలా మొదట రూపకల్పన చేశారు. తమ్మిడిహట్టి వద్ద నీళ్లు తక్కువ ఉంటాయని ప్రాజెక్టును మేడిగడ్డకు మార్చాం. మేడిగడ్డ బ్యారేజీని 7 బ్లాకులుగా 85 పియర్లుగా నిర్మించారు. కాళేశ్వరం లేకుండా పంటలు పండాయని కాంగ్రెస్ చెబుతోంది. ఈ ప్రాజెక్టు వల్లనే యాసంగిలోనూ పంటలు పండాయి. ఈ ప్రాజెక్టుకు 3 వనరుల ద్వారా నీటి లభ్యత ఉంది. ఆ నీటితో వేలాది చెరువులు నింపొచ్చు. మేడిగడ్డ నుంచి మల్లన్న సాగర్ వరకు నిర్మించినవన్నీ వాడకంలోనే ఉన్నాయి. కాళేశ్వరం కింద కాలువ ద్వారానే 90 వేల ఎకరాలకు నీరు అందించొచ్చు.

రాష్ట్ర విభజన సమయంలో తెలంగాణకు గోదావరి జలాల్లో 940 టీఎంసీలు కేటాయించారు. తెలంగాణ గోదావరి జలాలను ఏనాడూ 400 టీఎంసీలకు మించి వాడుకోలేదు. ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్టుకు కాంగ్రెస్ ప్రభుత్వం నాలుగేళ్లలో అనుమతులు కూడా సాధించలేదు. ప్రాజెక్టు నిర్మాణాన్ని ప్రారంభించకుండానే కాలువల తవ్వకం పనులు చేపట్టారు. 2007లో ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్టు వ్యయాన్ని రూ.17 వేల కోట్లుగా చెప్పారు. ప్రాజెక్టు ప్రారంభించకముందే 2011నాటికి అంచనా వ్యయాన్ని రూ.40 వేల కోట్లకు పెంచారు.

ప్రాణహిత %–% చేవెళ్ల ప్రాజెక్టు ద్వారా కేవలం 11 టీఎంసీల నీటి మాత్రమే నిల్వ చేసే అవకాశం ఉండేది. కానీ, కేసీఆర్ ముందుచూపుతో కాళేశ్వరం ద్వారా 141 టీఎంసీల నీరు నిల్వ ఉండేలా 16 రిజర్వాయర్ల నిర్మాణం జరిగింది. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల, మేడారం, మల్కపేట, అనంతగిరి, రంగనాయక సాగర్, మల్లన్న సాగర్, కొండ పోచమ్మ సాగర్, బస్వాపూర్, గంధమల్ల, కొండం చెరువు, భూంపల్లి, మోతె, ధర్మారావుపేట, కాటేవాడి, ముద్దోజివాడి, తిమ్మక్కపల్లి రిజర్వాయర్లలో 141 నీటి నిల్వ సామర్థ్యం ఉంది. ఒక్క మల్లన్న సాగర్ లోనే 50 టీఎంసీల నీటి నిల్వ ఉంటుంది. ఎస్సారెస్పీకి నీళ్లు రానప్పుడు, కడెం నిండకుండా ఎల్లంపల్లికి కూడా నీళ్లు రానపుడు, మేడిగడ్డలో నీళ్లుంటాయి. ఎక్కడా నీళ్లు లేనపుడు కూడా నీళ్లు లభ్యమయ్యే పాయింట్ మేడిగడ్డ. వర్షాలు బాగా కురిసినపుడు ఎస్సారెస్పీ నుంచి మిడ్ మానేరుకు నీళ్లు తెచ్చుకున్నం.మిడ్ మానేర్ లో పంప్ చేసి నుంచి అన్నపూర్ణ, రంగనాయక సాగర్, మల్లన్న సాగర్, కొండ పోచమ్మ సాగర్ వరకు నీళ్లు తెచ్చుకున్నం. కాళేశ్వరంలో అంతర్భాగమైన వీటి అంతటా లక్షల ఎకరాల్లో పంటలు పండినయి. కాళేశ్వరం ప్రాజెక్టులో కట్టిన మోటార్లతోనే అన్నపూర్ణకు నీళ్లొచ్చినయి. అన్నపూర్ణలో పెట్టిన మోటార్లతో రంగనాయక సాగర్‌కు నీళ్లొచ్చినయి. రంగనాయక సాగర్ మోటార్లతో మిడ్ మానేర్‌కు నీళ్లొచ్చినయి. మిడ్ మానేర్ మోటార్లతో మల్లన్నసాగర్‌కు, అక్కడి మోటార్లతో కొండ పోచమ్మ సాగర్‌కు నీళ్లొచ్చినయి. ఇదంతా కాళేశ్వరంలో భాగంగానే.. వ్యవస్థ అంతా పనిచేయడం వల్లనే లక్షల ఎకరాల్లో పంట పండింది.

కాళేశ్వరం కింద ఒక్క ఎకరా పారలేదు అంటడు సీఎం రేవంత్ రెడ్డి. ఇక ఉత్తమ్ కుమార్ రెడ్డి అయితే, 50 వేల ఎకరాలు మాత్రమే సాగయింది అంటడు. ఇంకో కాంగ్రెస్ నాయకుడేమో లక్ష ఎకరాలే పారింది అంటడు. ఎవరి ఇష్టం వచ్చినట్లు వారు, ఒక్కో నాయకుడు ఒక్కో లెక్క చెబుతడు. కాళేశ్వరం నీళ్లతో ఇప్పటి వరకు నేరుగా 98,570 ఎకరాల కొత్త ఆయకట్టుకు నీరందింది. కాళేశ్వరం ప్రాజెక్టు కాల్వల ద్వారా నింపిన 456 మైనర్ ఇరిగేషన్ ట్యాంకుల ద్వారా 39,146 ఎకరాల కొత్త ఆయకట్టుకు నీరందింది. కాళేశ్వరం ప్రాజెక్టు నీటితో ఎస్సారెస్పీ స్టేజీ 1, ఎస్సారెస్పీ స్టేజీ 2 మరియు నిజాంసాగర్ నీటితో నింపిన 2143 మైనర్ ఇరిగేషన్ ట్యాంకుల ద్వారా 1 లక్షా 67 వేల కొత్త ఆయకట్టు సాగయింది. ఎస్సారెస్పీ స్టేజీ 1, ఎస్సారెస్పీ స్టేజీ 2, నిజాంసాగర్ ప్రాజెక్టులకు కాళేశ్వరం నీరందించి 17 లక్షల 8 వేల ఎకరాల ఆయకట్టును స్థిరీకరించడం జరిగింది. కాళేశ్వరం నీళ్లు కూడెల్లి వాగు, హల్దీ వాగుల ద్వారా 66 చెక్ డ్యాములతో మరో 20 వేల 576 ఎకరాలకు సాగునీరందింది.' అని హరీశ్‌రావు అన్నారు.

## వికారాబాద్ లో ఘనంగా పైలట్ రోహిత్ రెడ్డి జన్మదిన వేడుకలు..





సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా.శనివారం తాండూరు మాజీ శాసనసభ్యులు ,పైలెట్ రోహిత్ రెడ్డి గారి జన్మదిన వేడుకల్ని వికారాబాద్ లో ఘనంగా నిర్వహించడం జరిగింది. రోహిత్ రెడ్డి జన్మదిన సందర్భంగా వికారాబాద్ లోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన అనంతగిరి లిఅనంత పద్మనాభ స్వామి దేవాలయంలో వికారాబాద్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు యంగ్ లీడర్స్ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు, నిఖిల్ కిషోర్, బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, టైగర్ కృష్ణయ్య. టిఆర్ఎస్ యూత్ జిల్లా నాయకులు ఉంగురు. కృష్ణ ల ఆధ్వర్యంలో అనంతగిరిలో కేక్ కట్ చేయడం జరిగింది., దేవాలయంలో పూజారులు వేధ ఆశీర్వచనం, నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రోహిత్ రెడ్డి అభిమానులు పెద్ద ఎత్తున హాజరై , రోహిత్ రెడ్డి గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాదిరెడ్డిపల్లి మాజీ ఎంపిటిసి, ఏం.విజయ్ కుమార్, మాదిరెడ్డిపల్లి మాజీ సర్పంచ్ ప్రభాకర్, భూమోల. స్టాలిన్ తేజ, బాలవర్ధన్ రెడ్డి, జగన్, ప్రవీణ్ , రిషి, సుభాన్ రెడ్డి, గయాజ్, తిరుమలేష్ ,బందెయ్య, రవి, ఖలీల్, సోహెల్, హుబేద్, మరియు రోహిత్ రెడ్డి అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## 'కశ్మీర్-కన్యాకుమారి' కల నిజమైంది -దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ



సత్యమేవ జయతే– కాశ్మీర్ కాశ్మీరు దేశంలోని ఇతర ప్రాంతాలకు కలుపుతూ రైల్వే లింక్ పూర్తిచేయడం చరిత్రాత్మకమని పీఎం మోదీ అన్నారు. ఇవాళ చినాబ్ బ్రిడ్జి, వందే భారత్ రైలు ప్రారంభించి మాట్లాడారు. 'ఉధంపూర్–శ్రీనగర్– బారాముల్లా రైల్ లింక్(యు ఎస్ బి ఆర్ ఎల్) ప్రాజెక్టు పూర్తవడం సంతోషకరం. లక్షల మంది కల నెరవేరింది. భారత ఏకత్వం, సంకల్పానికి ఈ ప్రోగ్రామ్ నిదర్శనం. ఇన్నాళ్లు కశ్మీర్–కన్యాకుమారి అనేవాళ్లం. ఇప్పుడు అది నిజమైంది' అని వ్యాఖ్యా నించారు.

## అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి : బొడిగె అశోక్ గౌడ్



సత్యమేవ జయతే – మునుగోడు మునుగోడు : ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల్లో అనర్హులను ఏరివేసి, అర్హులకు మాత్రమే ఇండ్లు మంజూరు చేయాలని బీజేపీ నల్లగొండ జిల్లా కార్యదర్శి బొడిగె అశోక్ గౌడ్ అన్నారు. చండూరు మున్సిపల్, మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్లల్లో అర్హులైన పేద ప్రజలకు కాకుండా కాంగ్రెస్ నాయకులు వారి ఇష్టారీతిన అనర్హులకు ఇండ్లు పెట్టిస్తున్నట్లు తెలిపారు. అధికారులు క్షేత్రస్థాయిలో మరలా విచారణ చేసి పేద ప్రజలకు న్యాయం చేయాలని కోరారు. లేనిచో బీజేపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో మండల మున్సిపల్ అధ్యక్షుడు ముదిగొండ ఆంజనేయులు, పందుల సత్యం గౌడ్, రాష్ట్ర ఓబీసీ మోర్చా అధికార ప్రతినిధి కోమటి వీరేశం, సింగిల్ విండో డైరెక్టర్ బోడ ఆంజనేయులు, జిల్లా కౌన్సిల్ సభ్యులు నకిరేకంటి లింగస్వామి, భూతరాజు శ్రీహరి, జిల్లా నాయకుడు ఇరిగి ఆంజనేయులు, పార్టీ ప్రధాన కార్యదర్శులు పడసనబోయిన శ్రీను, భూతరాజు స్వామి, సోమ శంకర్, ఆవుల అశోక్ యాదవ్, పార్టీ ఉపాధ్యక్షులు కోమటి ఓంకారం, జెట్టి యాదయ్య, నలపరాజు యాదగిరి, చెనగాని శేఖర్, పల్లెగోని చంద్రమౌళి పాల్గొన్నారు.

## సమస్యలను దశల వారిగా పరిష్కరిస్తున్నాం : చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి



సత్యమేవ జయతే – చెర్లపల్లి చెర్లపల్లి : చర్లపల్లి డివిజన్‌లో నెలకొన్న సమస్యలను దశలవారిగా పరిష్కరిస్తున్నామని జీహెచ్ఎంసీ స్టాడింగ్ కమిటీ సభ్యురాలు, చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని కుషాయిగూడ, వీఎన్‌రెడ్డి నగర్‌లో ఇంజినీరింగ్ ఏఈ స్వరూప, కాలనీవాసులతో కలిసి పర్యటించి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అభివృద్ధి పనులను పరిశీలించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. డివిజన్ పరిధిలోని కాలనీల్లో పర్యటించి స్థానిక సమస్యలను తెలుసుకొని పరిష్కరిస్తున్నామని తెలిపారు. డివిజన్‌లో చేపట్టిన అభివృద్ధి పనులు త్వరతగతిన పూర్తి చేయడంతోపాటు నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా పరిశీలిస్తున్నామన్నారు. కాలనీలలో సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు వెంకట్‌రామిరెడ్డి, రంగారెడ్డి, వీరయ్య, రామచంద్రం, రాజశేఖర్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి, బాల్‌రాజు, నగేశ్, హనుమంత్‌రెడ్డి, అంజిరెడ్డి, లక్ష్మాచారి, సాయి, కృష్ణ, కుమారస్వామి, వెంకట్, సాయిలక్ష్మి, నర్సింహ్మా తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్‌కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు : హెచ్‌ఎం సాంబయ్య



సత్యమేవ జయతే – మెదక్ మెదక్ : ప్రభుత్వ పాఠశాలలో ఉన్నత చదువులు చదివిన అర్హత కలిగిన ఉపాధ్యాయులు ఉంటారని, దీంతో నిరుపేద పిల్లలకు నాణ్యమైన విద్య అందుతుందని వెల్దుర్తి ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం సాంబయ్య అన్నారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా రెండవ రోజైన శనివారం వెల్దుర్తి పట్టణంలోని బోదులగూడెం గ్రామంలో ఉపాధ్యాయులతో కలిసి ఇంటింటికి వెళ్లారు. ప్రైవేట్ పాఠశాలలకు వెళుతున్న విద్యార్థులు, బడీడు పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులతో మాట్లాడి విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు.అలాగే బడీడు పిల్లలను పాఠశాలలో చేర్చుకున్నారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం సాంబయ్య తల్లిదండ్రులతో మాట్లాడుతూ.. పాఠశాలల్లో అన్ని అర్హత కలిగిన పోటీ పరీక్షలలో ఎంపికైన ఉపాధ్యాయులు విద్యాబోధన చేస్తారని.. తద్వారా పిల్లలకు మంచి బోధన అందుతుందన్నారు. అలాగే పాఠశాలలో క్రీడలతోపాటు మధ్యాహ్నం మంచి ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందించడం జరుగుతుందన్నారు.ప్రైవేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు రూపుదిద్దుకున్నాయన్నారు. కావున విద్యార్థుల తల్లిదండ్రులు లక్షలు వెచ్చించి ప్రైవేటు పాఠశాలల్లో తమ పిల్లలను చేర్పించి ఆర్థిక ఇబ్బందులకు గురికావొద్దని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి మంచి విద్యాబోధనను పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

## మోదీకి పెళ్లి కార్డు పంపిన తెలంగాణ వాసి.. రిటర్న్ గిఫ్ట్ ఇదే!



प्रधान मंत्री
Prime Minister

New Delhi
ज्येष्ठ 09, शक संवत् 1947
30 May, 2025

Smt. Maddela Suguna Ji,

Congratulations on the wedding of Shiva Kumar with Lalitha.
May their marriage be blessed with constant joy, good health and success.

With blessings,

(Narendra Modi)

సత్యమేవ జయతే–మహబూబాబాద్ జిల్లా మహబూబాబాద్ జిల్లా బయ్యారానికి చెందిన మద్దెల సుగుణ, శోభన్‌బాబు దంపతుల కుమార్తె గౌతమి వివాహం 2022 ఫిబ్రవరి 20న జరిగింది. పెళ్లికి ప్రధాని మోదీని ఆహ్వానిస్తూ ఆమె %ప్రామీ%కు లేఖ రాయగా, శుభాకాంక్షలతో కూడిన లేఖ ప్రధాని కార్యాలయం నుంచి వచ్చింది. మళ్లీ ఇప్పుడు 2025 మే 23న గౌతమి సోదరుడు శివకుమార్ పెళ్లికి ప్రధాని కార్యాలయానికి ఆహ్వాన పత్రిక పంపగా, రిటర్న్ గిఫ్ట్‌గా గురువారం మరోసారి మోదీ ఆశీర్వాదంతో లేఖ అందింది.

సత్యమేవ జయతే

ఆదివారం 08 జూన్ 2025

# నరేంద్ర మోడీ 11 సంవత్సరాల పరిపాలనపై సమావేశం

సత్యమేవ జయతే - బాలనగర్ మండలం, మహబూబ్ నగర్ జిల్లా బాల నగర్ మండలం భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు గోపాల్ నాయక్ గారి ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ మండలం సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా మండల ప్రభారి అశోక్ గుప్తా గారు పాల్గొన్నారు, జాతీయ పార్టీ ఇచ్చిన సూచన మేరకు ఆపరేషన్ సింధూరం పై మండల నాయకులు తీర్మానించడం జరిగింది దానికి వచ్చినటువంటి అతిథులు ఆమోదించారు.అలాగే కాంగ్రెస్, బి ఆర్ ఎస్ పార్టీ లో పలు సమస్యల పై తీర్మానించడం జరిగింది, అలాగే ఈనెల 15వ తేదీలోపు మండల మోర్చ కమిటీలు ,బూత్ కమిటీలు ,శక్తి కేంద్రం సంబంధించిన కమిటీలు పూర్తి చేయాలని



నిర్ణయించుకున్నాము, గ్రామస్థాయిలోని కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, మన ప్రియతమ భారత ప్రధాని మంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారు 11 సంవత్సరాల పూర్తి కాలంలో ప్రధానిగా విజయవంతంగా ముందుకు వెళ్తూ మన భారతదేశ గొప్పతనం ఇతర దేశాలకు చాటి చెపుతూ ఎలాగైతే ముందుకు వెళ్తున్నారో అట్టి విషయం గురించి చర్చించుకుని గ్రామ లలోనీ ప్రజలకు వివరించాలని తెలియజేశాము,

# నేడు సీఎం రేవంత్ రెడ్డి మంత్రివర్గ విస్తరణ?

సత్యమేవ జయతే- హైదరాబాద్

గత కొంతకాలంగా తెలంగాణ మంత్రివర్గ విస్తరణ పై కొనసాగుతున్న ఊహగానాలకు నేడు తెరపడనుంది,తెలంగాణ మంత్రి వర్గ విస్తరణకు కాంగ్రెస్ హైకమాండ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోం ది. రేపు తెలంగాణ మంత్రి వర్గ విస్తరణ ఉండే అవకా శం ఉన్నట్లు సమాచారం. మొత్తం ముగ్గురికి చోటు దక్కే అవకాశాలు ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది.

ప్రస్తుతం ఖాళీగా ఉన్న ఆరు మంత్రి పదవులలోంచి.. తొలి విడతలో ముగ్గురికి చోటు దక్కనుంది. ఈ విస్తరణ ప్రభుత్వంపై ప్రజల విశ్వాసాన్ని పెంపొందించ దానికి, అన్ని వర్గాలకు సమతుల్య ప్రాతినిధ్యం కల్పించడానికి ఒక ముఖ్యమైన అడుగుగా భావిస్తున్నారు.

మంత్రివర్గ విస్తరణలో కొత్తగా ఎవరికీ చోటు దక్కుతుందని,రాజకీయ వర్గంలో ప్రస్తుతం తీవ్ర చర్చనీయాంశంగా మారిం ది. కాంగ్రెస్ హైకమాండ్, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎంపిక చేసేటప్పుడు పలు కీలక అంశాలను పరిగణన లోకి తీసుకునే అవకాశం ఉంది. సామాజిక సమతుల్యత, ప్రాంతీయ ప్రాతినిధ్యం, ఎన్నికల్లో అభ్యర్థుల పనితీరు, పార్టీ పట్ల వారి విధేయత, అనుభవం వంటి అంశాలు ఎంపికలో ప్రధాన పాత్ర పోషిస్తాయి.

పి. సుదర్శన్ రెడ్డి,బోధన్ ఎమ్మెల్యే,నిజామాబాద్ జిల్లా నుంచి



ఈయన పేరు దాదాపు ఖాయంగా వినిపిస్తోంది. ఈయనకు మంత్రి పదవి దక్కే అవకా శం ఉందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మునుగోడు ఎమ్మెల్యే: రెడ్డి,సామాజిక వర్గం నుంచి కీలక ప్రాతినిధ్యం కల్పించే అవకాశం ఉంది. ఈయన పేరు కూడా మంత్రివర్గ రేసులో ప్రముఖంగా వినిపిస్తోంది.

గడ్డం వివేక్ వెంకటస్వామి చెన్నూర్ ఎమ్మెల్యే

ఆదిలాబాద్ జిల్లా నుంచి, షెడ్యూల్డ్ కులాల (ఎస్సీ) ప్రాతినిధ్యం కోసం ఈయన పేరును పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. పార్టీలో చేరేటప్పుడే ఈయనకు మంత్రి పదవిపై హామీ ఇచ్చినట్లు వార్తలున్నాయి.

వాకిటి శ్రీహరి మక్తల్ ఎమ్మెల్యే

ముదిరాజ్ సామాజిక వర్గం నుంచి ప్రాతినిధ్యం కల్పించాలనుకుంటే మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన శ్రీహరి పేరు రేసులో ఉంది.

అమీర్ అలీ ఖాన్ ఎమ్మెల్సీ

కాంగ్రెస్ పార్టీలోని ఏకైక మైనారిటీ శాసనసభ్యుడు కావడంతో, మైనారిటీ ప్రాతినిధ్యం కోసం ఈయనకు మంత్రి పదవి దక్కే అవకాశం ఉంది.

మల్ రెడ్డి రంగారెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే

రంగారెడ్డి జిల్లా నుంచి, రెడ్డి సామాజిక వర్గం నుంచి ఈయన పేరు కూడా పరిశీలనలో ఉన్నట్లు సమాచారం.

తుది జాబితా పార్టీ అధిష్టా నం నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. నేడు సాయం త్రం రాజ్ భవన్ నుండి అధికారిక ప్రకటన వెలువ డనున్నట్లు సమాచారం

# రాజకీయ లబ్ది కోసమే కాళేశ్వరం ప్రాజెక్టు పై తప్పుడు ప్రచారం: మాజీ మంత్రి హరీష్ రావు!

సత్యమేవ జయతే- హైదరాబాద్

రాజకీయ లబ్ది కోసమే కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు,విమర్శించారు. మేడిగడ్డ బ్యారేజీలో రెండు పిల్లర్లు కుంగితే మొత్తం కాళేశ్వర ప్రాజెక్టు కూలినట్లు చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నీళ్లిచ్చి కన్నీళ్లు తుడిచిన కేసీఆర్‌పై అభాండాలు వేస్తున్నారని మండిపడ్డారు.

కాంగ్రెస్, బీజేపీ కలిసి తెలంగాణ గొంతు పిసికే ప్రయత్నం చేస్తున్నాయని చెప్పారు. కాళేశ్వరంపై ప్రజలకు వాస్తవాలు తెలియాలని, తాము చెప్పే విషయాలు నూటికి నూరుపాళ్లు నిజమన్నారు. 'కాళేశ్వరం ప్రాజెక్టుపై దుష్ప్రచారాలు-వాస్తవాలు' అనే పేరుతో తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు.

ఈ సందర్భంగా మాట్లాడు తూ.. 'కాళేశ్వరం అంటే 3 బ్యారేజీలు, 15 రిజర్వా యర్లు, 19 సబ్‌స్టేషన్లు, 21 పంప్‌హౌస్‌లు, 203 కి.మీ సొరంగాలు, 1,531 కి.మీ గ్రావిటీ కాలువలు, 98 కి.మీ ప్రెజర్ మెయిన్స్, 141 టీఎంసీల స్టోరేజీ కెపాసిటీ, 530 మీటర్ల ఎత్తుకు నీటి ఎత్తిపోతలు. తమ్మిడిహట్టి నుంచి ఎల్లంపల్లికి నీరు ఎత్తిపోసేలా మొదట రూపకల్పన చేశారు.

తమ్మిడిహట్టి వద్ద నీళ్లు తక్కువ ఉంటాయని ప్రాజెక్టును మేడిగడ్డకు



మార్చాం. మేడిగడ్డ బ్యారేజీని 7 బ్లాకులుగా 85 పియర్లుగా నిర్మించారు. కాళేశ్వరం లేకుండా పంటలు పండాయని కాంగ్రెస్ చెబుతోంది. ఈ ప్రాజెక్టు వల్లనే యాసంగి లోనూ పంటలు పండాయి. ఈ ప్రాజెక్టుకు 3 వనరుల ద్వారా నీటి లభ్యత ఉంది. ఆ నీటితో వేలాది చెరువులు నింపొచ్చు. మేడిగడ్డ నుంచి మల్లన్న సాగర్ వరకు నిర్మించి నవ న్నీ వాడకంలోనే ఉన్నాయి. కాళేశ్వరం కింద కాలువ ద్వారానే 90 వేల ఎకరాల కు నీరు అందించొచ్చు.

రాష్ట్ర విభజన సమయంలో తెలంగాణకు గోదావరి జలాల్లో 940 టీఎంసీలు కేటాయించారు. తెలంగాణ గోదావరి జలాలను ఏనాడూ 400 టీఎంసీలకు మించి వాడుకోలేదు. ప్రాణ హిత-చేవెళ్ల ప్రాజెక్టుకు కాంగ్రెస్ ప్రభుత్వం నాలుగే ళ్లలో అనుమతులు కూడా సాధించలేదు. ప్రాజెక్టు నిర్మాణాన్ని ప్రారంభించ కుండానే కాలువల తవ్వకం పనులు చేపట్టారు.

2007లో ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు వ్యయాన్ని రూ.17 వేల కోట్లుగా చెప్పారు. ప్రాజెక్టు ప్రారంభించక ముందే 2011నాటికి అంచనా వ్యయాన్ని రూ.40 వేల కోట్లకు పెంచారు.ప్రాణహిత %-% చేవెళ్ల ప్రాజెక్టు ద్వారా కేవలం 11 టీఎంసీల నీటి మాత్రమే నిల్వ చేసే అవకాశం ఉండేది.

కానీ, కేసీఆర్ ముందు చూపుతో కాళేశ్వ రం ద్వారా 141 టీఎంసీల నీరు నిల్వ ఉండేలా 16 రిజర్వాయర్ల నిర్మాణం జరిగింది. మేడిగడ్డ, అన్న రం, సుందిళ్ల, మేడారం, మల్కపేట, అనంతగిరి, రంగనాయక సాగర్, మల్లన్న సాగర్, కొండ పోచమ్మ సాగర్, బస్వాపూర్, గంధమల్ల, కొండం చెరువు, భూంపల్లి, మోతె, ధర్మారావుపేట, కాటేవాడి, ముద్దోజివాడి, తిమ్మక్కపల్లి రిజర్వాయర్ల లో 141 నీటి నిల్వ సామర్థ్యం ఉందన్నారు.

ఒక్క మల్లన్న సాగర్ లోనే 50 టీఎంసీల నీటి నిల్వ ఉంటుంది. ఎస్సారెస్పీకి నీళ్లు రానప్పుడు, కడెం నిండకుండా ఎల్లంపల్లికి కూడా నీళ్లు రానపుడు, మేడిగడ్డలో నీళ్లుంటాయి. ఎక్కడా నీళ్లు లేనపుడు కూడా నీళ్లు లభ్యమయ్యే పాయింట్ మేడిగడ్డ. వర్షా లు బాగా కురిసినపుడు ఎస్సారెస్పీ నుంచి మిడ్ మానేరుకు నీళ్లు తెచ్చుకు న్నామన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైవేట్ పాఠశాలల కంటే నాణ్యమైన విద్యను అందిస్తున్నాం...

## బడిబాట కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి

## అవగాహన కల్పిస్తున్న ఉపాధ్యాయులు...

సత్యమేవ జయతే-గుమ్మడిదలప్రభుత్వ పాఠశాలల్లో ప్రైవేట్ పాఠశాలల కంటే నాణ్యమైన విద్యను అందిస్తున్నామని బడిబాట కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులు ఇంటింటికి వెళ్లి శనివారం అవగాహన కల్పిస్తున్నరు గుమ్మడిదల గ్రామంలో గ్రామంలో ఉపాధ్యాయులు, విద్యా శాఖ అధికారులు పర్యటించి ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ పాఠశాలల్లో ఉండే నాణ్యమైన విద్యా అవకాశాలను వివరించారు. ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అందించేందుకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటోందని సూచించారు ఈ సందర్భంగా సీజీఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ %-% ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణం పెంచడమే లక్ష్యంగా పనిచేస్తున్నాయన్నారు మౌలిక వసతుల కల్పనకు




తమ ట్రస్ట్ ముందుంటుందని తెలిపారు ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలో చేరేలా ప్రతి ఇంటికీ వెళ్తూ అవగాహన కల్పిస్తున్న ఉపాధ్యాయులను అభినందించారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా ప్రభుత్వ పాఠశాలలపై విశ్వాసం పెరుగుతుందన్నారు.

# శ్రీ లలితా దేవి ఆలయాన్ని సందర్శించిన మాజీ ఎమ్మెల్యే





సత్యమేవ జయతే నారాయణ ఖేడ్‌నారాయణఖేడ్ పట్టణంలో నూతనంగా నిర్మించిన శ్రీ లలితాంబిక సహిత, శివ, గణపతి, సుబ్రమణ్య, శ్రీ చక్ర నాగదేవత విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించిన లిగౌరవ నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి, వారితోపాటు మాజీ జడ్పీటీసీ లక్ష్మీబాయి రవీందర్ నాయక్, పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్, మాజీ సర్పంచ్ సంగప్ప, మండల పార్టీ ఉపాధ్యక్షులు నర్సింలు యాదవ్, కురుమ సంఘం తాలూకా ఉపాధ్యక్షులు నల్గొండ, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గోపాల్, మాజీ కో ఆప్షన్ సభ్యులు అంబదాస్,యువత అధ్యక్షులు మచ్చేందర్, లైన్స్ క్లబ్ అధ్యక్షులు సాయి సంగమేశ్వర్ సెట్, తదితరులు ఉన్నారు

# గచ్చిబౌలి ఏఐజీ ఆస్పత్రిలో అగ్ని ప్రమాదం



సత్యమేవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్ : హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఏషియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రో ఎంట్రాలజీ (ఏఐజీ) ఆస్పత్రిలో శనివారం ఉదయం స్వల్ప అగ్నిప్రమాదం జరిగింది. ఆస్పత్రి గ్రౌండ్‌ఫ్లోర్‌లో షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగాయి. దీంతో అప్రమత్తమైన ఆస్పత్రి సిబ్బంది వెంటనే మంటలను అదుపు చేసేందుకు తమవంతు ప్రయత్నం చేస్తూ అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందజేశారు.

ఆస్పత్రి సిబ్బంది సమాచారం మేరకు ఘటనాస్థలికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి హాని జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. కాగా గ్రౌండ్‌ఫ్లోర్‌లో పార్క్ చేసిన అంబులెన్స్‌లో షార్ట్‌సర్క్యూట్ కారణంగానే మంటలు చెలరేగినట్లు సమాచారం.

## నూతన ఎస్సైని సన్మానించిన నాయకులు.




( సత్యమేవ జయతే మెదక్/ అల్లాదుర్గం జున్ 07:)అల్లాదుర్గం మండల నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ శంకర్ ను బిజెపి జిల్లా నాయకులు ,అల్లాదుర్గం నియోజకవర్గ సాధన సమితి అధ్యక్షులు కంచరి బ్రహ్మం, కాంగ్రెస్ నాయకులు మద్దూరు సురేష్, మధు, మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు . సందర్భంగా శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ. మండల ప్రజలకు శాంతి భద్రతల పరిరక్షణకు తమ వంతు సహకారం అందిస్తామన్నారు. అదేవిధంగా వివిధ పార్టీల రాజకీయ నాయకులు పలు సంఘాల నాయకులు శాంతి భద్రతలకు సహకరించాలని ఎస్సై శంకర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు , గోపాల్, మహేష్, విట్టల్ రెడ్డి నాయకులు తదితరులు ఉన్నారు.

## బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

## చింతా ప్రభాకర్



సత్యమేవ జయతే- సంగారెడ్డి త్యాగానికి ప్రతీకగా జరుపుకునే బక్రీద్ (ఈద్ ఉల్ అజ్ ) పండుగ సందర్భంగా ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు....ఇస్లాం ప్రవక్తల్లో ఒకరైన ఇబ్రహీం అస్సలామ్, అల్లాహ్ ఆజ్ఞను శిరసావహించి తన కుమారుడిని సైతం బలి ఇచ్చేందుకు సిద్ధం కావడాన్ని స్మరిస్తూ ప్రపంచవ్యాప్తంగా ముస్లింలు ఈ పండుగ జరుపుకుంటున్నారని గుర్తు చేశారు....జీవితంలో ఎదురయ్యే సమస్యలకు భయపడకుండా, దేవుడిపై విశ్వాసంతో సన్మార్గంలో జీవనం సాగించాలని బక్రీద్ పండుగ మానవాళికి గొప్ప సందేశాన్ని ఇస్తుందన్నారు....

## రైలు ఎక్కబోయి జారి పడి..

## యువకుడు మృతి



సత్యమేవ జయతే-సికింద్రాబాద్ హనీమూన్‌కు బయలుదేరిన నవ దంపతుల ప్రయాణం విషాదంగా ముగిసింది. వరంగల్‌కు చెందిన ఉరగొండ సాయి(28)కి 3 నెలల క్రితం వివాహమైంది. హనీమూన్‌కు గోవా వెళ్లడం కోసం శుక్రవారం ఉదయం భార్య, బావమరిది, స్నేహితులతో కలిసి సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో రైలు ఎక్కారు. వాటర్ బాటిల్ కొనేందుకు సాయి వెళ్లగా రైలు బయలుదేరడంతో స్నేహితులు చైన్ లాగారు. దీంతో ఆర్పీఎఫ్ పోలీసులు ప్రశ్నించగా సాయి ఫైన్ చెల్లిస్తామని.. వదిలిపెట్టమని కోరుతుండగా రైలు బయలుదేరింది. దీంతో అతడు రైలు ఎక్కేందుకు ప్రయత్నించగా కాలు జారి రైలు, ప్లాట్‌ఫాం మధ్య పడిపోయి తీవ్ర గాయాలతో చికిత్స పొందుతూ చనిపోయాడు....

## జాతీయ రహదారి నిర్మాణంలో నాసిరక పనులు

## %-% ప్రజల ప్రాణాలతో చెలగాటం!.. అలిగే జీవన్





సత్య మేవ జయతే మనూర్సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గ పరిధిలో జరుగుతున్న జాతీయ రహదారి (161%దీ%) నిర్మాణం సంబంధించి %వీ=రాూ% కన్వీనర్ అలిగే జీవన్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. పలు ప్రాంతాల్లో ప్రమాద హెచ్చరికలు లేకుండా, నాణ్యత ప్రమాణాలు పాటించకుండా నిర్మాణ పనులు నడుస్తున్న విషయం హృదయవిదారకంగా ఉంది. ప్రతిరోజూ ఈ మార్గం మీద ప్రయాణిస్తున్న గ్రామస్తులు, చిన్న పిల్లలు, వృద్ధులు తీవ్రమైన ప్రమాదాలను ఎదుర్కొంటున్నారు. పనులు జరుగుతున్న ప్రదేశాల్లో హెచ్చరిక బోర్డులు, బ్యారికేడ్లు, లైటింగ్ లేకపోవడం కేవలం నిర్లక్ష్యం కాదు %-% ఇది చట్టాల ఉల్లంఘన కూడా.

%వీ=రాూ% నేత అలిగే జీవన్ స్థలానికి వెళ్లి పరిశీలించినప్పుడు కింది నెగ్లిజెన్స్‌లు కనుగొన్నారు:

నాసిరక నిర్మాణ సామగ్రి

రెయిన్ వాటర్ డ్రెయిన్ లేనితనం

బైపాస్ మార్గాలకు సరైన సూచనలు లేకపోవడం

పాదచారుల కోసం అనుకూల ఏర్పాట్లు లేకపోవడం



ప్రమాద హెచ్చరిక బోర్డులు, రిఫ్లెక్టర్లు లేకపోవడం

మా డిమాండ్లు:

1. నిర్మాణ పనులపై స్వతంత్ర నిపుణుల కమిటీ ద్వారా విచారణ చేపట్టాలి.
2. ప్రజల భద్రత కోసం తక్షణ ప్రమాద హెచ్చరికల ఏర్పాటు చేయాలి.
3. నాసిరకంగా పనిచేస్తున్న కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలి.
4. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు జరగకుండా ప్రామాణిక నిర్మాణ మార్గదర్శకాలు ఖచ్చితంగా అమలు చేయాలి.

## హైదరాబాద్ లో నేడు చేపమందు పంపిణీ



సత్యమేవ జయతే- హైదరాబాద్మృగశిర కార్తెను పురస్కరించుకుని ఆస్తమా బాధితులకు చేప ప్రసాదం పంపిణీ కోసం నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్లో ఏర్పాట్లు చకచకా సాగుతున్నాయి.ఈ నెల 8వ తేదీన ఉదయం 9 గంటలకు చేప ప్రసాదం పంపిణీ ప్రారంభమై, 9న ఉదయం 9 గంటల వరకు కొనసాగనుంది.లి రద్దీని దృష్టిలో ఉంచుకుని ఈ సారి 42 క్యూ లైన్లను ఏర్పాటు చేశారు.లి పంపిణీ కోసం ఫిషరీస్ శాఖ లక్ష చేప పిల్లలను సిద్ధంగా ఉంచింది. చేప ప్రసాద కార్యక్రమాన్ని స్పీకర్ ప్రసాద్‌రావు ప్రారంభిస్తారని, మంత్రి పొన్నం ప్రభాకర్ తదితరులు పాల్గొంటున్నట్లుగా ఫిషరీస్ కార్పొరేషన్ ఛైర్మన్ సాయికుమార్ వివరించారు.లి బత్తిని కుటుంబసభ్యులైన బత్తిని గౌరీశంకర్ గౌడ్‌తో కలిసి ఏర్పాట్లను సాయికుమార్ శుక్రవారం సాయంత్రం ఆయన పర్యవేక్షించారు. సాయికుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు మంత్రి పొన్నం పర్యవేక్షణలో అన్ని వసతులను కల్పిస్తున్నట్లుగా వెల్లడించారు.

## నేడు రేవంత్ మంత్రివర్గ విస్తరణ..

### కొత్తగా వీరికే ఛాన్స్- ఇద్దరు ఔట్..?బి

### విజయశాంతి, అద్దంకి దయాకర్, కోమటిరెడ్డి

### రాజగోపాల్ రెడ్డి..?

సత్యమేవ జయతే -హైదరాబాద్ ఎట్టకేలకు తెలంగాణ మంత్రివర్గ విస్తరణకు ముహూర్తం ఖరారైంది. కొంత కాలంగా తెలంగాణ మంత్రివర్గ విస్తరణ పైన పెద్ద ఎత్తున చర్చ సాగుతోంది.ఢిల్లీలోనూ కసరత్తు జరిగింది. సామాజిక సమీకరణాల సమతుల్యత పేరుతా వాయిదా పడుతూ వచ్చింది.అయితే, ఇప్పుడు ఏఐసీసీ మంత్రివర్గ విస్తరణకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మంత్రివర్గంలోకి తీసుకునే వారి పేర్ల జాబితాకు ఢిల్లీ ఆమోద ముద్ర వేసింది. శాఖల్లోనూ మార్పులు ఖాయమయ్యాయి.ఆదివారం తెలంగాణ మంత్రి వర్గ విస్తరణ కు ముహూర్తం ఖరారైంది. ముగ్గురు లేదా నలుగురు వరకు చోటుండే అవకాశం ఉంది.తొలుత ఐదుగురు వరకు ఛాన్స్ ఉంటుందని



భావించినా.. ముగ్గురి పేర్లకు ఇప్పటి వరకు ఆమోదం లభించింది. ఆషాఢ మాసము ప్రారంభం అవుతుండటం తో విస్తరణ వెంటనే చేపట్టాలని సీఎం రేవంత్ కోరారు. దీనికి ఏఐసీసీ ఆమోదం తెలపటంతో ఆదివారం విస్తరణ చేపట్టాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది.ఓసీ కేటగిరీలో రెడ్డి సామాజిక వర్గం నుంచి ఇద్దరికి అవకాశం కల్పించే అంశంపైనా చర్చించినట్లు తెలిసింది.ఇక.. మంత్రివర్గంలో ఒకరిద్దరికి స్థానచలనం తప్పదనే చర్చ వినిపిస్తోంది. మంత్రులుగా తొలిగించిన వారికి పార్టీలో బాధ్యతలు అప్పగించనున్నట్లు సమాచారం.ఇప్పటికే వివాదాస్పద వ్యాఖ్యలతో విమర్శలకు గురైన మంత్రితో పాటుగా.. మరో మంత్రి పేరు తెర మీదకు వస్తోంది.కాగా, సామాజిక సమీకరణాల ఆధారంగా తుది నిర్ణయం తీసుకోనున్నారు. కాగా, తాజాగా ఎమ్మెల్సీ పదవి దక్కించుకున్న విజయశాంతికి మంత్రి పదవి ఖాయమని తెలుస్తోంది.నల్గొండ జిల్లాకు చెందిన రేవంత్ సన్నిహిత నేత అద్దంకి దయాకర్ ను మంత్రివర్గంలోకి తీసుకునే అవకాశం కనిపిస్తోంది. నల్గొండ నుంచి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పేరు రేసులో ఉండగా.. ఇప్పుడు దయాకర్ పేరు తెర మీదకు వచ్చింది.దీంతో, ఈ ఇద్దరిలో చివరికి ఎవరికి అవకాశం దక్కుతుందనేది కీలకంగా మారుతోంది.

## కోట్ పల్లి నూతన

## ఎస్ ఐ గా ఎం శైలజ...



సత్యమేవ జయతే -వికారాబాద్ జిల్లా.. వికారాబాద్ జిల్లా కోట్ పల్లి పోలీస్ స్టేషన్ నూతన ఎస్ ఐ గా ఎం శైలజ శనివారం పదవి బాధ్యతలు తీసుకున్నారు. ఇక్కడ పని చేసిన ఎస్ ఐ గఫర్ వికారాబాద్ కు బదిలీ కాగా వికారాబాద్ డి ఆర్ సి బి లో పని చేస్తున్న శైలజ కోట్ పల్లి బదిలీ పై వచ్చారు. ఎస్ ఐ మాట్లాడుతూ శాంతి భద్రతల విషయంలో ప్రజలు సహాయం తీసుకొని ముందుకు పోవడం జరుగుతుంది అని అన్నారు.ప్రజలకు అందుబాటులో ఉంటా అని తెలిపారు.

## ఈనెల 9వ తేదీ నుంచి కొండాపూర్ మండల

## కేంద్రంలో ఆధార్ సేవలు ప్రారంభం



సత్యమేవ జయతే- కొండాపూర్ ఈనెల తొమ్మిదవ తేదీ నుంచి కొండాపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆధార్ కేంద్రం వారం రోజులపాటు నిర్వహించి కొండాపూర్ మండలంలోని అన్ని గ్రామాల ప్రజలకు విద్యార్థులకు యువకులకు ప్రతి ఒక్కరికి ఆధార్లో ఎలాంటి సమస్యలు ఉన్న అప్డేట్ చేసుకోవచ్చని చిన్న పిల్లలకి కొత్త ఆధార్ కార్డులు కూడా తీసుకోవచ్చని ఫినో పేమెంట్స్ బ్యాంకు నిర్వాహకుడు జే .భాస్కర్ తెలిపారు. ఈ ఆధార్ సేవ కేంద్రం ఫినో పేమెంట్స్ బ్యాంకు ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని. కావున ఈ ఆధార్ సేవలు వారం రోజులు మాత్రమే అందిస్తామని కావున ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు

## లొకేషన్ కోసండిజిపిన్




సత్యమేవ జయతే బహుమతులు పంపాలన్నా, ఉత్తరాలు రాయాలన్నా చిరునామాలో పిన్కోడ్ రాయడం తప్పనిసరి. ఆ పిన్కోడ్ ఆధారంగా కచ్చితమైన చిరునామా కనుక్కోవడం ఒక్కోసారి కష్టంగా మారుతుంది. ఈ సమస్యకు ఫుల్స్టాప్ పెట్టేందుకు పోస్టల్ శాఖ డిజిటల్ అడ్రస్ సిస్టమ్ 'డిజిపిన్'ను తీసుకొచ్చింది. మీరున్న నివాసాన్ని కచ్చితత్వంతో గుర్తించేందుకు 10 అంకెల ఆల్ఫాన్యూమరిక్ కోడ్ ఈ డిజిపిన్. స్పష్టమైన చిరునామాలు లేని ప్రాంతాల్లో ఇది అత్యంత ఉపయోగకరంగా ఉంటుంది

## తెలంగాణలో నాలుగురోజులు

## వర్షాలు..ఎల్లో అలెర్ట్ జారీ..!!




సత్యమేవ జయతే-హైదరాబాద్ రాబోయే నాలుగు రోజులు తెలంగాణవ్యాప్తంగా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. శనివారం (జూన్7) నుంచి జూన్ 11 వరకు నాలుగు రోజులు రాష్ట్రంలోని పలు జిల్లాల్లోఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వానలు పడతాయిన ఐఎండీ అంచనా వేసింది.ఐఎండీ తెలిపిన వివరాల ప్రకారం..రాష్ట్రంలోని అన్ని జిల్లాలో ఉరుములతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఉష్ణోగ్రతలు 36 డిగ్రీలకంటే తక్కువ నమోదు అయ్యే అవకాశాలున్నాయి. దీంతో ఎండమేడిమినుంచి ప్రజలకు కొంత ఉపశమనం దొరకనుంది.హైదరాబాద్ నగరం విషయంలో ఈ నాలుగు రోజులు వాతావరణం కూల్ గా ఉంటుందని తెలిపింది. ఆకాశం మేఘావృతమై ఉంటుందని అంచనా వేసింది. మంగళవారం(జూన్10) వరకు వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని అంచనావేసింది. వర్షంతోపాటు ఈదురుగాలుల కూడా వీస్తాయని వాతావరణ శాఖ తెలిపింది.

## రాష్ట్రంలో వెయ్యి పాఠశాలల

## డిజిటలీకరణకు ఎన్నారైల చేయూత

రాష్ట్రంలోని వెయ్యి పాఠశాలల్లో ఇంటర్నెట్ సౌకర్యం, వర్చువల్ తరగతి గదుల అభివృద్ధికి కాలిఫోర్నియా(అమెరికా)లోని ఎన్నారై సంస్థల ప్రతినిధులు ముందుకొచ్చినట్లు తెలంగాణ ఫైబర్ గ్రిడ్ కార్పొరేషన్ (టీఫైబర్) ఎండీ వేణుప్రసాద్ తెలిపారు. కాలిఫోర్నియాలోని మిల్పిటాస్ ప్రాంతంలో పర్యటిస్తున్న ఆయన పలువురు ఎన్నారైలను కలిశారు. తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో 26 వేల పాఠశాలలను డిజిటలీకరణ చేయాలనే లక్ష్యంతో ముందుకెళుతోందని.. వాటికి ఇంటర్నెట్ సౌకర్యం, డిజిటల్ తరగతుల ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నట్లు ఎన్నారైలకు వివరించామన్నారు. ఇప్పటికే రూ.3,500 కోట్లతో 8 వేల గ్రామాలను ఇంటర్నెట్‌తో అనుసంధానం చేసిన విషయాన్ని ఎన్నారైలు అభినందించారని తెలిపారు. పూర్తిస్థాయిలో డిజిటలీకరణకు... ఎన్నారైలు, స్వచ్ఛంద సంస్థల సాయాన్ని ప్రభుత్వం కోరుతున్న విషయాన్ని వారి దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఇందుకు స్పందించిన పలువురు ఎన్నారైలు తొలివిడతలో వెయ్యి పాఠశాలలకు సుమారు రూ.7.6 కోట్లు అందించేందుకు ముందుకొచ్చినట్లు పేర్కొన్నారు. ఈ మేరకు హైదరాబాద్ బేగంపేటలోని టీఫైబర్ కార్యాలయం ద్వారా శుక్రవారం ఒక ప్రకటనలో వివరాలను వెల్లడించారు.

### ఘనంగా బక్రీద్ పండగ వేడుకలు



సత్య మేవ జయతే మనూర్ మనూర్ మండలం రాయి పల్లి గ్రామంలో ఈదుల్ అద బక్రీద్ పండగ ఘనంగా నిర్వహించడం జరిగింది ముస్లిం సోదరులు ఒకరికొకరు అలైబలై చేసుకుంటూ బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలుపుకోవడం జరిగింది ఇలాగే అందరూ కలిసి మెలిసి ప్రేమతో ఉండాలని తాజా మాజీ కో ఆప్షన్ మెంబర్ సలీం కోరుకుంటున్నాను అని తెలుపడం జరిగింది.

## బక్రీద్ పండుగ సందర్భంగా ఈద్ ముబారక్

## తెలియజేసిన మాజీ ఎమ్మెల్యే



సత్య మేవ జయతే నారాయణ ఖేడ్నారాయణఖేడ్ నియోజకవర్గ ముస్లిం సోదర సోదరీమణులందరికీ బక్రీద్ పండగ సందర్భంగా గౌరవ నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి ఈద్ ముబారక్ తెలియజేశారు..

అనంతరం మాజీ ఎమ్మెల్యే గారిని మండల మాజీ కోఆప్షన్ సభ్యులు నవాబ్ గారు మరియు దస్తగిరి, సలీం శాలువాతో సన్మానించి బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు.

# పాతాళ గుహ

**ఆబాలగోపాలాన్నీ అలరించిన కాశీమజిలీ కథలను.. 1930వ దశకంలో మధిర సుబ్బన్న దీక్షితులు రచించారు. మణిసిద్ధుడనే యతి కాలినడకన కాశీయాత్ర చేస్తూ.. తన వద్దనున్న మణి సహాయంతో, దారిమధ్యలో అనేక దేశాల విశేషాలు తెలుసుకుని.. గోపాలకుడితో చెప్పిన కథలే ఈ కాశీమజిలీలు. 12 సంపుటాలుగా వచ్చిన ఈ కథల్లో.. ప్రస్తుతం మీరు చదవబోతున్నది 10వ భాగంలోని కథ.కన్యాకుబ్జాన్ని తాళధ్వజుడు అనే రాజు పాలిస్తున్నాడు. అతనికి అనేకమంది కుమారులు ఉన్నారు. వారిలో పెద్దవాడి పేరు వీరవర్మ. రెండోవాడు సుధన్వుడు. పదహారేళ్ల వయసువాడైన వీరవర్మ.. ఒకనాడు తమ్ముడితో కలిసి తండ్రిని చూడటానికి వచ్చాడు.**



"తండ్రీ! నేనిప్పుడు ధనుర్వేదమంతా చదివాను. దాని ఫలం ఎలా ఉంటుందో తెలుసుకోవడానికి దిగ్విజయ యాత్ర చేయాలని అభిలాష కలిగింది. అందుకు మీ అనుమతి కోరుతున్నాను" అని అడిగాడు.

కుమారుని కోరిక విని, వారి తల్లి తల్లడిల్లింది.

"కుమారా! యువరాజుగా పట్టభద్రుడివై ఇంటి వద్దనే సుఖంగా ఉండకుండా.. ఇలా అందరితోనూ కయ్యానికి కాలుదువ్వడం ఎందుకు? దిగ్విజయ యాత్ర అంటే మాటలా!? మహాశూరులతో పోరు చేయాల్సి వస్తుంది. శత్రువులకు జాలి ఉండదు. అయినా జయాపజయాలు దైవాయత్తాలు! బాబూ! యుద్ధానికి పోవద్దు" అని నచ్చజెప్పబోయింది. కానీ, తాళధ్వజుడు కానీ, వీరవర్మ కానీ ఆమె మాటలను అంగీకరించలేదు.

"రేపటి రోజున రాజు కాదగినవాడు ముందుగానే తన వీరపరాక్రమాలను లోకానికి తేటతెల్లం చేయడం అవసరం. దిగ్విజయ యాత్ర తప్పకుండా చేయాల్సిందే! నీకు ఆరునెలలు సమయం ఇస్తున్నాను. నీతో కూడా నీ పెద్ద తమ్ముడైన సుధన్వుడిని తీసుకుని వెళ్లు. చతురంగ బలాలతో తరలి వెళ్లండి. తూర్పుదిక్కున నీ కీర్తిపతాకను ఎగురవేసి రా.. జయోస్తు!" అన్నాడు రాజు.

వీరవర్మ, సుధన్వుడు తల్లిదండ్రులకు నమస్కరించి బయల్దేరారు. తూర్పుదిక్కున ఉన్న అంగ వంగ కళింగ రాజ్యాలలో చొరబడి.. ఆయా పాలకులను శరణాగతులను చేసుకున్నారు. తమ సార్వభౌమత్వాన్ని వారిచేత అంగీకరింప చేశారు. తండ్రి విధించిన గడువు సమీపిస్తుండటంతో ఇద్దరూ ఇంటిముఖం పట్టారు.

సేనలతో కలిసి వస్తూ ఒక అరణ్యం మధ్యలో విడిది చేశారు. అది ఒక రుషిగారి తపోవనం. ఆ సంగతి తెలియని సేనావాహిని.. అది మామూలు అరణ్యమే అనుకుని, చెట్లకొమ్మలను విరిచేస్తూ.. పూలు %--% పళ్లను రాల్చేస్తూ.. అంతా చిందరవందర చేసేశారు.

అంతలో అక్కడికి ఒక మునికుమారుడు వచ్చి, వారిపై ఆగ్రహావేశాలు ప్రదర్శించ సాగాడు.

వీరవర్మ అతనికి నమస్కారం చేసి.. "స్వామీ! ఇది మీ తపోవనమని తెలియక ఇక్కడ విడిది చేశాం. మీరు శాపానుగ్రహ సమర్థులు. మమ్మల్ని క్షమించండి" అని వేడుకున్నాడు.

అప్పుడు శాంతించిన మునికుమారుడు.. "మా గురువుగారు ఇక్కడికి దగ్గరలోనే ఉన్నారు. మీరు ఆ మహాత్ముని వద్దకు వచ్చి, తప్పు ఒప్పుకొని వెళ్లండి. లేకపోతే ముప్పు రాగలదు" అన్నాడు.

ఆ మాటలకు అంగీకరించిన వీరవర్మ.. వినీత వేషాన్ని ధరించి ఒంటరిగా, గురువు వద్దకు వెళ్లాడు. రుద్రాక్షమాలలు ధరించి, భస్మ లేపనుడైన ముని పాదాలకు సాష్టాంగం చేసి.. "మహాత్మా! నేను తాళధ్వజుని కుమారుణ్ని. నా పేరు వీరవర్మ. మా సేన తెలియక మీ తపోవనాన్ని చిందరవందర చేసింది. మీరు ప్రసన్నులై, మా తప్పు మన్నించాలని కోరుతున్నాను" అన్నాడు.

"నువ్వు తాళధ్వజుని కుమారునివా?! మీరెవరో తెలియక మా శిష్యుడు మిమ్మల్ని అదిలించినట్లు ఉన్నాడు. పోనివ్వు. ఇదీ మంచిదే! ఈపూట మా ఆతిథ్యం స్వీకరించి, రేపు వెళ్లవచ్చు" అన్నాడు ఆ ముని. దాంతో వీరవర్మ మనసు తేలికపడింది.

"రాకుమారా! అదే నా తపోవన శైలం. ఎన్నెన్నో అద్భుతాలకు నిలయం. ఆ కొండమీదనున్న గుహలో నిలిచి చూస్తే ఇంద్రాది దిక్పాలకుల నగరాలు కనిపిస్తాయి. ఇంకా ఆ కొండపైన అనేక వినోదాలు ఉన్నాయి. నా శిష్యుడు నీకవన్నీ చూపిస్తాడు. వెళ్లి చూసి రా.. ఈలోగా భోజనాదికాలు సిద్ధం చేయిస్తాను" అని చెప్పాడు ముని.

వీరవర్మకు మనసులో ఇష్టం లేకపోయినా, కాదంటే మునిగారికి ఎక్కడ కోపం వస్తుందో అని ఒప్పుకొన్నాడు. తన తమ్ముణ్ని, సేనలను అక్కడే విడిది చేయమని చెప్పి.. శిష్యుడితో కలిసి కొండపైకి మెట్ల మార్గంలో వెళ్లాడు. శిష్యుడు ఆ పర్వతం మీద అనేక వింతచెట్లను, పూలను చూపిస్తూ ఒక గుహ వద్దకు తీసుకువెళ్లాడు. దానిముందు ఒక గోపురం ఉంది. పెద్దపెద్ద కవాటాలు మూసి ఉన్నాయి.

"ఏమిటిది స్వామీ! ఏదైనా సౌధద్వారమా.. గుహాముఖమా? దీనిలో ఎవరైనా ఉన్నారా?" అని అడిగాడు వీరవర్మ.

అందుకు మునికుమారుడు.. "మా గురువుగారు చెప్పిన గుహ ఇదే! దీనిలోకి వెళ్తే దిక్పాలకుల నగరాలు కనిపిస్తాయి. రాకుమారా! ఈ తలుపులు బలశాలులు కానీ తీయలేరు. కొంచెం సాయంపట్టు" అన్నాడు.

వీరవర్మ అతణ్ని తప్పుకోమని చెప్పి, ఒక్కతోపుతో తలుపులు తెరిచాడు. లోపల విశాలంగా ఉంది. గోడలు చిత్ర విచిత్రమైన ప్రతిమలతో నింపి ఉన్నాయి.

"స్వామీ! ఈ బొమ్మలే దిక్పాలకులా?!" అని ప్రశ్నించాడు వీరవర్మ.

"కాదు రాజపుత్రా! అదుగో.. ఆ బల్లమీద నిలబడి చూస్తే ఆ విశేషాలన్నీ కనిపిస్తాయి. దానినెక్కి చూడు" అని చెప్పాడు మునికుమారుడు.

వీరవర్మ ఒక్క ఉదుటున బల్లపైకి ఎక్కాడు. అంతలో పక్కనే అమర్చిన మీట ఒకటి గుబేలుమని సడలింది.

ఆ బల్ల భూగర్భంలోకి జారిపోసాగింది. అదో పెద్ద సొరంగం. గుండ్రంగా, నునుపుగా.. పట్టుకోవడానికి ఏ ఆధారం లేకుండా ఉంది. కన్ను పొడుచుకున్నా ఏమీ కనిపించని చీకటి.

అంతూదరీ ఏమీ లేని అగాధంలో పడిపోతున్నాడతను. గట్టిగా అరిచినా ప్రయోజనం ఏమీ కనిపించలేదు. తల తిరుగుతున్నది. ఏమీ ఆలోచించ లేకపోతున్నాడు. కొంతసేపటికి స్పృహతప్పింది.ఆ బల్ల అలా ఎంతసేపు అగాధంలోకి జారిపోయిందో తెలియదు. చివరికి అతడున్న రాతిబల్ల రెండుగా విడిపోయింది. వీరవర్మ ఒక ఇసుక పరుపుమీద పడ్డాడు. అక్కడొక రాక్షసుడు ఉన్నాడు. ప్రాణం కడబట్టి ఉన్న వీరవర్మ నెత్తిమీద ఒక గదతో మోదబోయాడు. అంతలో లంబోదరి అనే రాక్షసి వచ్చింది.

"ఆగు.. ఆగరా కుంభా! ఆ మానవుణ్ని చంపవద్దు" అని వారించింది.

"దేవీ! ఈ కళేబరంలో ఇంకా ప్రాణం ఉంది. వీణ్ని పూర్తిగా చంపి రాజుగారి వంటశాలకు తీసుకుపోవాలి కదా!" అని ప్రశ్నించాడు కుంభుడు.

దానికి లంబోదరి.. "కుంభా! మన సేనాని నరాంతకుల వారి ఇల్లాలిప్పుడు చూలాలిగా ఉన్నది. ఆమెకు పాపం తాజా నరమాంసం తినాలని కోరికగా ఉందట. ఎల్లుండే ఆవిడగారి సీమంతం. ఆనాటికి ఎలాగైనా తాజా మాంసం సంపాదించమని నరాంతకుల వారు నన్ను ఆదేశించారు. వీణ్ని అక్కడికి పంపిద్దాం. కానీ, ఇప్పుడే చంపితే ఎల్లుండికి శవం కుళ్లిపోతుంది. అందువల్ల వీణ్ని ఇలాగే తీసుకుపోయి వారికి అప్పగించు. నీకు మంచి బహుమానం దొరుకుతుంది. రాజుగారు కనుక అడిగితే, ఇవాళ ఏ కళేబరమూ శిలాయంత్రం నుంచి పడలేదని చెప్పుకో!" అని బోధించింది.

కుంభుడు సరేనంటూ వీరవర్మను ఒక తట్టలో వేసుకుని, నెత్తిన పెట్టుకుని బయల్దేరాడు.

ఆ రాజ్యాన్ని పాలించే రాక్షసరాజు పేరు వజ్రకంఠుడు. అతని కూతురు పద్మసేన. ఆమె తన చెలికత్తె అయిన ద్విజటతో కలిసి, ఉద్యానంలో విహరించి ఇంటికి తిరిగి వెళ్తున్న సమయంలో.. దైవవశాత్తూ వీరవర్మను తట్టలో పెట్టుకుని వెళ్తున్న కుంభుడు కనిపించాడు. రాజకుమారిని చూడటంతోనే కుంభుడు పక్కకు తొలగిపోవడానికి ప్రయత్నించాడు. అతని వాలకం కనిపెట్టిన రాజపుత్రిక.. అనుమానంతో దగ్గరికి పిలిచింది.

"ఎవరు నువ్వు? ఆ గంపలో ఏముంది? నీ ముఖం చూస్తుంటే ఏదో దాస్తున్నావని తెలుస్తున్నది. నిజం చెప్పు" అని నిలదీసింది పద్మసేన.

వాడు గజగజా వణుకుతూ.. "తల్లీ! నేను మీ దాసుణ్ని. శిలాయంత్రాన్ని కాపాడే లంబోదరికి అనుచరుణ్ని. ఆమె చెప్పిన పనినే నెరవేరుస్తున్నాను" అని చెప్పాడు."ఆ తట్టలో ఏముందో చూపించు!?" అని అడిగింది పద్మసేన.

ఆ రాక్షసుడు గంప కిందపెట్టాడు. పైమూత తీశాడు.

మేలిమి బంగారు వర్ణంలో మెరిసిపోతున్న వీరవర్మను చూసి పద్మసేన కన్నులు విప్పారాయి. అతని అవయవ సౌష్టవం అచ్చెరువు కలిగించింది.

"అయ్యయ్యో! ఇతనింకా ప్రాణంతోనే ఉన్నట్లున్నాడు. వీణ్ని ఇలా నొక్కిపెట్టావేమిరా?! బయటికి తీయి" అని ఆజ్ఞాపించింది.

కుంభుడు అతణ్ని తట్టలోనుంచి బయటికి తీశాడు. రాకుమార్తె అశ్వశకటంలో పడుకోబెట్టాడు."ఓరీ! రాజుగారు తినాల్సిన మాంసాన్ని నువ్వు వేరేచోటికి తరలించబోయావు. ఇదెంత పెద్ద అపరాధమో తెలుసా?! మా రాకుమారి మంచిది కాబట్టి నీకు ఆపద గడిచింది. ఈ విషయం ఎక్కడా చెప్పకు" అని కుంభుణ్ని బెదిరిస్తూ శకటాన్ని ముందుకు పోనిచ్చింది పరిచారిక ద్విజట.

ఇద్దరూ కలిసి వీరవర్మను అంతఃపురంలోకి చేర్చారు. అతని ఒంటికి చమురు పట్టించి.. సందులు కదిలించారు. వేడినీళ్లతో కడిగారు. మెత్తని శయ్యపైకి చేర్చి.. గోరువెచ్చని పాలను కొద్దికొద్దిగా పట్టించారు.అలా ఎన్నిరోజులు సేవలు చేశారో తెలియదు. చివరికి అతనికి స్పృహ వచ్చింది.తన పక్కనే ఉన్న పద్మసేనను చూసి.. "నేనెక్కడున్నాను.. సుకుమారీ! నువ్వెవరు? ఇది స్వర్గమా!? నీవు అప్సరవా!?" అని ప్రశ్నించాడు.అందుకు పద్మసేన నవ్వి.. "ఆర్యా! ముందుగా మీరెవరో తెలియచేయండి. తరువాత మా గురించి చెబుతాను" అన్నది."నేను భూలోకవాసిని. తాళధ్వజుని కుమారుణ్ని. నన్ను వీరవర్మ అంటారు. దిగ్విజయ యాత్రనుంచి తిరిగి వస్తూ ఒక మునీశ్వరుని శాసనం ప్రకారం చిత్రకూటమెక్కి, భూగర్భంలోకి జారిపోయాను. నాకు అంతవరకే జ్ఞాపకం ఉంది. తరువాత ఏం జరిగిందో తెలియదు. అతను నిజమైన మహర్షే అయితే.. ఇది దిక్పాలకుల నగరాల్లో ఒకటి కావాలి. నువ్వు దేవకన్యవు కావాలి" అని పలికాడు వీరవర్మ.

"రాజపుత్రా! నువ్వు మోసపోయావు. ఇది ఊర్ధ్వలోకం కాదు. సప్త పాతాళ లోకాలలో మొదటిదైన అతల లోకం. దీని పాలకుడైన వజ్రకంఠుడు మా తండ్రి. ఆయన భూలోకంలో ఒక బోనువంటి యంత్రాన్ని ఏర్పాటుచేశాడు. అక్కణ్నుంచి ఇక్కడివరకు ఒక సొరంగాన్ని తవ్వించాడు. దానికి అలంబసుడనే రాక్షసుణ్ని కాపలాగా నియమించాడు. వాడు మునివేషం ధరించి, అక్కడికి వచ్చే మనుషులను ఆ యంత్రంలో ఎక్కించి, సొరంగంలో తోస్తాడు. అందులో పడినవారు సగం ప్రాణం కోల్పోయి, ఈలోకాన్ని చేరుకుంటారు. అలా పడ్డ మానవులను మావాళ్లు వండుకు తింటారు" అని వివరంగా చెప్పింది పద్మసేన.ఆ మాటలు నమ్మశక్యంగా అనిపించలేదు వీరవర్మకు.

"నువ్వు రాక్షస స్త్రీవా?! ఇంత సుకుమారంగా ఉన్నావు. పైగా నామీద దయచూపించి, బతికించావు ఎందుకు?!" అని ప్రశ్నించాడు.

"నా తండ్రి రాక్షసుడే కానీ, మా తల్లి అప్సరజాతికి చెందినది. నాకు రాక్షసజాతి అంటే సుతరామూ ఇష్టం లేదు. మావాళ్లు నాకు స్వయంవరం చాటించారు. రేపో మాపో పెళ్లికొడుకులు నాకోసం రానున్నారు. కానీ నేను మిమ్మల్ని చూడగానే వరించాను" అని చెప్పి తలవంచుకుంది పద్మసేన.

కొద్దిసేపటివరకు వీరవర్మ ఏమీ మాట్లాడ లేకపోయాడు. కొద్దిసేపటి తరువాత మంచం మీదనుంచి లేచి కూర్చున్నాడు.

"సుందరీ! నేనిక్కడికి వచ్చి సుమారు ఎన్ని రోజులై ఉంటుంది?" అని ప్రశ్నించాడు.

"మీ కాలమానానికి మా కాలమానానికి సుమారుగా పక్షం రోజుల తేడా ఉంటుంది. మా కాలమానం ప్రకారం రెండురోజుల కిందటే మిమ్మల్ని ఇక్కడికి తీసుకువచ్చాను" అని చెప్పింది పద్మసేన.

"అలా అయితే ఆ బిలంలో పడి ఎన్నిరోజులు కిందికి జారానో కదా!".. స్వగతంగానే పైకి అనుకున్నాడు వీరవర్మ.

సరిగ్గా అదే సమయానికి.. వీరవర్మ సోదరుడైన సుధన్వుడు శిలాయంత్రంపై జారి, ఇసుక పరుపుమీద పడ్డాడు. వెంటనే జాగరూకుడైన కుంభాసురుడు రాతిగదతో సిద్ధమయ్యాడు. ఇది వరకు లాగానే లంబోదరి వాణ్ని వారించింది.

"ఒరేయ్! వాడు ప్రాణాలతో ఉన్నాడో లేదో చూడు" అన్నది.

# నీకు వీర లేవరా..

పంద్రాగస్టుకు వర్షం అడ్డొచ్చేది కనుక.. మా బళ్లో జనవరి 26 వేడుకలు గొప్పగా చేసేవారు. తరువాతి రోజుల్లో స్కూల్ డేనూ బాగా జరిపేవారు. వ్యాసరచన, వక్తృత్వం, చిత్రలేఖనం, పాటల పోటీలు.. వారంరోజుల ముందునుంచీ జరిగేవి. ఆటల పోటీలు కూడా అంతే! రెండు వారాల ముందునుంచే హడావుడి మొదలయ్యేది.మాబడిలో విద్యార్థుల సంఖ్య పెరగడంతో.. మెయిన్ బిల్డింగ్ సరిపోయేది కాదు. ఊరివాళ్ల సహకారంతో నిర్మించిన ఓ పొడవాటి గుడిసెలో ఎనిమిదో తరగతి రెండు సెక్షన్లూ జరిగేవి. బయటి ప్రపంచం కనిపించేది గనుక మాకూ ఆ గుడిసే అద్భుతంగా ఉండేది. ఓ పొడవైన గుడిసెలో ఇండోర్ పోటీలు జరిగేవి. పోటీలు అయ్యేటప్పుడు మాకు మధ్యాహ్నం క్లాసులు ఉండేవి కావు. లంచ్ అవగానే.. ఆటలు మొదలు పెట్టేవారు. పోటీల విషయానికొస్తే ఒక్క పాటల్లో తప్ప.. నేను అన్నిట్లో పేరు ఇచ్చేదాన్ని. ఇలా అనేకంటే.. ముందు మా టీచర్లే నాపేరు రాసేవారు. వ్యాస రచన, వక్తృత్వ పోటీల్లో నాకే ఫస్ట్ ప్రైజ్ వచ్చేది. పోటీలున్న రోజుల్లో క్లాసులు పెద్దగా జరిగేవి కావు గనుక, లంచ్ అవర్లో ఇంటికి వచ్చి మరికొంత సేపు బిందాస్‌గా గడిపేవాళ్లం.

ఓసారి ఇలాగే ఇంటికి వచ్చాం. అక్క తొమ్మిది, నేను ఎనిమిదో తరగతిలో ఉన్నాం. అక్క స్నేహితులందరూ ఇంటికొచ్చారు. అమ్మ పెట్టిన కిచిడీ తిని.. ఇంటి వెనుక పెరట్లోకి దౌడు తీశాం. నేను నా సహజ లక్షణం ప్రకారం జామచెట్టు ఎక్కాను. ఆ చెట్టు ఏడాది పొడవునా విరగకాసేది. అక్క ఫ్రెండ్స్ అందరికీ పండ్లు తెంపి కిందికి విసిరేశాను. అందరూ కబుర్లు చెప్పుకొంటూ దూరంగా ఉండగా.. ఒక్క రోజారాణి అనే పక్కూరి అమ్మాయి మాత్రం ఆ చెట్టు కిందినుంచి కదల్లేదు. "రమా! నువ్వు చెట్టు దిగేదాన్క ఇక్కడ్నే ఉంట తియ్యి" అని నన్ను సంతోషపెడదామని చూసింది. నేనేం ఉబ్బిపోలేదు. "ఏంగాదు తియ్యి. నేను ఈ చెట్టు రోజుకు పదిసార్లు ఎక్కుత, దిగుత. కావాల్నంటే నువ్వు కూడా పో అక్కా!" అన్నాను. అక్క ఫ్రెండ్స్‌ను మనం కూడా 'అక్కా!' అనుట ధర్మమే కదా! ఆమె వదల్లేదు. అవీ ఇవీ మాట్లాడి చివరికి "రమా ఇవ్వాళ ఉపన్యాస పోటీల ఏం మాట్లాడుతవోయ్!" అని అడిగింది. అలాంటి విషయాల్లో నా సోయిలో నేనుండను. అడిగింది కదా.. అని నేను ప్రిపేర్ అయిన మ్యాటర్ అంతా నోటికి చెప్పేశాను. ఆ తరువాత చూడమని నా నోట్‌బుక్ కూడా ఆమెకు ఇచ్చాను. "అబ్బ! మంచిగ ప్రిపేర్ అయినవు గదబ్బా! నీకే ఒస్తది ఫస్ట్‌ప్రైజ్!" అని నన్ను మెచ్చుకున్నది. ఆ తర్వాత స్కూల్‌కి వెళ్లాం. మధ్యాహ్నం ఒంటిగంటకు వక్తృత్వ పోటీ మొదలైంది. అంశం.. 'స్వాతంత్ర్యోద్యమంలో నా అభిమాన దేశ నాయకుడు' అనుకుంటా. ముందు పదో తరగతి వాళ్లు, తరువాత తొమ్మిదో తరగతి వాళ్లు, ఆ తరువాత మా వంతు.. అంటె ఎనిమిదో తరగతి. కొందరు కాగానే.. 'రోజారాణి, నైన్త్ ఏ' అని పిలిచారు. వెంటనే మన సోదరి నడుచుకుంటూ వెళ్లి, మొత్తం నా పాయింట్స్ అన్నీ.. వరుసక్రమం కూడా మార్చకుండా చెప్పేసింది. గాంధీ మహాత్ముడు.. దక్షిణాఫ్రికాలో రైలు పెట్టెలోనుంచి బయటికి వెళ్లగొట్టబడటం, స్వదేశానికి రావడం, సహాయ నిరాకరణోద్యమం, దండి మార్చ్, రౌండ్ టేబుల్ సమావేశాలు, సత్యాగ్రహం, సబర్మతి ఆశ్రమం, అహింసే ఆయుధం.. ఇలా చెబుతూ పోతుంటే నేను తెల్లబోయి, ఆశ్చర్యపోయి, దిగ్భ్రాంతి చెంది.. ఎన్ని పర్యాయ పదాలున్నాయో అవన్నీ పొంది.. విభ్రమతో చూస్తూ ఉండిపోయాను. ఈ లోగా మనకూ కొద్దిమంది ద్రోణాచార్యులు ఉంటారు కదా! ఆ ముందు రోజు క్లాస్‌లో నేను చెప్పిందంతా ఆమె మాట్లాడుతుంటే.. 'అరె! రమ స్పీచ్ ఈమె మాట్లాడుతున్నదేంది?!' అనుకున్నారట. గాంధీ గురించి నేను



చెబుదామనుకున్నవి ఇంకేమీ మిగల్లేదు. ఇంక నా బొంద.. నేనేం చెబుతాను? చెప్పినా ఆమె చెప్పిన తరువాత అవే చెబితే నాది కాపీ అవుతుంది. నాకు ఒకటే టెన్షన్! నేనేం చెప్పినా మా టీచర్లు.. 'ఇదేనా నువ్వు నేర్చుకున్నది?' అంటారేమోనని. అంత ఇదిలోనూ నాకు రోజారాణి తెలివికీ, జ్ఞాపకశక్తికీ ముచ్చటేసింది.నాకు ఒక్క ఇరవై నిమిషాలే టైం మిగిలింది. ఒక్క వేలు చూపించి బయటికి వచ్చి.. మాదే కాక పై తరగతులవాళ్ల ఉపవాచకాలు (నాన్ డిటైల్డ్ బుక్స్) కూడా తెచ్చుకుని 'ఝాన్సీ లక్ష్మీబాయి' గురించి కొంత సమాచారం సంపాదించాను. నా జన్మనామం ఝాన్సీ మరి! నా పేరు పిలవడానికి కొద్దిగా ముందు వచ్చి కూర్చున్నాను. నా పేరు పిలవగానే వెళ్లి ఝాన్సీ రాణి గురించి మాట్లాడాను. ఆమె పేరు మనూ తంబే అనీ, యుద్ధవిద్యలు నేర్చుకోవడం, భర్త చనిపోవడం, కొడుకును వీపుపై కట్టుకుని యుద్ధానికి వెళ్లడం.. ఇలా అప్పటికప్పుడు నేర్చుకున్నవన్నీ మాట్లాడేశాను. మొత్తానికి ఏదో 'కలిపి కొట్టరా కావేటి రంగా!' అన్నట్టయింది నా పని. చివరికి నాకు సెకండ్ ప్రైజ్ వచ్చింది. ఆ తరువాత మా అభిమాన గురువు వరదారెడ్డి సార్ నిజనిర్ధారణ జరిపి, విషయమంతా తెలుసుకున్నారు. ఆ అమ్మాయిని పిలిచి మందలించారు. పాపం.. ఆమెకు ప్రైజ్ కూడా రాలేదు. నన్ను పిలిచి.. "ఎందుకురా! అడిగినోళ్లకు, అడుగనోళ్లకుఅందరికీ చెప్పుడు? ఇప్పుడు జూడు, ఆ పిల్ల జెయ్యంగ నీకు ఫస్ట్ ప్రైజ్ రాకుండ బాయె! ఇంకొకసారి జెప్పినవంటే చూడు!" అని కోప్పడ్డారు. నేను ఏమాత్రం పశ్చాత్తాపం చెందకుండా.. "మనకు తెల్సింది నలుగురికి చెప్పాల్నని మీరే చెప్పిన్రు గద సార్!" అన్నాను. "నీ ఖర్మ!" అని తల కొట్టుకున్నాడు ఆయన. మా అక్క రోజారాణికి క్లాస్ పీకిందట. 'ఏహే! నేను రమను ఉత్తగనే అడిగిన! నేను కూడ శాన రాసుకొని నేర్చుకున్న!' అన్నదట. "ఎందుకు చెల్లే! నువ్వు నన్ను పిలిస్తె అప్పుడే దాన్ని మాతోపాటు దూరంగ తీసుకొని పోదును!" అని అక్క నన్ను కూడా తగురీతిలో మందలించింది. నేను అలాంటప్పుడు.. 'స్పీచ్ ఈజ్ సిల్వర్, సైలెన్స్ ఈజ్ గోల్డ్!' సూక్తిని పాటిస్తూ, వీలైనంత అమాయకంగా మొహం పెట్టి మాట్లాడకుండా ఉంటాను.

# దెబ్బకు దెబ్బ



మొగులుమీది పల్లెల ముప్పై ఇండ్లు ఉంటయి. అన్ని ఇండ్లకు ఒక్కటే కిరాణ దుకునం ఉంది. ఆయినె ఆడింది ఆట.. పాడింది పాట.. శెప్పింది ధర.. ఇచ్చిందే మాలు! ఆయినెను మాట అనడానికి లేదు. అట్లని సామాను కొనకుంట ఉండలేరు. ఆని ఇకమతులు.. జోకుట్ల గోల్‌మాల్ అన్ని దెలిశినా.. ఒక్కటే దుకునమాయె! ఊరోల్లంత గప్‌చిప్‌గ ఉందురు. కాదంటె ఉప్పుకారం గౌనాల్నన్నా అడివిలకెల్లి ఆరేడు కోసులు నడిశి పోవాలె. ఆ ఊల్లెనే రాయబోసు అనే ఒక ముసలాయినె గూడ ఉంటుండె. ఆయినెకు జెరంత కండ్లు మస్కమస్క గనిపిత్తయి గని.. సర్వం దెల్శినోడు. సర్వం జూశినోడు. రెండు మూడు బర్లున్నయి.

పాలు, పెరుగు అమ్ముకుంట ఆల్ల కుటుంబం బతుకుతాంది. దీలె పండుక్కు పోలెలు జేసుకుందామని కొత్త కోడలు పిల్ల అడిగితే.. బెల్లం దెద్దామని దుకునంకు వోయిండు రాయబోసు. రాయబోసుకు కండ్లు జరంత మస్కగ కనిపిత్తయని దుకునపాయినెకు దెలుసు. కిలో బెల్లం ఇయ్యిమంట రాయబోసు అడుగంగనే.. కండ్లు కనవడయని ముప్పావు కిలో బెల్లం జోకి, కిలో అంట ఇచ్చిండు. రాయబోసు వోతుంటే.. "తాతా! పండుక్కు ఇంట్ల నెయ్యడుగుతాండ్లు! ఓ కిలో అంత నెయ్యి వంపు" అంట జెప్పిండు. "అట్లనే!" అంట రాయబోసు ఇంటికి వోయి.. నెయ్యి జోక్కోని దెచ్చిచ్చిండు. నెయ్యి గిన్నెను కాంటకేశిన దుకునపాయినె.. "అగో! గిది ముప్పావు కిలోనే ఉంది" అనంగనే, "మా ఇంట్ల బాట్లుగీట్లు ఉంటయా బిడ్డా! నువ్విచ్చిన బెల్లానికే మా కోడలు ఎత్తుగట్టి నెయ్యిచ్చింది. బెల్లం కిలంతుంటె నెయ్యి గూడ కిలంతనే ఉంటది" అంట జెప్పిండు. తేలు గుట్టిన దొంగోలె.. నోరు మూస్కోని రాయబోసుకు పైసలిచ్చిడు దుకునపాయినె.

## ఎడిటోరియల్

# వాస్తవాలు తెలుసుకోని 'పటేల్ వారసులు'

"నేను కశ్మీర్‌కు చేయగలిగింది చేశాను. కశ్మీరుకు సంబంధించి విధానపరమైన అభిప్రాయ భేదాలు మీకూ నాకూ లేవు. అయినా దురదృష్టవశాత్తూ మనకింద ఉన్నవారు మీకూ నాకూ మధ్య పెద్ద అగాధాలు ఉన్నాయని భావిస్తున్నారు" (సర్దార్ పటేల్ నెహ్రూకు రాసిన ఉత్తరం. అక్టోబర్ 8, 1947 నేషనల ట్రస్ట్ (2010) పుస్తకం నుంచి) పండిట్ నెహ్రూ నాటి దేశ రాజకీయాలనే కాదు, ప్రపంచ రాజకీయాలనే శాసించారు. పండిట్ జవహర్ లాల్ నెహ్రూ మరణించినప్పుడు అటల్ బిహారీ వాజ్‌పేయీ అర్పించిన నివాళి ఈ విధంగా ఉంది

"ఒక కల విచలితమైంది. ఒక పాట మూగబోయింది. ఒక జ్వాల అనంతంలో కలిసిపోయింది. భయం, ఆకలీ లేని ఒక ప్రపంచపు కల అది. ఇటు గీతా సారాన్ని ప్రతిధ్వనించే గీతం అది. అటు రోజా పువ్వు వెదజల్లే పరిమళం అది. ఎదురైన ప్రతి చీకటితో పోరాడుతూ, వెలుగు లీనుతూ, ప్రతి రాత్రీ మేల్కొని మండుతూ ఉన్న దీపం అది. మాకు దారి చూపుతూనే ఒకనాటి ఉదయం నిర్వాణం చెందింది. మరణం తప్పదు.

భౌతిక శరీరం తాత్కాలికం. ఆ బంగరు శరీరం నిన్న గంధపు చెక్కల మధ్య మాయమైంది. కానీ, ఆ మృత్యువు ఎందుకంత తొందరపడిందీ? స్నేహితులంతా నిద్రలో ఉన్నప్పుడు, పహరా కాస్తున్న వారు ఒకింత మగతగా ఉన్నప్పుడు జీవితంలో మాకు ఎంతో విలువైన ఆ బహుమతిని నిర్దాక్షిణ్యంగా లాక్కుపోయిందే? భరతమాత విషాదంలో మునిగిపోయి ఉంది. తన ముద్దుల బిడ్డను, ప్రియతమ రాకుమారుణ్ణి ఆమె ఈ రోజు కోల్పోయింది. తన అనుచరుణ్ణి, తన సహచరుణ్ణి కోల్పోయానని.. మానవత్వం ఈ రోజు ఖిన్న వదనంతో ఉంది. తన పరిరక్షకుడు ఇక లేడని.. శాంతి ఈ రోజు సహనం కోల్పోయింది.అణగారిన బతుకులకు అండ లేకుండా పోయింది.

సామాన్యుడి కళ్లలో వెలుగులు ఆరిపోయాయి. తెరపడిపోయింది. ప్రపంచ రంగ స్థలం మీది నుంచి ముఖ్యమైన నటుడు తన చివరి పాత్ర పోషించి, ప్రేక్షకుల ముందు సెలవు తీసుకుని నిష్క్రమించాడు". అటల్ బిహారీ వాజ్‌పేయీ స్వయంగా కవి. భావోద్వేగంలో ఆయన చెప్పిన ఈ మాటలు కేవలం ఆనవాయితీగా చెప్పిన పొడి మాటలు కావు. గుండె లోతుల్లోంచి తన్నుకుని వచ్చినవని తెలుస్తూనే ఉంది. పార్టీలు వేరైనా, రాజకీయంగా భేదాభిప్రాయాలున్నా ఒక మహా మనిషి కనుమరుగైనప్పుడు ఆయన వ్యక్తిత్వాన్ని నిజాయితీగా వ్యక్తీకరించాలి. ఆ పనిని బిజెపి అగ్రనేత వాజ్‌పేయీ చేశారు. నెహ్రూ ప్రధానిగా ఉన్నప్పుడు వాజ్‌పేయీ విమర్శను ఆహ్వానించి ప్రోత్సహించారు. ఇందిరా గాంధీ తర్వాత వేర్వేరు వ్యక్తులు ప్రధానులయ్యారు. పార్లమెంటు హౌస్‌లో ఎవరో నెహ్రూ చిత్రపటాన్ని తొలగించారు. అది గమనించిన వాజ్‌పేయీ కలత చెందారు. ఏదిఏమైనా, దేశ తొలి ప్రధానిగా ఆయనకు ఇవ్వాల్సిన గౌరవం ఇవ్వాల్సిందేనని గొడవ చేసి మళ్లీ నెహ్రూ చిత్రపటాన్ని అక్కడ యధావిధిగా ఏర్పాటు చేయించారు. ప్రధానిగా వాజ్‌పేయీ పార్లమెంటులో చేసిన ఒక ఉపన్యాసంలో ఆయనే స్వయంగా ఈ విషయం తెలియజేశారు. అందుకే రాజకీయాల్లో ఉన్నవారంతా రాజకీయ నీతిజ్ఞులుకారు. నేటి వాజ్‌పేయీ వారసులు ఎక్కడ ఏ స్థాయిలో ఉన్నారో ఆలోచించుకోవాలి!భారత తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ మీద ఆర్ఎస్ఎస్, బిజెపి నేతలు తమ అక్కసు అన్నివిధాలా వెళ్లగక్కుతున్నారు. "ఈ దేశానికి తొలి ప్రధాని నెహ్రూ బదులుగా సర్దార్ వల్లభాయ్ పటేల్ అయి ఉంటే కశ్మీర్ పరిస్థితి, దేశ పరిస్థితి వేరుగా ఉండేదని, కశ్మీరులో కొంత భాగం పాకిస్తాన్ ఆధీనంలో ఉండేది కాదనీ లోక్‌సభలో స్వయంగా నేటి ప్రధాని మోడీ ప్రకటించారు. భారత తొలి హోమ్ మంత్రి సర్దార్ పటేల్‌కు తామే నిజమైన వారసులమని ప్రతి చోట ప్రకటించకుంటున్నారు. పదవులున్నాయి, నోటికి పెదవులున్నాయి కదా అని తోచిందల్లా మాట్లాడితే దేశ ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు. ఇంతో అంతో చరిత్ర, భూగోళం, సైన్సు, ప్రపంచ జ్ఞానం పెంచకుని, ఇంగిత జ్ఞానంతో ఆలోచిస్తున్న సామాన్యుల సంఖ్య పెరిగింది. వారు అన్నీ విశ్లేషించుకుంటున్నారు.ఎవరైనా సరే, ఆ కాలానికి, ఆ సమయానికి, ఆ సందర్భానికి తగిన నిర్ణయాలు మాత్రమే తీసుకుంటారు. జనానికి, దేశానికి మేలు చేసిన వారు చరిత్రలో నిలబతారు. కీడు చేసిన వారు చరిత్రహీనులవుతారు. స్వాతం త్ర్యం లభించిన నాటికి దేశంలో నెహ్రూ స్థాయి ఏమిటీ? వల్లభాయ్ పటేల్ స్థాయి ఏమిటీ? అనేది కొన్ని పాత ఉత్తరాల వల్ల తెలుసుకోవచ్చు. వాజ్‌పేయీ శ్రద్ధాంజలితో కొంత అర్థమవుతోంది కదా? దేశానికి స్వాతంత్ర్యం చేజిక్కే నాటికి జవహర్ లాల్ నెహ్రూ తిరుగులేని అగ్ర నాయకుడు. ఆయన దార్శనికుడు గనక, దేశ అవసరాలకు కావాల్సిన ప్రాజెక్టుల విషయంలో, వైజ్ఞానిక పరిశోధనా శాలల స్థాపన విషయంలో, వైజ్ఞానికుల్ని ప్రోత్సహించిన విషయంలో, ప్రభుత్వ విధానాలపై విమర్శల్ని ఆహ్వానించిన విషయంలో, లలిత కళల్ని, బాలల అవసరాల్ని గుర్తించిన విషయంలో ఆయనకు ఆయనే సాటి పద్నాలుగేళ్లు జైల్లో మగ్గినా, భార్య చనిపోయి ఒంటరివాడైనా, మొక్కవోని దీక్షతో తనను తాను దేశానికి అర్పించుకున్న ధీశాలి. ఇప్పటి బిజెపి, ఆర్ఎస్ఎస్ అనుబంధ సంస్థలు పని గట్టుకుని నెహ్రూ కృషిని, నిర్ణయాల్ని తక్కువ చేసి మాట్లాడటం వారి సంస్కార హీనతను తెలియజేస్తుంది .

# చచ్చేటంత అభిమానం దేనికి?



వినోదాన్ని విషాదంగా మారుస్తున్న సంఘటనలు దేశంలో తరచూ జరగడం ఇప్పుడు మనం చూస్తున్నాం. ముఖ్యంగా ప్రజలకు వినోదాన్ని అందించే సినిమా, క్రికెట్ రంగాలకు చెందిన నటులకోసం, క్రీడాకారులకోసం ప్రాణాలు పోగొట్టుకునే స్థితికి చేరుకుంటున్నారు అభిమానులు. ఇప్పుడు మతం, రాజకీయాలు, సినిమా, క్రికెట్.. ఈ నాలుగింటి చుట్టే ప్రపంచం తిరుగుతున్నట్టుగా కనిపిస్తుంది మనకు. జరుగుతున్న సంఘటనలు చూస్తే మితిమీరిన అభిమానం కారణంగా మతసంబంధమైన సభలు, రాజకీయ సభలు, సినిమా ఈవెంట్లు, క్రికెట్ మ్యాచ్‌ల కోసం జమగూడే ప్రజలు ప్రమాదాలకు గురికావడం, విలువైన ప్రాణాలు కోల్పోవడం, ఉజ్వల భవిష్యత్తును అర్ధంతరంగా ముగింప చేసుకోవడమే కాకుండా కుటుంబాలకు తీవ్ర దుఃఖాన్ని మిగులుస్తున్నారు.మూడు రోజుల క్రితం బెంగళూరులో చిన్నస్వామి స్టేడియంలో జరిగిన తొక్కిసలాట సంఘటన చూసిన తర్వాత వీటిని అరికట్టవలసింది ఎవరు? జాగ్రత్తలు తీసుకోవాల్సింది ఎవరు? పదేపదే ఇటువంటి సంఘటనలు జరుగుతున్నా ముందు జాగ్రత్త చర్యలు లేకపోవడానికి కారకులెవరు? అన్న అంశాలమీద తీవ్రమైన చర్చ జరుగుతున్నది. ఈ సంవత్సరం ఆరంభంలోనే ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన ఆధ్యాత్మిక కార్యక్రమం కుంభమేళాలో జరిగిన తొక్కిసలాట ఘటనలో అధికారికంగా మృతుల సంఖ్య 30గానే ప్రకటించినా ఇంకా చాలామంది చనిపోయి ఉంటారని పరిశీలకులు, మీడియా చెప్తున్న విషయం. కోట్లమంది పాల్గొనే ఇటువంటి కార్యక్రమంలో 30 మంది చనిపోతే విశేషమేముందని ఎవరైనా వాదించవచ్చు. కానీ, ఎవరూ అసహజ మరణానికి గురికాకూడదన్న స్పృహ లేనివారే అలా మాట్లాడతారు.ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో గతంలో కూడా మనం తొక్కిసలాటలు, మరణాలకు సంబంధించిన వార్తలు విన్నాం. పదేళ్లక్రితం గోదావరి పుష్కరాల సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లో అప్పటి రాష్ట్ర అధినేత ప్రచారంకోసం చేసిన ఆర్భాటం కారణంగా జరిగిన తొక్కిసలాటలో దాదాపు 30 మంది మరణించిన విషయం తెలిసిందే. రాజకీయ సభల్లోనూ జాగ్రత్తలు తీసుకోని కారణంగా జరిగిన విషాదాలు అనేకం.పొరుగు రాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌లో 2024 ఎన్నికలకు ముందు అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న పార్టీ అధినేత నెల్లూరు జిల్లాలోని కందుకూరు అనే చోట తన సభకు వచ్చిన జనం అధిక సంఖ్యలో కనిపించడం కోసం చేసుకున్న ఏర్పాట్ల కారణంగా జరిగిన తొక్కిసలాటలో ఎనిమిదిమంది మరణించారు. తిరుమలలో వైకుంఠ ద్వార దర్శనం చేసుకుని ముక్తి పొందాలనుకున్న భక్తులు టికెట్ల కోసం ఏర్పాటైన క్యూలో నిర్వాహకుల నిర్లక్ష్యం కారణంగా జరిగిన తొక్కిసలాటలో ఆరుగురు చనిపోయారు. తాజాగా ఇంకా మన జ్ఞాపకాల్లోంచి తొలగిపోని సినిమా సంఘటన హైదరాబాద్‌లో జరిగింది. ఓ ప్రముఖ నటుడు తన సినిమా ప్రీమియర్ షోకు వెళ్తే, ఆయనను చూడడానికి ఎగబడిన అభిమానుల మధ్య జరిగిన తొక్కిసలాటలో ఒక మహిళ మృతి చెందడం, మరొక బాలుడు గాయాలపాలై నెలల తరబడి స్పృహ లేకుండా ఆసుపత్రిలో పడి ఉండడం చూశాం. ఇప్పుడు ఐపిఎల్ విజేతలైన బెంగళూరు రాయల్ చాలెంజర్స్ ఆటగాళ్ళను అభినందించడం కోసం బెంగళూరులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జరిగిన తొక్కిసలాటలో 11 మంది చనిపోయారు. 11 మంది ఆడే క్రికెట్ ఆట ఓ 11మంది ప్రాణాలు తీయడానికి దారి తీసింది.మత సంబంధమైన కార్యక్రమాల్లో గాని, రాజకీయ సభల్లో గాని, సినిమా ఫంక్షన్లలో గాని, క్రికెట్ స్టార్లను చూడడానికి ఎగబడిన జనసందోహంలో గానీ ప్రాణాలు కోల్పోతున్నవాళ్ళు ఎవరు? వాళ్ళను ఆయా సందర్భాలకు తగిన పేర్లతో పిలుచుకుంటాం. మత సంబంధమయిన కార్యక్రమాలలో పాల్గొంటే భక్తులని, రాజకీయ సభలయితే కార్యకర్తలు, ప్రజలు అని, సినిమా ఫంక్షన్లయితే ప్రేక్షక దేవుళ్ళు, క్రికెట్ ఆట చూడటానికి వెళితే క్రీడాభిమానులు అని. అయితే మొత్తంగా వీళ్లంతా మనుషులు. చదువుకుని పైకి రావలసిన వాళ్ళు, తమ కుటుంబాలకు ఆధారంగా ఉండవలసిన వాళ్ళు, ఎన్నో బాధ్యతలు మోస్తున్నవాళ్ళు అయి ఉంటారు.ఎందుకు ఇది రోజురోజుకు ఇలా పెరుగుతున్నది? వ్యక్తులు, వ్యవస్థ దీనిగురించి ఆలోచించి బెంగళూరు సంఘటన తర్వాత మరొక్క మనిషి కూడా ఇలా అసహజ మరణానికి గురికాకుండా చూడాల్సిన అవసరం ఉన్నది. బెంగళూరు విషాదంలో మరణించినవారిలో 13 ఏళ్ల బాలిక తప్ప అంతా 19 నుంచి 23 ఏళ్ల మధ్య వయసు వాళ్లే. ఒక్కరు మాత్రమే 35 సంవత్సరాల వ్యక్తి. వీరంతా తమ కుటుంబాలకు విషాదం మిగిల్చి తరలిపోయారు. వీరంతా నిరుపేద కుటుంబాలకు చెందినవాళ్లే. రోజు కూలి చేసుకునే, పానీ పూరి అమ్ముకొని జీవించే, కష్టం చేసుకుని బతికే తమ తల్లిదండ్రులకు మంచి జీవితం ఇవ్వడం కోసం ఉన్నత చదువులు చదువుకుంటున్నవాళ్లు. ఇప్పుడా కుటుంబాలకు దిక్కెవరు?

పోనీ, అదేమీ భారతజట్టు ప్రపంచ కప్ గెలుచుకొచ్చిన సందర్భం కాదు. అది ప్రజలకు ఉచితంగా వినోదాన్ని అందించే క్రీడగా కూడా లేదు. అదొక వ్యాపారం. రాయల్ చాలెంజర్స్ బెంగళూరు అనే ఒక ఫ్రాంచైజీ టీం.డబ్బుగలవారు ఇటువంటి టీంలను కొనుక్కుని ఆడించి మరింత డబ్బు, పలుకుబడి సంపాదించుకునే ఆట. ఆ జట్టు బెంగళూరు తరపున ఆడి గెలిచింది కాబట్టి బెంగళూరులో సంబరాలు చేసుకున్నారు అనుకోవచ్చు. జట్టు గెలిచిన రోజు రాత్రి హైదరాబాద్ నగరంలో సచివాలయం ఎదుట నెక్లెస్ రోడ్‌లో జరిగిన ఉన్మాద ప్రదర్శనను ఎలా చూడాలి? ఇది దురభిమానానికి పరాకాష్ఠ. అక్కడ మెట్రో రైల్ బ్రిడ్జి కింద క్రికెట్ అభిమానులు బాణాసంచా కాల్చి జనం మీదకు తిప్పుతూ తమ ఉన్మాదాన్ని ప్రదర్శించారు. ఆ గెలిచింది హైదరాబాద్ జట్టు కాదు, అందులో ఒక్క హైదరాబాద్ ఆటగాడైనా లేడు. అటువంటప్పుడు హైదరాబాద్‌లో ఎందుకీ ఉన్మాద ప్రదర్శన? క్రికెట్ అనే క్రీడకు అభిమానులు ఎక్కడైనా ఉంటారు. ఇది ప్రపంచ స్థాయి క్రీడ అనుకుంటే దానిపట్ల రోజురోజుకూ పెరుగుతున్న దురభిమానం ఉన్మాదస్థాయికి చేరుకోవడం చూస్తున్నాం.బెంగళూరు సంఘటననే తీసుకుంటే విజయోత్సవం ఏర్పాటుచేసిన రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జట్టు యాజమాన్యం, కర్ణాటక క్రికెట్ అసోసియేషన్ మాత్రమే ఈ దుర్ఘటనకు బాధ్యత వహించాలా? రాష్ట్ర ప్రభుత్వానికి, దాని అధీనంలో పనిచేసే పోలీసు వ్యవస్థకు ఏం సంబంధం లేదా? నిర్వాహకులు పోలీసుల నుంచి అనుమతి తీసుకున్నా, తీసుకోకపోయినా ఆ కార్యక్రమం జరగబోతున్నట్టుగా ముందుగానే ప్రకటించి ఉన్నారు. అంతేకాకుండా ఉచిత ప్రవేశం అనే ప్రచారం కూడా జరిగిన కారణంగా అభిమానులు పెద్దసంఖ్యలో గుమికూడబోతున్నారని పోలీస్ శాఖ ఊహించకపోవడం, కట్టుదిట్టమైన చర్యల కోసం తగిన బలగాలను అక్కడ మోహరించకపోవడం కచ్చితంగా పోలీస్ శాఖ వైఫల్యం కిందకే వస్తుంది. ఇటువంటి సంఘటనలు మామూలే అన్నట్టుగా కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు గతంలో ఇంకెక్కడో తమ వైరిపక్షాలు అధికారంలో ఉన్నచోట జరిగిన సంఘటనలను ఉదహరించడం సబబు కాదు.నికి సంబంధించి హైదరాబాదులో ఆ రాత్రి జరిగిన సంఘటన మీద నగర కొత్వాల్ సివి ఆనంద్ చేసిన ఒక ట్వీట్‌కు స్పందిస్తూ ఒక పౌరుడు ఇలా ముందు సమాచారం లేకుండా వీధిలోకి వచ్చి జనానికి ఇబ్బంది కలిగించే మూకలను వీడియోలలో గుర్తించి వారి మీద సంబంధిత సెక్షన్లకింద కేసులు నమోదు చేయవచ్చునని సూచించారు. క్రికెట్ అభిమానులే కాదు, వివిధ సందర్భాల్లో ఇలా వేళ కాని వేళలో, ఎటువంటి భద్రతా చర్యలకు అవకాశం లేని విధంగా జనానికి ఇబ్బందులు కలిగించే వారి మీద కనీస చర్యలు ఉంటే తప్ప ఇటువంటి వారి కట్టడం సాధ్యం కాదు. పరిపాలన వ్యవస్థ.. ముఖ్యంగా పోలీస్ శాఖ ఈ దిశగా ఆలోచన చేస్తే భవిష్యత్తులో మరిన్ని సంఘటనలు జరగకుండా, మరికొంతమంది అమాయకంగా ప్రాణాలు పోగొట్టుకోకుండా చూసినవాళ్ళు అవుతారు.భక్తులు, అభిమానులు, కార్యకర్తలు కూడా సీరియస్‌గా ఆలోచించాల్సిన విషయం ఒకటి ఉంది. నాయకులు, మతగురువులు, సినిమాస్టార్లు, క్రికెట్ హీరోలు బాగానే ఉంటారు, హద్దులు మీరిన అభిమానం ప్రదర్శించడంవల్ల వ్యక్తిగతంగా నష్టపోయేది అభిమానులే. హైదరాబాదులోని సంధ్యా థియేటర్ దగ్గర జరిగిన సంఘటన తదనంతర పరిణామాలు ఇందుకు మంచి ఉదాహరణ. ఆనాటి తొక్కిసలాటకు కారణం అయిన నటుడిమీద పోలీసులు కేసు పెట్టి ఒకటి రెండు రోజులు హడావిడి చేసినా ఆ తర్వాత అందరూ ఆ విషయాన్ని మర్చిపోయారు. అంతేకాదు, అదే పోలీసు వ్యవస్థ మీద అజమాయిషీ చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం నియమించిన సినిమా అవార్డుల కమిటీ ఆ నటుడిని అదే సినిమాకు ఉత్తమ నటుడి అవార్డుకు ఎంపిక చేసింది. ప్రాణం పోగొట్టుకున్నది అభిమాని, అవార్డు గెలుచుకున్నది అందుకు కారకుడైన నటుడు. ఇదీ పరిస్థితి.

# బెడిసికొట్టిన స్నేహబంధం



స్వచ్ఛమైన ప్రేమానురాగాలు, అభిమానం, ఆప్యాయతలే స్నేహానికి పెట్టుబడులు. అది కాదని, పరస్పర స్వార్థ ప్రయోజనాలను ఆశించి చేసే స్నేహబంధం మూణ్నాళ్ల ముచ్చటగానే మిగులుతుంది. ఇందుకు డొనాల్డ్ ట్రంప్ - ఎలాన్ మస్క్‌లను ఉదాహరణగా చెప్పుకోవచ్చు. నిన్నటివరకూ చెట్టాపట్టాలేసుకుని తిరిగిన ఈ స్నేహితులు ఇప్పుడు ఉప్పూనిప్పూలా మారి, ఒకరిపై ఒకరు బహిరంగంగా ఆరోపణలు గుప్పించుకుంటున్నారు.తన మద్దతు లేకుంటే, ఈసారి ట్రంప్ గెలిచేవారు కాదని మస్క్ అంటే, టెస్లా వ్యాపార విస్తరణకోసం మస్క్ ఒత్తిడి తెచ్చారని, తాను అంగీకరించకపోవడంతో ఇప్పుడు తనతో విభేదిస్తున్నారని ట్రంప్ అంటున్నారు. నిజానికి ఈ ఇద్దరి మధ్య గాఢమైన అనుబంధం ఎప్పుడూ లేదు. ఒకప్పుడు ట్రంప్ పేరు చెబితేనే మస్క్ మండిపడేవారు. అధ్యక్ష పదవికి ట్రంప్ సరిపోరని బాహాటంగానే విమర్శించేవారు. ఇదంతా 2016 నాటిమాట. ఆ తర్వాత ట్రంప్ గెలిచే సూచనలు ఉన్నాయని పసిగట్టిన మస్క్, ఆయనకు దగ్గరయ్యారు. ట్రంప్ గెలిచీ గెలవగానే ఆర్థిక సలహా మండలిలో సభ్యుడిగా మస్క్‌ను నియమించారు. అయితే పారిస్ వాతావరణ ఒప్పందంనుంచి అమెరికా తప్పుకోవాలన్న ట్రంప్ నిర్ణయంతో విభేదించారు. ఈ చర్య అమెరికాకు నష్టం కలిగిస్తుందంటూ ప్రకటించి, పదవినుంచి వైదొలగారు.ఐదేళ్ల తర్వాత మరొకసారి వీరి మధ్య స్నేహబంధం చివుళ్లు వేసింది. ఈసారి కూడా స్వార్థ ప్రయోజనాలే అందుకు కారణమయ్యాయి. టెస్లా కంపెనీ విస్తరణ కోసం మస్క్, ఎన్నికల ప్రచారంలో నిధులకోసం ట్రంప్ దగ్గరయ్యారు. ప్రసిద్ధ శాస్త్రవేత్త థామస్ అల్వా ఎడిసన్‌తో మస్క్‌ను పోలుస్తూ ప్రపంచం గర్వించదగిన మేధావులలో ఆయన ఒకరంటూ అప్పట్లో ట్రంప్ చేసిన వ్యాఖ్యలపట్ల మేధావివర్గం ముక్కున వేలేసుకుంది. ఈసారి కూడా ట్రంప్ పదవీ బాధ్యతలు చేపట్టిన వెంటనే మస్క్‌కు కీలకమైన డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియెన్సీ (డోజ్) నిర్వహణ బాధ్యతలు అప్పజెప్పారు. ప్రభుత్వ వ్యవస్థలో సమూలమైన మార్పులు చేయడం ద్వారా ఖర్చులు తగ్గించడమే ఈ విభాగం లక్ష్యం. ప్రభుత్వ వ్యయాన్ని 2 లక్షల కోట్ల మేరకు తగ్గిస్తానని శపథం బూనిన మస్క్ గత ఆరు నెలల్లోనే వేలాది ఫెడరల్ ఉద్యోగుల పొట్టగొట్టడమే కాకుండా, ఎన్నో ప్రభుత్వ శాఖలను మూసివేయించారు.అయితే అకస్మాత్తుగా డోజ్ పదవికి ఆయన రాజీనామా చేయడం కలకలం సృష్టించింది. అమెరికా చట్టాల ప్రకారం ఎవరికీ 130 రోజులకుమించి ఈ హోదాను ఇవ్వకూడదు. అందువల్లనే మస్క్ వైదొలగుతున్నట్లు అప్పట్లో ప్రచారం జరిగినా, ట్రంప్‌తో పొసగడం లేదని, అందుకే మస్క్ రాజీనామా చేస్తున్నారని అప్పట్లోనే వార్తలు గుప్పుమన్నాయి. అది నిజమేనని తదనంతర పరిణామాలు రుజువు చేశాయి. ట్రంప్ ఇటీవల పట్టుబట్టి తెచ్చిన 'వన్ బిగ్ బ్యూటిఫుల్ బిల్ యాక్ట్' కు నిరసనగా మస్క్ తన పదవికి రాజీనామా చేశారు. ఈ బిల్లుకు ఇటీవల కాంగ్రెస్ దిగువ సభ ఆమోదం కూడా తెలిపింది. వ్యయ నియంత్రణకోసం డోజ్ పనిచేస్తుండగా, వ్యయాన్ని పెంచే ఈ బిల్లును తీసుకువచ్చినందుకు ఆయన తీవ్రస్థాయిలోనే నిరసన వ్యక్తం చేశారట. తాను పట్టిన కుందేటికి మూడే కాళ్లని మొండిగా వాదించే ట్రంప్ బిల్లును వెనక్కి తీసుకోవడానికి ససేమిరా అంగీకరించకపోవడంతో ఇద్దరికీ మధ్య చెడింది.దీనిపై మస్క్ బహిరంగంగానే తన అసంతృప్తిని వ్యక్తం చేస్తూ, ఈ బిల్లును ఆమోదించినందుకు కాంగ్రెస్ దిగువ సభ సభ్యుల్ని కూడా తప్పుపట్టారు. 'ఇది చాలా చెడ్డ బిల్లు. అయినా ఓటేశారంటే అది మీకే అవమానం' అంటూ విమర్శించారు. ఈ బిల్లు కారణంగా ద్రవ్యలోటు 2.5 ట్రిలియన్ డాలర్లకు పెరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే ఓపెన్ ఎఐ అనే కృత్రిమ మేధ సంస్థకు, యుఎఇకి మధ్య ఒప్పందాన్ని మస్క్ నిరసించినా, ట్రంప్ పట్టించుకోకపోవడం కూడా ఇద్దరి మధ్య దూరం పెరిగేందుకు కారణమైంది. ప్రస్తుతం ఈ ఇద్దరూ సోషల్ మీడియా వేదికగా ఆరోపణాస్త్రాలు సంధించుకుంటున్నారు.

ట్రంప్‌తో విభేదించడంతో మస్క్‌కు చెందిన టెస్లా కంపెనీ మార్కెట్ విలువ 152 బిలియన్ డాలర్ల మేరకు తరిగిపోయింది. ఈ ఇద్దరి మధ్య గొడవల నేపథ్యంలో సామాజిక మాధ్యమాల్లో జోకులు పేలుతున్నాయి. ట్రంప్-మస్క్‌ల మధ్య 'కాల్పుల విరమణ' కు మోడీ ప్రయత్నించాలంటూ పలువురు నెటిజన్లు సరదాగా చేస్తున్న కామెంట్లు కార్యరూపం దాల్చే అవకాశం ఉండకపోవచ్చు. ఎందుకంటే, స్నేహం ముసుగులో స్వార్థ ప్రయోజనాల కోసం పాకులాడే ఈ ఇద్దరు పెద్ద మనుషులు మళ్లీ ఎప్పుడైనా ఒకటికావచ్చు!

# పొగాకు పంటలో ఎరువుల యాజమాన్యం.!

ఆరు నుండి ఎనిమిది వారాల వయసుగల నారును పొలములో నాతవలెను. ఆగష్టు, సెప్టెంబరు మాసము బీడీ పొగాకు, సెప్టెంబరు, అక్టోబరు మాసములు నాటు పొగాకు నాట్లు వేయుటకు అనువైనవి. బీడీ పొగాకు మొక్కలకు 75ఐ75 సెం.మీ దూరము, నాటు పొగాకుకు 70ఐ70 సెం.మీ దూరము ఇవ్వవలెను.అరోగ్యవంతమైన నారు మొక్కలు పొగాకు పంట అధిక దిగుబడికి, నాణ్యతకు ప్రధమ సోపానము. కేంద్ర పొగాకు పరిశోధనా సంస్థ గత 6 దశాబ్దాలుగా ఆరోగ్యవంతమైన నారు మడులను పెంచడానికి, నాణ్యత గల పొగాకును పండించడానికి కృషి చేస్తూ, మేలైన యాజమాన్య పద్ధతులను కనుగొని, వ్యవసాయంలో ఖర్చుతగ్గించడానికి అనువైన సాంకేతిక పరిజ్ఞానాన్ని రూపొందించింది.

ప్రధాన పొలంలో మొక్కల స్థానాన్ని నిలువుగా, అడ్డంగా నడిపి గుర్తిస్తారు. పరస్పరం ఖండించుకునే బిందువుల వద్ద నారు మొక్కలు జాగ్రత్తగా నాటుతారు. నాటి సమయంలో తగినంత తేమ ఉండేట్లు చూస్తే వారు మొక్కలు స్థిరపడతాయి. వానలు లేకపోతే నాటి స్థలాలకు నారు మొక్కలు నాటే ముందు కుండతో నీరు పోస్తారు.

**ఎరువుల యాజమాన్యం:**

ఒక హెక్టారు బీడీ పొగాకుకు 110 కిలోల నత్రజని, 70 కిలోల పాస్ఫరసు 50 కిలోల పొటాష్ నిచ్చు ఎరువులను, నాటు పొగాకుకు 40 కిలోల నత్రజని, 50 కిలోల పాస్ఫరము, 50 కిలోల భాస్వరాన్నిచ్చే రసాయనక ఎరువులు వాడాలి. నత్రజని ఎరువును రెండు సమభాగాలుగా చేసి నాటడానికి ముందు, నాటిన 25-30 రోజుల లోపల వేసుకోవాలి. భాస్వరము, పొటాష్ ఎరువులను ఒక మోతాదులో వేయాలి. పొటాష్ ఎరువును సల్ఫేట్ ఆఫ్ పొటాష్ రూపంలో ఇవ్వాలి. ఎరువులను మొక్కలను నాటుటకు ఒక వారము రోజులు ముందుగా మొక్కలు నాటు దాళ్ళలో, నాగటి చాళ్ళు తీసి వేయాలి.

సేద్యం మూడు పళ్ళ గొర్రుతో గాని, గుంటకతో గాని చేయవలెను. నేలలో వున్న తేమను బట్టి పైరు పెరుగుదలను బట్టి చేనులో వున్న కలుపును బట్టి ఎడసేద్యము చేసుకొనవలెను.మొగ్గ ప్రారంభమయ్యే దశలో బీడి పొగాకులో 14 నుండి 16 ఆకులు, నాటు పొగాకులో 16 నుండి 18 ఆకులు వుంచి కొమ్మ త్రుంచవలెన్. కొమ్మ తుంచిన నాలుగైదు రోజులలో పిలకలు వచ్చుట ఆరంభమగును. అందువలన ప్రతి ఐదు, ఆరు రోజులకు ఒకసారి చేతితోగాని లేక రసాయనిక మందులతో గాని పిలకలను తీసివేయవలెను. పెండిమిథాలిన్ 1.5% లేదా డెకెనాల్ 7% లేదా రాయల్టన్ 4% లేదా నీమ్ ఆయిల్ ఎమల్షన్ 35% వాడి పిలకలు రాకుండా నివారించుకోవచ్చును. నత్రజని అమ్మోనియం ఫాస్ఫేట్ రూపములోను భాస్వరమును, సింగిల్ సూపర్ ఫాస్ఫేట్, డై అమ్మోనియం ఫాస్ఫేటు రూపములోను మరియు పొటాషియంను సల్ఫేటు ఆఫ్ పొటాష్ రూపములో వేయాలి. నికోటియానా టబాకమ్ వంగడాలను దేశీ రకాలు అంటారు. వాటికి పొడవైన మొక్కలు, పొడవైన, వెడల్పైన ఆకులు. సాధారణంగా పింక్ పువ్వులు ఉంటాయి.టబాకమ్లో ప్రత్యేక వంగడాలు సిగరెట్, బీడి, హుక్కా నమలటం, నశ్యం పొగాకుకు దొరుకుతాయి. పొగాకు కింద వున్న మొత్తం విస్తీర్ణంలో 25% ఎఫ్.సి.వి.కింద 31% బీడి, 26% నమిలేది, హుక్కా 7.5% నాటు, 10.5% చుట్ట, చెర్రూట్లు లంక, ఐ పొగాకులు సాగు చేయబడుతున్నాయి. పొగాకు పంటలో ఎరువుల యాజమాన్యం.!

**సాగుచేసే వంగడాలు:**

ఆంధ్రప్రదేశ్లో ప్రధానంగా సిగరెట్ పొగాకు, నాటు పొగాకు, బర్లీ పొగాకు, బీడి పొగాకు సాగు చేస్తారు.

**సిగరెట్ రకాలు:**ముఖ్యమైన సాగుచేసే వంగడాలు: ఎఫ్.సి.వి. పొగాకు, కేంద్రపోగాకు పరిశోధన సంస్థ (సి.టి.ఆర్.ఐ) స్పెషల్, కనకప్రభ, ధనబాయి, డెలెస్ట్, వర్జీనియాగోల్డ్, వైట్ గోల్డ్, 16/103 నాటు పొగాకు రకాలు: తోక ఆకు యన్ -1, కర్ర విత్తనం యన్-2, నీటివిత్తనం, కందుకూరు పెద్ద, సురకత్తి, జవలన్, ఏనుగుదేవి, సంఘుమెడ విత్తనం, గొర్రెగొమ్ము, డి.జి. -3, యన్.జి-3, డి.ఆర్ 1. బర్లీ పొగాకు రకాలు: అతి సామాన్యంగా పెంచే వంగడాలు: 1. బర్జీ-21, 2. కెపై-8 3. కెపై-16,4, హెచ్.డి.బి.ఆర్.జి.

తలలు నరకటం, పిలకలు తీసివేయటం: (ట్రాపింగ్, డిసక్కరింగ్)

తల నరకడం (టాపింగ్) చర్యలో పుష్పగుచ్ఛం బయటకు వచ్చే ముందుగాని, వచ్చిన తరువాత గానీ కొనమొగ్గను తీసివేయడం జరుగుతుంది. తలనరికిన తర్వాత గ్రీవపు మొగ్గలు క్రియాశీలమై పిలక అనే ప్రకాండాలను ఉత్పత్తి చేస్తాయి. పిలకలు తీసివేయటాన్ని "డీ సక్కరింగ్" అంటారు. తల నరకటం పిలకలు తీసివేయటం. లక్ష్యం, మొక్క పోషకాలను పుష్పాలకు విత్తనాలకు పోకుండా ఆకులకు మళ్ళించటమే. ఫలితంగా ఆకు పరిమాణం పెరుగుతుంది. పొగాకు దిగుబడి, నాణ్యత పెరుగుతాయి.

మొదటి పువ్వు తెరుచుకున్నప్పుడు మామూలు టాపింగ్ క్రింద తక్కువ టాపింగ్తో పోలిస్తే అదే సమయంలో చేస్తారు. కానీ అదే సమయంలో మరో



2 ఆకులు ఎక్కువ తీస్తారు. టాపింగ్ లేనిదానితో పోలిస్తే గరిష్ట క్యూరింగ్ చేసిన ఆకు దిగుబడి లభిస్తుంది. అయితే తేలిక నేలల్లో పెంచిన ఎఫ్.సి.వి.పొగాకును మాత్రమే టాపింగ్ చేస్తారు. కానీ ఇదే పొగాకు భారీ నేలల్లో లేదా ఎరువు వేసిన నేలల్లో టాపింగ్ చేయరు. పిలకలు పట్టుకోవడానికి వీలుగా ఉండే పరిమాణం చేరుతుండగా సాధారణంగా 2,3 సార్లు పిలకలను చేతితో తీసిస్తారు. పిలకలు తొలగించిన వెంటనే ఆకు, కాండం కలిసి చోట ఒక చుక్క కొబ్బరి నూనె వేసి పిలకలను అదుపులో ఉండవచ్చు. ఈ నూనె గ్రీవపు మొగ్గల అభివృద్ధిని నిరోధిస్తుంది. అయితే ఆకులపై పడినచో ఆకు నాణ్యత దెబ్బతింటుంది. అందువలన సి.టి./ఆర్. ఐ వాళ్ళు 'సక్కరవుట్ 3.5% మొక్కకు 10 మిల్లీలీటర్లు చొప్పున పైనుండి 5-6 ఆకుల మొదళ్ళలో వేయుట ద్వారా లేక వేప నూనె ఎమల్షన్ రసాయనం వాడుట ద్వారా పిలకలను నిరోధించవచ్చును.

పంట బాగా పెరిగితే టాపింగ్ ఆలస్యంగా చేయడం మంచిది. ఉత్తరం వైపు తేలిక నేలల్లో సాగుచేసి పొగాకులో బడ్ టాపింగ్ 24 ఆకులు ఉంచి, తరువాత దక్షిణ వైపు తేలిక నేలలు, సాంప్రదాయ నల్లనేలల్లో లేత ఆకుపచ్చ రకాలను మొదటి పుష్పం విచ్చుకునే దశలో, నీటి ఆధారిత / వర్షాధార నాటు పొగాకులో 14-16. ఆకులు ఉంచి, లంక పొగాకులో 12-14 ఆకులు ఉంచి మిగిలినవి తీసేస్తారు. బర్జీ పొగాకులో గోదావరి జిల్లా, గుంటూరు, తెలంగాణాలో వరుసగా 21-24 ఆకుల స్థాయి వద్ద, 14-16 ఆకుల స్థాయివద్ద, 24-26 ఆకుల వద్ద చేస్తారు.

# యంత్రాలతో చెరకు కోత ఎంతో మేలు.!



యంత్రాలతో చెరకు నరికించటానికి అనువుగా నాట్లు వేయడం చాలా ముఖ్యం. గతంలోలాగా చెరకు నరికే కూలీలు లభ్యం కావటం లేదు. రైతుకు ఏడాది పాటు చెరకు పెంచడం ఇబ్బందిగా ఉండటం లేదు కానీ, పండించిన చెరకును నరికించి, ఫ్యాక్టరీకి తరలించటం కష్టంగా మారింది. తెలుగు రాష్ట్రాల్లో టన్నుకు రూ. 600 లు చెల్లించినా కూలీలు లభించని సందర్భాలు నెలకొన్నాయి. చివరికి పండించిన చెరకును తగలబెట్టి నరికించి, ఫ్యాక్టరీలకు తరలిస్తున్నారు. కూలీల కొరత చెరకు పెంచటానికి అదనపు ఖర్చుకు రైతు వెనకాడటం లేదు కాని, నరి కించి ఫ్యాక్టరీకి తరలించడానికి అనేక అవస్థలు పడాల్సివస్తుంది. దీంతో చెర కుసాగు పట్ల విముఖత కలుగుతోంది. కొందరు రైతులు చెరకు సాగుకు స్వస్తి పలుకుతున్నారు. అందుకు కారణం చెరకు నరికి, ఫ్యాక్టరీలకు తరలించే కూలీలు లభ్యం కాకపోవటమే. ఫలితంగా చెరుకుసాగు విస్తీర్ణం గణనీయంగా తగ్గి, చెరకు ఉత్పత్తి తగ్గిపోతుంది. క్రషింగ్కు అవసరమైన చెరకు లభ్యంకాక నిర్ణీత వ్యవధి వరకు ఫ్యాక్టరీలు కూడా క్రషింగ్ చేయడంలేదు. కొన్ని ఫ్యాక్ట రీలు పూర్తిగా మూతపడుతున్నాయి.

చెరకు సాగువల్ల లాభపడేది రైతు ఒక్కడే కాదు. క్రషింగ్ జరిపిన ఫ్యాక్టరీ, ప్రభుత్వాలు కూడా లాభపడతాయి. అలాంటి చెరకు విస్తీర్ణం రోజు రోజుకు తగ్గటం వల్ల, ఫ్యాక్టరీలకు, ప్రభుత్వా లకూ నష్టమే. రైతు చెరకును వదిలేసి మరో పంట పండించుకోగలడు. ఫ్యాక్టరీ చెరుకు లేకుంటే మూత పడడం తప్ప మరో పంటను క్రషింగ్ చేసే అవకాశం ఉండదు. అలాగే చెరకు ద్వారా లభించే ఆదాయం మరే పంటతో ప్రభుత్వానికి సమకూరదు. ఇన్ని విధాలా నష్టపరుస్తున్న చెరకు నరికే కూలీలకు ప్రత్యామ్నాయం చెరకు నరికే యంత్రాలే. వాటిని ప్రోత్సహించటం చాలా అవసరం. యంత్రాలతో అనేక లాభాలు: యంత్రాలతో చెరకు నరికించడం వల్ల రైతుకు ఎన్నో లాభాలున్నాయి. మనుషులతో చెరుకు నరికించడం ఆలస్యంగా జరిగే ప్రక్రియ. 40 టన్నుల చెరకును మనుషులతో నరికించాలంటే 50 నుంచి 60 మంది అవసరమవు తారు. అంతమందిని ఒకేసారి సమకూర్చటం సాధ్యం కాదు. రైతులు 10 నుంచి 15 మంది కూలీలను సమకూర్చుకొని చెరకు నరికించి లారీలతో ఫ్యాక్ట రీకి తరలిస్తున్నారు. ఒకరిద్దరు నరికిన చెరుకును బండ్లతో ఫ్యాక్టరీకి తరలిం చినా, ఎక్కువమందితో నరికించి లారీలతో ఫ్యాక్టరీలకు తరలించినా, నరికిం చిన చెరకు కనీసం రెండు రోజుల తర్వాత గాని ఫ్యాక్టరీకి చేరదు. ఈ రెండు రోజులు చెరకు ఆరిపోవటం వల్ల బరువు తగ్గి, రసనాణ్యత క్షీణించి, పంచ దారి దిగుబడి శాతం తగ్గుతుంది. ఇలాంటి తరుగుదల రైతుకు, ఫ్యాక్టరీకి కూడా నష్టమే.యంత్రాలతో చెరుకు నరికించటం వల్ల ఈ తరుగుదలేవీ ఉండవు. నరి కించిన చెరకు రెండు లేదా మూడు గంటల వ్యవధిలో ఫ్యాక్టరీకి చేరుతుంది. ఎకరంలోని చెరకు నరకటానికి సుమారుగా మూడు గంటలు పడుతుంది. ఒక చిన్నపాటి యంత్రం ఒక రోజులో 10 నుంచి 15 ఎకరాల్లోని చెరుకును నరికించి, ఫ్యాక్టరీకి తరలించే వీలుంది. యంత్రాలకు అనుబంధంగా ట్రాలీలుం టాయి. అవి నరికిన చెరకు ముక్కలను అందుబాటులో ఉన్న లారీలకు చేర్చు తాయి. రైతుకు శ్రమ తగ్గుతుంది. పని త్వరగా పూర్తవుతుంది. చెరుకు దవ్వ, పండిన, ఎండిన చెరుకు కూడా ఫ్యాక్టరీకి తరలిపోయి కొద్దో గొప్పో అదనపు తూకం రావటానికి వీలుంది. యంత్రాలతో చెరకు నరికించటం వల్ల మరో లాభం కూడా రైతు కుంది. కూలీలతో చెరకు నరికించిన తర్వాత ప్రతి ఎకరంలోను 4 నుంచి 5 టన్నుల వరకు ఎండాకు పొలంలో మిగిలిపోతుంది. దాన్ని కాల్చి వేయటం మినహా రైతుకు మరో దారిలేదు. యంత్రాలతో నరికించిన పుడు ఎండాకు రెండంగుళాలు ముక్కలుగా నరకబడుతుంది.

# పెరటికోళ్ల పెంపకం.!



పెరట్లో సాధారణంగా నాటు కోళ్లను పెంచుకుంటారు. నాటుకోళ్లలో ఉత్పాదక శక్తి తక్కువ. పుంజులు 2.5-3.5కి, పెట్టలు 1.5 -1.8 కి. వరకు బరువు పెరుగుతాయి. సాలిన పెట్టలు 40-50 గుడ్లను మాత్రమే పెడతాయి. వీటిలో పొదిగే లక్షణం ఎక్కువ. కొక్కెర, మాశుచి వ్యాధులు సోకినప్పుడు 40-60 శాతం దాకా చనిపోతాయి. ఇంటి పరిసరాల్లోని, వంటింట్లోని ఆహార పదార్థాల్ని తిని పెరుగుతాయి గనుక వీటి మాంసం, గుడ్లలో ఎలాంటి పురుగు మందుల అవశేషాలు ఉండవు. అందుకే వీటికి డిమాండ్ పెరుగుతుంది. దీన్ని దృష్టిలో ఉంచుకొని నాటుకోళ్లను సంకరపరిచి పెరట్లో లాభసాటిగా పెంచుకునే కోళ్ల రకాలను అభివృద్ధి చేశారు.

రాజశ్రీ:- పశువైద్య కళాశాల తిరుపతి, రాజేంద్రనగర్ లో లభిస్తాయి. 160 రోజుల నుంచి గుడ్లు పెట్టడం మొదలెట్టి సాలిన 180 గుడ్లు పెడతాయి. గుడ్లు బరువు 53 గ్రా.

వనరాజు,గ్రామప్రియ, కృషిబ్రో:- ఈ మూడు రకాలు కోళ్లు హైదరాబాద్ లోని కోళ్ల ప్రాజెక్టులో లభిస్తాయి. వనరాజు కోళ్లు 130-150 రోజుల నుంచి గుడ్లు పెట్టడం మొదలెట్టి సాలిన 140-150 గుడ్లు పెడతాయి. గుడ్లు 55-63 గ్రా బరువుంటుంది. గ్రామప్రియ కోళ్లు 150 రోజుల వయసు నుంచి మొదలెట్టి సాలిన 160-180 గుడ్లు పెడతాయి. కృషిబ్రో రకం పెరట్లో పెంచటానికి అనువైన బ్రాయిలర్ కోడి రకం.గిరిరాజు, స్వర్ణధార:- ఈ రెండు రకాల కోళ్లు కె. వి. ఎ., ఎఫ్. ఎస్. ఓ, బెంగళూర్ వారి వద్ద లభిస్తాయి. 150 రోజుల వయసు నుంచి గుడ్లు పెట్టడం ప్రారంభించ సాలీన గిరిరాజు రకం 160-170 స్వర్ణధార రకం 180-190 గుడ్లు పెడతాయి. ఇజత్ నగర్ లోని సెంట్రల్ ఏవియేషన్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ వారు క్వారినిర్ బిక్, క్వారిశ్యాము, హిట్ క్వారి కోళ్ల రకాలను అభివృద్ధి చేశారు.అభివృద్ధి చేసిన పెరటికోళ్లు ఎక్కువ బరువు తుగతాయి. ఆకర్షణియంగా ఉంటాయి. గుడ్లు ఉత్పత్తి, వ్యాధి నిరోధికశక్తి ఎక్కువ. సాలిన 160-180 గుడ్లు పెడతాయి. 3.5 నుంచి 4.5కిలోల బరువు తుగతాయి. ఐదు, ఐదున్నర మాసాల వయసు నుంచి గుడ్లు పెట్టడం ప్రారంభిస్తాయి. ఈ కోళ్లు గుడ్లును పొదగలేవు గనుక దేశీయ కోళ్లతో లేదా ఇంక్యూబేటర్ తో పొదిగించాలి. వ్యాధులు:- ఆరుబయట తిరిగే కోళ్లలో అంతర పరాన్నజీవుల నివారణకు ప్రతి 2 నెలలకోసారి డీవార్మింగ్ మందులు వాడాలి. ఒక రోజు వయసు కోడిపిల్లకు మెరెక్స్ టీకా, 7 వ రోజు ఆర్. డి. టీకాను వేయాలి. ప్రతికోడికి 3-4 గ్రా. చొప్పున సున్నపురాయి పొడి లేదా అల్చిప్పల పొడి అందిస్తే తగినంత కాల్షియం లభించడంతో తోలు గుడ్లు పెట్టావు. పేలు నివారణకు బుటాక్స్ మందునీళ్లు షెడ్లో పెట్టాలి.

# పసుపు రంగు మిర్చి



హైదరాబాద్, ఏప్రిల్ 17 (నమస్తే తెలంగాణ): పచ్చిమిర్చి ఆకుపచ్చ రంగులో, ఎండుమిర్చి ఎరుపు రంగులో ఉండటం చూశాం. కానీ, పసుపు రంగులో ఎండు మిరపను చూశారా? ఖమ్మం జిల్లా తిప్పారెడ్డిగూడేనికి చెందిన ఉపేందర్ పసుపు రంగు మిర్చిని సాగు చేస్తున్నాడు.ఎకరంలో సాగుచేయగా 18 క్వింటాళ్ల దిగుబడి వచ్చినట్టు ఆ రైతు తెలిపాడు. ఔషధ గుణా లు ఉన్న ఈ మిర్చి కొనుగోలుకు వ్యాపారులు పోటీ పడుతుండటంతో క్వింటా రూ.70 వేలు పలుకుతున్నది.నిరుడు అక్టోబర్, నవంబర్లో పసుపురంగు మిర్చి ధర క్వింటాకు రూ.1.25 లక్షలు పలికినట్టు రైతు ఉపేందర్ తెలిపారు. తన పంటను ఇప్పు డు విక్రయించకుండా అధిక ధర కోసం కోల్డ్ స్టోరేజీలో నిల్వ ఉంచినట్టు చెప్పాడు. పసుపురంగు మిర్చి సాగుకు ఇతర ప్రాంతాల రైతులు ఆసక్తి చూపుతున్నారు.

## ఉసిరి పొడి.. సరికొత్త రాబడి..
## అధునాతన టెక్నాలజీని ఆవిష్కరించిన సీఎఫ్టీఆర్ఐ



సహజ ఆహార ఉత్పత్తులకు ఇటీవల కాలంలో విపరీతమైన డిమాండ్ ఏర్పడింది. దీంతో ఫుడ్ ప్రాసెసింగ్ ఇండస్ట్రీని శాస్త్రీయంగా అభివృద్ధి చేసేందుకు హైదరాబాద్ కేంద్రంగా కృషి చేస్తున్న సెంట్రల్ ఫుడ్ టెక్నోలాజికల్ రిసెర్చ్ ఇన్స్టిట్యూట్ (సీఎఫ్టీఆర్ఐ).. తాజాగా ఉసిరికాయల పొడిని ఆధునిక విధానంలో తయారు చేసేందుకు సరికొత్త టెక్నాలజీని ఆవిష్కరించింది. స్వయం ఉపాధి సంఘాలతోపాటు యువ పారిశ్రామికవేత్తలకు సరికొత్త ఉపాధి అవకాశం లభిస్తుందని సీఎఫ్టీఆర్ఐ వర్గాలు పేర్కొన్నాయి.

ఆధునిక పద్ధతిలో ఉసిరిపొడి తయారీ

ఉసిరికాయలను కొనేముందు క్వాలిటీని చెక్ చేసుకొంటారు.

70-80 డిగ్రీల ఉష్ణోగ్రత ఉన్న వేడి నీటిలో శుభ్రం చేస్తారు.

8-10 గంటలపాటు 40-50 డిగ్రీల ఉష్ణోగ్రత ఉండే ప్రత్యేక క్యాబినెట్ డ్రైయ్యర్స్ను వినియోగించి ఎండబెడతారు.

ఇలా ఎండిన కాయలను పొడిగా మారుస్తారు.

అంతర్జాతీయ ఫుడ్ ప్రాసెసింగ్ నిబంధనల ప్రకారం తయారు చేసే ఈ పొడిని ఎగుమతి చేసుకోవచ్చు.